


# సూర్య

నేటి దినపత్రిక
visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
మంగళవారం | 9 ఏప్రిల్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 164
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ పాడ్యమి రా.10.11, రేవతి ఉ.8.36 వ్యర్థం రా.3.27 నుంచి 4.57 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

## కాంగ్రెస్ హయాంలో
# ఈశాన్యం నిర్లక్ష్యం

- గత ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజలకు సవతి తల్లిలా వ్యవహరించాయి
- కానీ ఇప్పుడు ఊపిరులూది అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నవి
- దాదాపు 70 సార్లు ఈశాన్య ప్రాంతాలను సందర్శించి భరోసా ఇచ్చా
- యువశక్తి, వారి ప్రతిభ, వారి నైపుణ్యం, వారి శక్తిపై నాకు నమ్మకం
- అస్సాం ట్రిబ్యూన్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల వెల్లడి
- మా హయాంలో తిరుగుబాటుదారుల సంఖ్య తగ్గింది : ప్రధాని



స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఈశాన్య ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఒకప్పుడు వివక్షకు గురై పాడుబడిన ప్రాంతంగా ఉన్న ఈశాన్య ప్రాంతం విస్తారమైన ప్రాంతంగా మారిందని ప్రధాని మోడీ వివరించారు.

6లో

## నాతో పోటీ పడే నేత
# దేశంలోనే లేడు

- బాబుకు ఓటేస్తే పులినోట్లో తల పెట్టినట్టే
- ఇప్పుడు రాజకీయాలు పాతాళానికి వెళ్లిపోయాయి
- చంద్రబాబుకు అవ్వాతాతల మీద ప్రేమే లేనే లేదు
- ఎన్నికల్లో గెలవడం కోసం 4 వేలు 8వేల పెన్షన్ అంటూ కపట ప్రేమ
- కూటమిలోని వారంతా గెలిచేందుకు నోటికొచ్చిన అబద్ధాలు చెప్తున్నారు
- వెంకటాచలం పల్లిలో పెన్షనర్లతో ముఖాముఖిలో సిఎం జగన్



రాజకీయాలు ఇప్పుడు పాతాళానికి వెళ్లిపోయాయి. విలువలులేని, విశ్వసనీయతలేని రాజకీయాలు వచ్చేశాయి. వీటిని మార్చేందుకు మీ బిడ్డగా అడుగులు ముందుకు వేస్తున్నాను అని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అవ్వాతాతల గురించి పట్టించుకోవాలంటే ప్రేమ ఉండాలి. చంద్రబాబుకు అవ్వాతాతల మీద ప్రేమే లేదన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే అని సూచించారు.

2లో

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



- విదేశీ ఇన్వెస్ట్‌మెంట్ల జోరు
- 494 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 152 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3 శాతానికి పైగా లాభపడ్డ మారుతి, ఎం అండ్ ఎం షేర్ల విలువ

5లో

## హార్డ్ డిస్కులు మూసీలో కలిపేశారు



- ఫోన్ ట్యాపింగ్‌లో కీలకమైన పాత డేటా మాయం
- ప్రభుత్వం మారడంతో 17 కంప్యూటర్లకు సంబంధించిన 42 హార్డ్ డిస్క్‌ల డేటా మూసీలో
- డిసెంబర్ 4న హార్డ్ డిస్కులను ధ్వంసం చేసిన ప్రణీత్ రావు

6లో

## ఎన్నికల ముందు ఎంతమందిని
# జైల్లో వేస్తారు?

- యూట్యూబ్‌లో విమర్శలు చేస్తే అరెస్టులా?
- తమిళనాడు ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మీరు అడగండి
# మేము నెరవేరుస్తాం

- ప్రజా మేనిఫెస్టో'లో భాగం కావాలని ప్రజలకు కూటమి పిలుపు
- సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సిద్ధమంటున్న ఎన్‌డిఏ
- 8341130393 నెంబర్‌కు మెసేజ్‌లు పంపాలని సూచన



7లో

అమరావతి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో టీడీపీ – బీజేపీ – జనసేన కూటమిగా పోటీలో నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి సంయుక్తంగా విడుదల చేయనున్న 'ప్రజా మేనిఫెస్టో'లో ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేలా చర్యలు చేపట్టింది. మేనిఫెస్టోలో రూపొందించే ప్రధాన అంశాలపై సలహాలు, సూచనలను స్వీకరించేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు 'మీరు అడగండి.. మేము నెరవేరుస్తాం' అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు.

## సమన్వయంతో
# ముందుకు సాగండి

- పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం
- కొడంగల్ నుంచి భారీ మెజార్టీని ఇద్దాం
- బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొడదాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం

పార్లమెంట్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయ కమిటీ నాయకులతో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండ లాలవారీగా ఏడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో నాలుగు గంటలకుపైగాసీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో

## అంతా ఇంతే!



ఇది క్రోధి కాదు మోదీ నామ సంవత్సరం ప్రకటించేద్దాం సార్

## మెస్ బిల్లుల బకాయిలు
# విడుదల చేయాలి



- సంవత్సరం నుండి చెల్లించని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ బిల్లులు
- 2 సంవత్సరాలుగా నిలిపివేసిన హాస్టల్ భవనాల అద్దె బిల్లులు
- వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టితో ఎంపీ ఆర్.కృష్ణయ్య చర్చలు

వివరాలు-6లో

## జూన్‌లో మూడోసారి
# ప్రధానిగా మోడీ

- జూన్ 8 లేదా 9న మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేస్తారు : కిషన్ రెడ్డి
- దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలని పిలుపు

జూన్ 8న లేదా 9న నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ అభివృాఎద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. ప్రధాని మోదీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు లేవన్నారు.



6లో

## ప్రజలు ధర్మం వైపు
# నిలబడండి

- రాష్ట్రంలో దౌర్జన్యాలు...అక్రమాలు పెరిగిపోయాయి
- వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదు
- ఆధారాలున్నా అవినాష్‌ను జగన్ కాపాడుతున్నారు
- నిందితుడిగా ఉన్న అవినాష్‌కే మళ్లీ టికెట్ ఇచ్చారు
- వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె తన నియోజకవర్గ పరిధిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన ఎన్నికల ప్రచారంలో ఆమె తన అన్న, సీఎం జగన్ ను నేరుగా టార్గెట్ చేస్తున్నారు. వైఎస్ వివేకా హత్య ఉదంతాన్ని ప్రధాన అస్త్రంగా వాడుతున్నారు.



2లో

# వైసీపీ గెలిచే అవకాశం లేదన్న ప్రశాంత్ కిశోర్‌పై బొత్స ఫైర్



ఈ ఎన్నికల్లో వైసీపీ మళ్లీ గెలవడం అసాధ్యమని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వైసీపీ శిబిరాన్ని ఆగ్రహానికి గురి చేశాయి. తాజాగా ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పీకేపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు కోసం ఏపీ ఎన్నికల గురించి ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిశోర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని బొత్స అన్నారు. లీడర్ కు, ప్రొవైడర్ కు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. జగన్ లీడర్ అయితే, చంద్రబాబు ప్రొవైడర్ అని అన్నారు. చంద్రబాబు నుంచి ప్యాకేజీ తీసుకుని పీకే మాట్లాడుతున్నారని ఆరోపించారు. జగన్ నాయకత్వంలో గత ఐదేళ్లలో ఏపీ అన్ని రంగాల్లో ముందడుగు వేసిందని చెప్పారు. గతంలో ఏపీలో 16, 15 స్థానాల్లో ఉండేది.. ఇప్పుడు 4, 5 స్థానాల్లో ఉంటోందని తెలిపారు. జగన్ అమలు చేసిన సంస్కరణలతోనే ఇదంతా సాధ్యమయిందని చెప్పారు. పీకే ఏది మాట్లాడినా ఎల్లో మీడియా మొదటి పేజీలో వేస్తోందని బొత్స మండిపడ్డారు. ప్రశాంత్ కిశోర్ ప్యాకేజీ తీసుకుని పని చేస్తున్నారు. ప్యాకేజీ ఇచ్చిన వాళ్లను ఇంద్రుడు, చంద్రుడు అని పొగుడుతారని చెప్పారు. ప్రజలకు సంక్షేమ పాలనను జగన్ అందిస్తున్నారనే విషయాన్ని పీకే గుర్తుంచాలని చెప్పారు. ఏ ఉద్దేశంలో ఈసీకి ఐపీఎస్ లపై ఫిర్యాదు చేశారని ప్రతిపక్ష కూటమిపై మండిపడ్డారు. ఐపీఎస్ లకు రాజకీయాలు అంటగట్టడం సరికాదని అన్నారు.

# నాతో పోటీ పడే నేత
# దేశంలోనే లేడు



- బాబుకు ఓటేస్తే పులినోట్లో తల పెట్టినట్లే
- ఇప్పుడు రాజకీయాలు పాతాళానికి వెళ్లిపోయాయి
- చంద్రబాబుకు అవ్వాతాతల మీద ప్రేమే లేనే లేదు
- ఎన్నికల్లో గెలవడం కోసం 4వేలు 8వేల పెన్షన్ అంటూ కపట ప్రేమ
- కూటమి లోని వారంతా గెలిచేందుకు నోటికొచ్చిన అబద్ధాలు చెప్పున్నారు
- వారిలా అబద్ధాలు ఆడను... చెప్పానంటే చేస్తానంతే
- వెంకటాచలంపల్లిలో పెన్షనర్లతో ముఖాముఖిలో సీఎం జగన్

వెంకటాచలంపల్లి: రాజకీయాలు ఇప్పుడు పాతాళానికి వెళ్లిపోయాయి. విలువలులేని, విశ్వసనీయతలేని రాజకీయాలు వచ్చేశాయి. వీటిని మార్చేందుకు మీ బిడ్డగా అడుగులు ముందుకు వేస్తున్నాను అని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. అవ్వాతాతల గురించి పట్టించుకోవాలంటే ప్రేమ ఉండాలి. చంద్రబాబుకు అవ్వాతాతల మీద ప్రేమే లేదన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే అని సూచించారు. గత ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేది. తాను వచ్చాక 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు జగన్. పేదవారికి మంచిచేయాలన్నా.. పిల్లలకు పెద్దలకు ఎవరికైనా మంచి జరగాలన్నా.. తనతో పోటీ పడేనాయకుడు దేశంలో మరొకరు లేరన్నారు సీఎం జగన్. ఇవాళ వెంకటాచలంపల్లిలో పెన్షనర్లతో జగన్ ముఖాముఖి సమయంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. అవ్వాతాతలకు తాము ఇచ్చినంత పెన్షన్ దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వడంలేదన్నారు సీఎం జగన్. తెలంగాణలోనూ తక్కువే ఇస్తున్నారన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం 4వేలు 8వేల పెన్షన్ కూడా ఇస్తామంటూ మభ్యపెడతారని... తాను మాత్రం చేయగలిగిందే చెబుతానని.. చెప్పింది తప్పకుండా చేస్తామన్నారు సీఎం జగన్. గత ఎన్నికలకు ఆరు నెల ముందు వరకు 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేది. మీ బిడ్డ ప్రభుత్వంలో 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఇప్పుడు మీ బిడ్డ ప్రభుత్వంలో వచ్చిన మార్పు గమనించండి. అవ్వాతాతలకు పెన్షన్ కోసం అవస్థలు పడకూడదనేది నా కోరిక. అవ్వాతాతల ఆత్మగౌరవం గురించి నేను ఆలోచన చేశాను. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చాం. వాలంటీర్లతో నేరుగా అవ్వాతాతల ఇంటికే పెన్షన్ పంపించాం. 56 నెలలుగా ఇలా ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన ఉదయమే పెన్షన్ అందించాం. గత ప్రభుత్వం అరకొరగా పెన్షన్ ఇస్తే ఉంటే దానిని మార్పు చేశాం. అర్హత ఉంటే చాలు ప్రతీ ఒక్కరికీ పెన్షన్ అందించాం. ప్రతీ గ్రామంలో ఒక సచివాలయం ఏర్పాటు చేశాం. తాము మళ్లీ అధికారంలోకి వస్తేనే వెంటనే వాలంటీర్ వ్యవస్థపైనే తొలి సంతకం పెడతామన్నారు సీఎం జగన్. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలకాయ పెట్టినట్లే అన్నారు వైసీపీ అధినేత. ఆయన ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే లక్షా 40వేల కోట్లు కావాలి.. ఆయన ఇచ్చేది లేదు కాబట్టి.. నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తున్నారన్నారు సీఎం. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో అది ఇస్తాం, ఇది ఇస్తాం అని చెప్తారు. ఎన్నికల తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశారు. మీ బిడ్డకు అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం రాదు. చంద్రబాబు, మన కూటమిలా నోటికొచ్చిన అబద్ధాలు చెప్పలేను. మీ బిడ్డ ఏదైనా చెప్పాడంటే చేసి చూపిస్తాడు. జనాభా ప్రకారం అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం మనదే. రూ.3వేలు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదు. నెలకు రూ.2వేల కోట్లు పెన్షన్లకే ఇస్తున్నాం. చంద్రబాబు మోసం చేసేందుకు ఎంతైనా ఇస్తానంటాడు జాగ్రత్తగా ఉండాలి. మీ బిడ్డ ప్రభుత్వంలో 99 శాతం హామీలను అమలు చేశాం. రంగు రంగుల హామీలతో వస్తున్న చంద్రబాబును నమ్మొద్దు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను అసలు నమ్మకండి. చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే అని అన్నారు. మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర చేపడుతోన్న వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్‌కు ప్రజానీకం బ్రహ్మరథం పడుతోంది. నిన్న ప్రకాశం జిల్లాలో సాగిన టూర్ ఇందుకు అద్దం పడుతోంది. కొనకనమిట్ల సభ, జనసంద్రాన్ని తలపించింది. వైసీపీ కార్యకర్తలు, సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రజలు పోటెత్తడంతో సభా ప్రాంతం హోరెత్తింది. జై జగన్ అనే నినాదాలతో సభా ప్రాంతం మార్మోగింది. సంక్షేమ సారథిని చూడటానికి, ఆయనతో కలవాలని ప్రజలు ఎగబడ్డారు. వీలైనన్నిచోట్లా.. ప్రజలను కలుస్తూ, వారితో మాట్లాడుతున్నారు వైఎస్ జగన్. ఒకటో నుంచి కూడా జగన్ యాత్రకు వస్తోన్న విశేష స్పందన ఇది. దర్శిలో అయితే ప్రజాభిమానం పోటెత్తింది.

# జనసేనకు పోతిన మహేష్ గుడ్‌బై



విజయవాడ.. ఎన్నికల టైంలో జనసేన పార్టీకి భారీ షాక్ తగిలింది. విజయవాడ వెస్ట్ ఇన్చార్జ్ పోతిన మహేశ్తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కు పంపించారు. విజయవాడ వెస్ట్ నుండి జనసేన తరుపున పోటీ చేయాలనీ ఎప్పటి నుండి భావిస్తూ వస్తున్న పోతిన మహేష్ కు జనసేన టికెట్ దక్కలేదు. పొత్తులో భాగంగా ఇక్కడి నుంచి బీజేపీ పోటీ చేస్తోంది. పదేళ్లుగా జనసేన తో నడుస్తూపవన్ కల్యాణే మా ప్రాణం అని..చెప్పుకుంటూ, పార్టీ కోసం కష్టపడుతూ వచ్చాననీ.. చివరకు పవన్ కళ్యాణ్ చేసింది జీరో అని మహేశ్ అంటున్నారు. జగన్ ను ఓడించేందుకు బీజేపీ, టీడీపీతో పొత్తు పెట్టుకోవడం వరకు ఓకే కానీ కనీసం పార్టీ కోసం పనిచేస్తూ వచ్చిన కీలక నేతలకు కూడా టికెట్ ఇప్పించలేకపోయారంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. పోతిన మహేశ్.. మొదటి నుండి విజయవాడ వెస్ట్ సీటు ఆశించారు. బీజేపీ నుంచి సుజనా చౌదరి బరిలో దిగడంతో.. పవన్ కూడా సైలెంట్ అయిపోయారు. మహేష్ చేసేది లేక పార్టీకి గుడ్ బై చెబుతూ లేఖ రాశారు. పవన్ బుజ్జగింపులు పనిచేస్తాయా అన్నది వేచిచూడాలి.

# ఓటర్ల అవగాహనా పోస్టర్లను
# ఆవిష్కరించిన సిఇఓ మీనా



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా నున్న దాదాపు 10,670 పోస్టాఫీసుల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సోమవారం శ్రీకారం చుట్టారు. పోస్టల్ శాఖ ముద్రించిన పలు రకాల ఓటర్ల అవగాహనా పోస్టర్లను అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, అసిస్టెంట్ పోస్టుమాస్టర్ జనరల్ కందుల సుధీర్ బాబుతో కలసి ఆయన తమ ఛాంబరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం అమల్లో భాగంగా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం పోస్టల్ శాఖతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం అమల్లో భాగంగా పలు రకాల పోస్టర్లను పోస్టల్ శాఖ ముద్రించడం జరిగిందన్నారు. ఆయా పోస్టర్ల ద్వారా రాష్ట్రంలోని 57 హెడ్ పోస్టాఫీసులు, 1,512 సబ్ పోస్టాఫీసులు మరియు 9,101 బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఓటు విలువను మరియు ఎన్నికల ప్రాముఖ్యతను రాష్ట్ర ప్రజలు, ప్రత్యేకించి యువత గుర్తించి రానున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ (మార్కెటింగ్) జి.ప్రసన్న వెంకట సాయి పాల్గొన్నారు.

# ప్రజలు ధర్మం వైపు నిలబడండి



కడప జిల్లా మైదుకూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె తన నియోజకవర్గ పరిధిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన ఎన్నికల ప్రచారంలో ఆమె తన అన్న, సీఎం జగన్ ను నేరుగా టార్గెట్ చేస్తున్నారు. వైఎస్ వివేకా హత్య ఉదంతాన్ని ప్రధాన అస్త్రంగా వాడుతున్నారు. తాజాగా సోమవారం ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ మరోసారి వైసీపీపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. అక్రమాలను ఎదుర్కోవడానికే మీ రాజన్న బిడ్డ కడప ఎంపీగా పోటీ చేస్తోందని చెప్పారు. ధర్మం వైపు నిలబడాలని ఓటర్లను కోరారు. తనను ఆశీర్వదించాలని, గెలిపించాలని ట్వీట్ చేశారు.

***వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదు :*** వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సీఎం జగన్ వారసుడే కాదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బస్సు యాత్రలో భాగంగా వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠంలో ఆమె మాట్లాడారు. వైఎస్ పాలనతో జగన్ పాలనకు పొంతనే లేదన్నారు. భూతద్దం పెట్టి చూసినా ఆ ఆనవాళ్లు కనిపించవని చెప్పారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి నిందితుడని సీబీఐ చెప్పిందని.. కాల్ రికార్డులు, గూగుల్ మ్యాప్స్, లావాదేవీలు ఉన్నట్లు పేర్కొందని గుర్తుచేశారు. అన్ని ఆధారాలున్నా అతడిని జగన్ కాపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

***హంతకులకు ఓటు వేయొద్దు :*** వైసీపీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ధరల స్థిరీకరణ అని చెప్పి జగన్ మోసం చేశారు. వైఎస్ఆర్ హయాంలో రైతు రారాజు..ఇప్పుడు అప్పులేని రైతే లేడు. పంట నష్టం జరిగితే రూపాయి కూడా పరిహారం రావడం లేదు. డ్రిప్ వేసుకోవడానికీ అవకాశం లేకుండా సబ్సిడీలన్నీ ఆపేశారు. సంపూర్ణ మద్య నిషేధం హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వమే విక్రయిస్తోంది. ఇష్టారీతిన అమ్ముతున్నారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారు. నాలుగున్నరేళ్లు నిద్రపోయి కేవలం 6వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. జగన్‌ది హత్యా రాజకీయాలు చేసే పాలన. సొంత బాబాయిని చంపిన నిందితులను కాపాడుతున్నారు. నిందితుడిగా ఉన్న అవినాష్‌కే మళ్లీ టికెట్ ఇచ్చారు. అతడు చట్టసభల్లోకి వెళ్లకూడదు. అన్యాయాన్ని ఎదిరించేందుకే ఎంపీగా పోటీచేస్తున్నా. న్యాయం కోసం పోరాటం ఓ వైపు..హంతకులు మరో వైపు, ప్రజలు ఎవరిని గెలిపిస్తారో ఆలోచించాలి. హంతకులకు ఓటు వేయొద్దు. వైఎస్ఆర్ బిడ్డను గెలిపించాలని కోరుతున్నా. ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని షర్మిల అన్నారు. కడప ఎంపీ స్థానం నుంచి తమ్ముడు వైఎస్ అవినాశ్ రెడ్డిపై పోటీ చేసి అన్న, ఏపీ సీఎం వైఎస్ జగన్‌కు సవాలు విసురుతున్న వైఎస్ షర్మిల మరోసారి వైసీపీ రాజకీయాలపై ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. అందుకే మీ రాజన్న బిడ్డ కడప ఎంపీగా పోటీ చేస్తోంది. ధర్మం వైపు నిలబడండి..ఆశీర్వదించండి.. గెలిపించండని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఏపీ 'న్యాయ యాత్ర'లో భాగంగా ఆదివారం కమలావురం నియోజకవర్గంలో పర్యటించానని ఆమె అన్నారు. దారిపొడవునా స్వాగతం పలికి మద్దతు తెలిపిన అశేష ప్రజానీకానికి కృతజ్ఞతలు చెబుతున్నానని ఆమె అన్నారు. దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి మన కడప నగరానికి ఎంతో సేవ చేశారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ ఆయన కల. కడప స్టీల్ పూర్తయితే 25 వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. ఆయన వారసుడు అని చెప్పుకునే జగన్ అభివృద్ధి మరిచి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తూ నిందితులకే టికెట్లు ఇస్తున్నారని షర్మిల ధ్వజమెత్తారు. కమలావురం నియోజకవర్గంలో పర్యటనకు సంబంధించిన ఫొటోలను ఈ సందర్భంగా ఆమె షేర్ చేశారు.

***వివేకాను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారు : వివేకా కుమార్తె సునీత***

ఆడది అంటే నారీ శక్తి అని వివేకా కుమార్తె సునీత అన్నారు. తమను అలాగే పెంచారని చెప్పారు. షర్మిలతో కలిసి బస్సుయాత్రలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. తప్పు అంటే తప్పు అని చెప్పే మనస్తత్వం మాది. వివేకాను ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసు. న్యాయం కోసం పోరాడుతున్నాం. ఆయన్ను చంపి మమ్మల్ని రోడ్ల పాల్జేశారు. షర్మిలను ఎంపీగా చూడాలనేది వివేకా కోరిక. ప్రజలు భారీ మెజారిటీతో ఆమెను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానని సునీత అన్నారు.

షర్మిల బస్సు యాత్రలో వైసీపీ కవ్వింపు చర్యలు : వైయస్ఆర్ జిల్లా దువ్వూరులో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల నిర్వహించిన బస్సు యాత్రలో వైకాపా కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఆమె ప్రసంగిస్తుండగా జై జగన్ అంటూ ఆ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే నా దగ్గరకు వచ్చి మాట్లాడండి అంటూ మండిపడ్డారు. జగన్ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. ఆమె వద్దకు వచ్చి మైకు తీసుకొని చంద్ర ఓబుల్‌రెడ్డి అనే వైసీపీ కార్యకర్త మాట్లాడారు. జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రానికి మేలు చేశారని, ఆయనకు సహకరించాలని కోరారు. గతంలో తాను కూడా జై జగన్ అన్నానని, 3,200 కి.మీ పాదయాత్ర చేశానని షర్మిల చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నా అనే వాళ్లను, రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని వివరించారు. ఒకప్పుడు నేనూ జై జగన్ అనే వ్యక్తినే. వైయస్ఆర్ ఆశయాల్ని జగన్ నిలబెడతారు అనుకున్నా. రాష్ట్ర అభివృద్ధిపై మాట తప్పుతారనుకోలేదు. మద్యనిషేధం అన్నారు. అమలయ్యిందా ? ప్రత్యేక హోదా సాధిస్తాం అన్నారు. పోరాడారా? పోలవరం కడతాం అన్నారు. కట్టారా? రాష్ట్రానికి కనీసం రాజధాని ఉందా? ఇచ్చిన మాటపై నిలబడటం వైయస్ఆర్ లక్షణం. మాట తప్పిన జగన్‌ను ఏమనాలి? అంటూ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ఆమె అడిగిన సూటి ప్రశ్నలకు వైసీపీ కార్యకర్తలు తోక ముడుచుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. జగన్ చేసిన అభివృద్ధి ఏమీ లేదంటూ కాంగ్రెస్ అభిమానులు నినాదాలు చేశారు.

# ఏపీలో ఇటీవల బదిలీ చేసిన
# ఐఏఎస్‌లకు పోస్టింగులు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :ఏపీలో ఇటీవల పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమి, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబులకు ఈసీ ఆదేశాలతో స్థాన చలనం కలిగింది. ఇప్పుడు ఆ ముగ్గురికీ ఎన్నికలతో సంబంధం లేని విధులు కేటాయించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసీ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం విధులు కేటాయించింది. లక్ష్మీశాను ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈవోగా నియమించింది. గౌతమిని టీటీడీ జేఈవోగా, రాజబాబును స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమించింది. పలువురు ఇతర ఐఏఎస్ లను కూడా వివిధ పదవుల్లో నియమించింది.

## పవన్ కళ్యాణ్‌పై ఆరోపణలు
# చేస్తే నాలుక చీలుస్తాం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేనకు పోతిన మహేష్ రాజీనామాతో విజయవాడ నగరంలో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ విమర్శించారు. సోమవారం భవానీపురంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలినుంచి పోతిన మహేష్ వైసిపి కోవర్టుగా వ్యవహరించాలని విమర్శించారు. పవన్ కళ్యాణ్ డబ్బులకు అమ్ముడుపోయాడని మహేష్ ఆరోపించడం పై బాడిత శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో కార్పొరేషన్ లో 64 డివిజన్ లలో ఒక్క డివిజన్ కూడా గెలిపించుకోలేని నువ్వు లీడర్ వా అంటూ మహేష్ ని ఎద్దేవాచేశారు. విజయవాడ నగరంలో జనసేన పార్టీని మహేశ్ నాశనం చేశాడని అన్నారు. మహేష్ పది రోజుల క్రితమే వైసీపీకి అమ్ముడు పోయాడని శంకర్ విమర్శించారు. పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మహేష్ కు లేదని ,మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదని శంకర్ హెచ్చరించారు. విజయవాడ పశ్చిమ లో కూటమి ఉమ్మడి అభ్యర్థి సుజనా చౌదరిని గెలిపిస్తామని శంకర్ సమావేశంలో ప్రకటించారు .జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా) మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత మహేష్ కు లేదన్నారు. ఈ అయిదేళ్ల కాలంలో జనసేన పార్టీనీ మహేష్ భ్రష్టు పట్టించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో జనసేనలోకి నాయకులు రాకుండా మహేష్ వ్యవహరించాడని విమర్శించారు. మహేష్ ఇతర పార్టీల వారితో బేరాలు కుదుర్చుకుని నేడు పార్టీకి రాజీనామా చేసేసాడని విమర్శించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మైనార్టీల సీట్ అని,అయినా పవన్ కళ్యాణ్ నిర్ణయానికి తలవంచి తాము ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఐజా చెప్పారు. పవన్ కళ్యాణ్ పై ఆరోపణ చేస్తే నాలుక చీలుస్తామని, రాజకీయంగా సమాధి చేస్తాం ఖబర్దార్ అంటూ ఐజా హెచ్చరించారు. తాడేపల్లి ప్యాలెస్ నుండి వచ్చిన స్క్రిప్టును గత పది రోజులుగా మహేష్ వల్లే వేశాడని విమర్శించారు .మహేష్ రాజీనామా చేయడంతో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. జనసేన నాయకులు అజయ్ వర్మ మాట్లాడుతూ పోతిన మహేష్ నగరంలో జనసేన కోసం ఏమాత్రం పనిచేయలేదని విమర్శించారు. కరోనా సమయంలో ఒక హాస్పిటల్ వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు. మహేష్ పెట్టే హింస భరించలేక పలువురు జనసేన నాయకులు వైసీపీ లోకి వెళ్లారని తనను కూడా పలుమార్లు ఇబ్బంది పెట్టాడని విమర్శించారు.

# అన్ని ఆవాసాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టండి

- కాలువల ద్వారా నీటి సరఫరాను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించండి
- అక్రమంగా నీటిని తరలించకుండా కాలువల వెంబడి సిబ్బందితో నిఘా పెట్టండి
- తాగునీటి సమస్యలపై జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ల ద్వారా మానిటర్ చేయాలి
- అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపండి
- నీటి సరఫరా పర్యవేక్షణకు నియమించిన సిబ్బందికి 10 రోజుల వరకూ సెలవులు ఇవ్వొద్దు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో తాగునీటి అవసరాలకై ప్రకాశం బ్యారేజి, నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువల ద్వారా విడుదల చేసిన నీరు సమక్రమంగా శివారు ప్రాంతాల వరకూ చేరే విధంగా ఆయా కాలువల వెంబడి గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం పనులు, విద్యుత్ సరఫరా పరిస్థితులపై సోమవారం వెలగపూడి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ తాగునీటి అవసరాల నిమిత్తం ప్రకాశం బ్యారేజి నుండి రైవస్,బందరు,ఏలూరు కాలువ,కృష్ణా పశ్చిమ కాలువల ద్వారా ఎన్టిఆర్,కృష్ణా,ఏలూరు, గుంటురూ,బాపట్ల జిల్లాలకు,నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ నుండి పల్నాడు,ప్రకాశం, గుంటూరు,బాపట్ల జిల్లాల్లోని వివిధ సమ్మర్ స్టోరేజి ట్యాంకులను నీటితో నింపేందుకు నీటిని విడుదల చేయడం జరిగిందని చెప్పారు.కాలువల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరిగేలా మూడు నాలుగు రోజులు పాటు డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు, జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. కాలువల వెంబడి నీటిపారుదల,రెవెన్యూ తదితర శాఖల సిబ్బందితో టీంలను ఏర్పాటు చేసి నీటిని చేపలు,రొయ్యల చెరువులకు అక్రమంగా మళ్లించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలక్టర్లను ఆదేశించారు.తాగునీటిని పొదువుగా వినియోగించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు.కాలువ శివారు ప్రాంతాలకు సక్రమంగా నీరు చేరేలా చూడాలని అన్నారు.అదే విధంగా అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నీటితో నింపాలని సిఎస్ ఆదేశించారు. కాలువల ద్వారా నీటి సరఫరాను పర్యవేక్షించేందుకు నియమించబడిన అధికారులు సిబ్బందికి నీటి సరఫరా నిలిపి వేసే వరకూ అనగా 10 రోజుల పాటు ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దని జిల్లా కలెక్టర్లు,జల వనరుల శాఖ అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.కాలువల వారీ ప్రత్యేక డయాగ్రామ్ ను సిద్ధం చేసి ఎంత మేరకు నీరు చేరింది ప్రతి రోజు మానిటర్ చేయాలని,సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఎన్ని నీటితో నింపింది వంటి అంశాలపై వారం రోజుల పాటు డైలీ నివేదికను పంపాలని జిల్లా కలెక్టర్లును సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.అలాగే తాగునీటికి సంబంధించి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ల ద్వారా నిరంతరం పర్య వేక్షించాలని సిఎస్ ఆదేశించారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కల్పిస్తున్న ఉపాధి పనులపై సిఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలక్టర్లతో సమీక్షిస్తూ ఉపాధి పనులకు ప్రస్తుతం అనుకూల సీజన్ కావున ప్రతి ఆవాస ప్రాంతంలోను ఉపాధి పనులు నిర్వహించాలని చెప్పారు.సరిపడిన పనులను షెల్ఫ్ లో ఉంచుకోవడం తోపాటు నూతన పనులు చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో చర్చించి ఆమోదం ఇవ్వడం జరుగుతుందని సిఎస్ కలక్టర్లకు స్పష్టం చేశారు.అనంతరం జిల్లాల వారీగా తాగునీరు,ఉపాధి పనులు,విద్యుత్ సరఫరా పరిస్థితులపై తీసుకుంటున్నచర్యలను కలక్టర్ల వారీగా సిఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జల వనరులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు ఈనెల 6వ తేదీన ప్రకాశం బ్యారేజి రోజుకు 2 వేల 500 క్యూసెక్కులు, 8వతేదీ ఉదయం 10 నుండి నాగార్జున సాగార్ కుడి ప్రధాన కాలువ నుండి 5వేల 500 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా విడుదల చేయడం జరుగుతోందని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక ఎస్ఓపిని రూపొందించామని దానిని కలక్టర్లు పాటించి సకాలంలో అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను నీటితో నింపాలని చెప్పారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో మంచినీటి ఎద్దడి గల ప్రాంతాలకు ట్యాంకులు ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలక్టర్లు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉపాధిహామీ పథకం పనులపై పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం జిల్లాల వారీగా జరుగుతున్న ఉపాధి హామీ పనుల ప్రగతిని వివరించారు.ప్రతి ఆవాస ప్రాంతంలోను పనులు మొదలు పెట్టాలని కలక్టర్లకు సూచించారు. ముఖ్యంగా వాటర్ కన్జర్వేషన్ పనులు,ఫామ్ పాండ్లు నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు.వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 11 లోపు పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు.కూలీలకు పని ప్రదేశాల్లో ప్రతి గంటకు మంచినీరు తాగే విధంగా వాటర్ బెల్టు విధానాన్ని పాటించాలని చెప్పారు.

# సీనియర్ జర్నలిస్టు యేమినేని
# వెంకట రమణ సేవలు ఆదర్శనీయం

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకట రమణ సేవలు నేటి జర్నలిస్టులకు ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. ఉగాది ఉత్సవాలు సందర్భంగా యేమినేని వెంకట రమణ ను ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా జర్నలిస్టుగా రాణిస్తున్న రమణ ను రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించి ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ తరువున, మరోసారి ఈ ఏడాదే అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు మరియు సంస్కృత అకాడమీ తరువున సన్మానించారని శ్రీరామ్ యాదవ్ గుర్తు చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,తెలుగు సంస్కృత సేవ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక సేవా సామ్రాట్ బిరుదుతో సత్కరించటం జరిగింది. అదేవిధంగా రచయిత గా ఓ తెలుగు సాహిత్యం మాసపత్రిక తో కాలమిస్టుగా రచనలు చేస్తూ ఎంతో గుర్తింపు పొందిన రమణ ని ఉగాది పురస్కారం తో సత్కారం చేశామన్నారు. ఏపీఎంపీఏ రాష్ట్ర,నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర, నగర నాయకులు, సురేష్ బాబు, పసువులేటి చైతన్య, ప్రశాంత్,తాళ్లూరి అనీల్ కుమార్,గుర్రం శ్రీనివాస్,కోట రాజా, నాగోతి శ్రీనివాసరావు (ఎన్ ఎస్ ఆర్), పిల్లా ఆనంద్, మానేపల్లి మల్లి, ఫణికుమార్,కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ మాట్లాడుతూ తనకు ఇంతటి గౌరవం ఇచ్చి సత్కరించటం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తన అదృష్టమన్నారు.

# కలవపూడి శివ ప్రచారానికి బ్రహ్మరథం



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేతుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆదివారం ఉండి మండలం మహాదే వపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) పర్యటనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కలవపూడి శివ మాట్లాడుతూ గతంలో తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. ప్రజల నుండి తనకు విశేష స్పందన లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గ ప్రజలను తాను దేవుళ్ళుగా భావిస్తానని, అందుకే తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానన్నారు, ఉండి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను స్వాతంత్ర అభ్యర్థిగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రజలకు సీఎం
# ఉగాది శుభాకాంక్షలు

● కొత్త సంవత్సరంలో అంతా శుభం కలగాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆకాంక్ష

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు ఆకాంక్షలన్నీ నెరవేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, రైతుల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రజానీకానికి
# కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాదినుండి కాలచక్రం తిరిగి మొదలౌతుందని, చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుందన్నారు. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాదినుండే ప్రారంభిస్తారని అందువల్ల ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరం గా పిలుచుకోవడం ప్రత్యేకతన్నారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేలా దీవించాలని ప్రకృతిమాతను కేసీఆర్ ప్రార్థించారు.

# రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సర్కారు ప్రాధాన్యత

● పరివాహక ప్రాంతం వేగంగా అభివృద్ధి ● పెట్టుబడిదారులు, వాటాదారుల విశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా అడుగులు ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 24వ బోర్డు సమావేశం సోమవారం తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఏయూడీ దానకిశోర్, ఎండీ హెచ్ఎండబ్ల్యూఎస్‌బీ సుదర్శన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎండీ ఎంఆర్‌డీసీఎల్ ఆమ్రపాలి, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దీనిని పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రాజెక్ట్‌పై పెట్టుబడిదారులు, వాటాదారుల విశ్వాసాన్ని పెంచడానికి మూసీ పరివాహక ప్రాంతాన్ని వేగంగా అభివృద్ధి



చేసేవిధంగా కొన్ని ప్రాజెక్టులను గుర్తించాలని ఆమె అధికారులను కోరారు. నిపుణుల కమిటీ, సలహా కమిటీల ఏర్పాటుపై నిర్దిష్ట ఉత్తర్వులతో రావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఎం.ఆర్.డి.సి.ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి ప్రాజెక్ట్ అంశాలను సమావేశంలో పాల్గొన్న అధికారులకు వివరించారు. ప్రాజెక్టులోని అన్ని అంశాల సాధ్యాసాధ్యాలు, గుర్తించబడిన పనుల డి పి ఆర్ లు, కాన్సెప్ట్ మాస్టర్ ప్లాన్ మొదలైన విభాగాలకు ఈ సమావేశంలో టైమ్‌లైన్‌లు నిర్ణయించబడ్డాయి. ఆగస్టు నెలాఖరులోగా మాస్టర్ ప్లాన్ ముసాయిదా సిద్ధమవుతుందని ఆమె చెప్పారు. అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని కనబరుస్తున్నాయని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఏ యు డి దానకిశోర్ తెలిపారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ఉస్మాన్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి గౌరెల్లి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు వరకు, హిమాయత్‌సాగర్ డ్యామ్ డౌన్‌స్ట్రీమ్ పాయింట్ నుంచి బాపూఘాట్‌లో సంగమం పాయింట్ వరకు 55 కిలోమీటర్ల మేర మూసీ నది విస్తరణ ప్రతిపాదనపై బోర్డు చర్చించింది. నగరంలోని మూసీ నది చుట్టూ ఉన్న వారసత్వ కట్టడాల రక్షణ, పునరుద్ధరణ, అభివృద్ధి ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవాలని కూడా బోర్డు నిర్ణయించింది.

## సమన్వయంతో
# ముందుకు సాగండి

● పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం ● కొడంగల్ నుంచి భారీ మెజార్టీని ఇద్దాం ● బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను తిప్పికొడదాం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు. కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయ కమిటీ నాయకులతో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలాలవారీగా ఏడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో నాలుగు గంటలకుపైగాసీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయిలో నేతలంతా సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేయడం జరిగింది. కొడంగల్ అసెంబ్లీ స్థానం నుంచి మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి వంశీకి అత్యధిక మెజారిటీ అందించేలా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.. ఇప్పటికే ఆరు గ్యారెంటీ లకు సంబంధించి ప్రజల్లో విస్తృతమైన ప్రచారం జరిగిందని ,ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోవాలని పార్టీ నేతలు, క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. తాను కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్య వహిస్తున్నందువల్ల అందరి దృష్టి కొడంగల్ వైపే ఉన్నదని చెప్పారు. ప్రజల అంచనాలకు తగ్గకుండా భారీ మెజార్టీని అభ్యర్థి వంశీచంద్రెడ్డికి ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని రంగాలలో బహుముఖ రీతిన అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు .ఇప్పటికే అనేక పథకాలకు శంకుస్థాపన కూడా చేశామని అన్నారు. త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తవుతాయని కూడా చెప్పారు. ప్రజల దగ్గరకు వెళ్లి ప్రభుత్వ లక్షణాన్ని వివరంగా వివరించాలని ఆయన సూచించారు పార్లమెంట్ ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారతీయ జనతా పార్టీ మరియు భారత రాష్ట్ర సమితి పార్టీల ఎత్తుగడలను ఎన్నికల్లో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు .ఆ క్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండదండగా నిలుస్తుందని తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంటరీ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలువు ఖాయమని చెప్పారు .అయితే మెజార్టీపై అందరూ దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే కొడంగల్ నియోజకవర్గంకు సంబంధించి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు స్థానిక స్థాయిలో విజయవంతంగా సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి తో పాటు నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌కు నూతన హంగులు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఇఫ్తార్ విందు లో పాల్గొని ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేశారు. అనంతరం జర్నలిస్ట్ లతో కలిసి క్లబ్ ను పరిశీలించారు. గత దశాబ్ద కాలంగా ప్రెస్ క్లబ్ లో పెండింగ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణం గురించి జర్నలిస్ట్ లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి.. క్లబ్ కార్యవర్గం తో చర్చించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ముఖ్యమంత్రి తో సమావేశం నిర్వహించి జీ +4 గా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కావాల్సిన బడ్జెట్ ను మంజూరు చేసి అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అద్భుతమైన ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మిస్తామని చెప్పారు. అంతే కాదు, మహిళా జర్నలిస్ట్ లు ప్రెస్ క్లబ్ ఆవరణం లో నిర్మిస్తున్న భవనానికి కొన్ని సౌకర్యాలు కల్పించాలని మహిళా జర్నలిస్టులు కోరగా.. తన ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ. ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నట్టు ప్రకటించారు. మంత్రి స్పందన పట్ల జర్నలిస్ట్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, రవి కాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ రాజేష్, జాయింట్ సెక్రెటరీ హరి ప్రసాద్, ఈసీ మెంబర్లు వనజ, శ్రీను, సీనియర్ పాత్రికేయులు యూసుఫ్ బాబా, ఆజం ఖాన్ తదితరులు హాజరయ్యారు.

## మీడియాపై గౌరవం ఉంది

● తనపై తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం ● మీడియా సోషల్ మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్ రావు సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మీడియా అంటే తనకు గౌరవం ఉందని అయితే అవాస్తవంగా తనపై దుష్ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు కుర్మయ్యగారి నవీన్ రావు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో తన గురించి గత కొన్ని రోజులుగా మీడియా, సోషల్ మీడియాల్లో వస్తున్నా / చేస్తున్న / జరుగుతున్నా ప్రచారం అవాస్తవం వాస్తవమని కుర్మయ్యగారి నవీన్ రావు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో ఏలాంటి సంబంధం లేదు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నా గెస్ట్ హౌస్ లో ఏలాంటి తనికీలు జరగలేదని, సోషల్ మీడియా లో వస్తున్నది తప్పుడు వార్తలని పేర్కొన్నారు. తన గెస్ట్ హౌస్ లో గాని, తన ఇంట్లో ఏలాంటి పోలీస్ తనిఖీలు జరగలేదు. కుట్ర పూరితంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం చేస్తున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తప్పుడు కథనాలు రాసినవారిపై లీగల్ గా నాయస్థానంలో కేసు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా తనపై వ్యతిరేకంగా ప్రసార సాధనాల్లో వార్తలు ప్రచురిస్తే పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

# బిజెపి ఏ మతానికి వ్యతిరేకం కాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఏ మతానికి వ్యతిరేకం కాదని అన్ని మతాలను గౌరవిస్తూనే దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుతుందని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. తిరుమలగిరిలో జరిగిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ జరిగినప్పుడు నరేంద్రమోదీ బోరా సమాజం గురించి చాలా గొప్పగా చెప్పారు. బోరా సమాజం ఈ దేశం పట్ల ఎంత కమిట్మెంట్ తో ఉంటుందో వారిని చూసి నేర్చుకోవాలి అని చెప్పారు. వారి జీవన విధానం,

కలిసిమెలిసి ఉండే పద్ధతి అభినందనీయం. ఇద్దరు అన్నదమ్ములు కలిసిఉండలేనీ ఈ కాలంలో, కన్న తల్లికి అన్నం పెట్టని ఈరోజుల్లో.. ఈ సమాజంలో హైదరాబాద్ లో ఉన్న అన్ని కుటుంబాలు ఉమ్మడి కుటుంబంలో లాగా ఒకే కిచెన్ లో వండుకొని తింటున్నారు. ఈ సమాజం వారివి హైదరాబాదులో 1100 ఇల్లు ఉన్నాయి 3500 మంది ఉంటారు. ఏ ఇంట్లో వంట వండరు. అందరికీ ఒకే కిచెన్. సమాజంలో వారి స్థాయి ఎలా ఉన్నా అందరూ కలిసి ఒకేదగ్గర భోజనం చేస్తారు. చాలా ఆదర్శవంతమైంది. బోరా సమాజంలో తాను



ఒక కుటుంబసభ్యుణ్ణి అని మోదీ చెప్పుకుంటారు.

ఆ మాటలు వీరి హృదయాలను దోచుకున్నాయి, అందుకే మోదీ అంటే వీరికి అంత ప్రేమ, ఆప్యాయత. మానవసంబంధాలకు మతాలతో, కులాలతో, ప్రాంతాలతో సంబంధం లేదు అని నిరూపించిన బంధం వీరిది మోదీది. దీనిని చూసి నేర్చుకోవాలని కోరుతున్నాను అని ఈటల రాజేందర్ అన్నారు.

## జూన్‌లో మూడోసారి
# మోడీ ప్రధానిగా ప్రమాణం

● జూన్ 8 లేదా 9న మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేస్తారు: కిషన్ రెడ్డి
● దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలని పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూన్ 8న లేదా 9న నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గ బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ అభివృద్ధి, సమైక్యత కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. ప్రధాని మోదీ వచ్చాక మత కలహాలు, కర్ఫ్యూలు లేవన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ దిగుమతి చేసుకునే వాళ్లమని, ప్రస్తుతం మనమే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాల్లో అవినీతి జరిగిందన్నారు. మోదీ కంటే ముందు కాంగ్రెస్ పార్టీ పదేళ్లు దేశాన్ని పాలించిందని... వారి పాలనలో కామన్వెల్త్ గేమ్స్, 2జీ స్పెక్ట్రం, హెలికాప్టర్ ఇలా అన్నీ కుంభకోణాలే జరిగాయన్నారు. వీటి ద్వారా లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. కానీ మోదీ పదేళ్ల కాలంలో నీతిమంతమైన పాలన ప్రజలకు అందిందన్నారు. మోదీ కేబినెట్లో ఒక్క మంత్రికి అవినీతి మరక అంటలేదన్నారు. బీజేపీ పుట్టిందే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా అన్నారు. తమకు అధికారం ఇస్తే దీనిని రద్దు చేస్తామని ప్రతి ఎన్నికల్లో చెప్పామన్నారు. జమ్మూ కశ్మీర్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోన్న చరిత్ర మోదీ ప్రభుత్వానిదని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

● కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూయిజర్ కారు టైర్ పంక్చర్ ● సడెన్‌గా ఆగిపోయిన కారు... ఉలిక్కిపడ్డ పోలీసులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. ముఖ్యమంత్రి కాన్వాయ్లోని ల్యాండ్ క్రూయిజర్ కారు టైర్ పంక్చర్ అయి పేలింది. కారు సడెన్గా ఆగింది. దీంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన కొడంగల్లో మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమావేశం కానున్నారు. ఇందుకోసం ఆయన కొడంగల్ వెళ్తున్న సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడ వద్ద కారు టైర్ పంక్చర్ అయింది. కాన్వాయ్లోని వారికి ఎవరికీ ఏమీ కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# కెసిఆర్ బస్సు యాత్రలు

● రైతు అంశాలే అజెండా ● రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎత్తుగడలు
● 14 సీట్లపై క్యాడర్‌కు టార్గెట్ ● 13 నుంచి చేవెళ్ల సభతో శ్రీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. బీఆర్ఎస్ ముఖ్య నేతలను తమ వైపు తిప్పుకొని గులాబీ పార్టీని దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. దీంతో, పార్లమెంట్ ఎన్నికల వేళ మాజీ సీఎం కేసీఆర్ కొత్త స్ట్రాటజీ అమలు చేస్తున్నారు. రైతు సమస్యలపైన రేవంత్ ను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో 14 ఎంపీ సీట్లలో గెలుపే లక్ష్యంగా రేవంత్ వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ లో చేరికలు పెరిగాయి. ప్రధానంగా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్నారు.

అటు బీజేపీ సైతం పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించాలని భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో తన పార్టీ లక్ష్యంగా జరుగుతున్న రాజకీయం వేళ కేసీఆర్ అప్రమత్తం అయ్యారు. తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్దులను ఖరారు చేసారు. కేసీఆర్ పాలనలో చోటు చేసుకున్న అంశాలను రేవంత్ ప్రభుత్వం బయట పెడుతోంది. రాజకీయంగానూ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ సమయంలోనే కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పటికే రైతు సమస్యల పైన నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించారు. సీఎం రేవంత్ ను టార్గెట్ చేసారు. ఇక..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి పర్యటనలకు సిద్దమయ్యారు. కేసీఆర్ తన పర్యటనను చేవేళ్ల నుంచే శ్రీకారం చుట్టానున్నారు. ప్రచారంలో బహిరంగ సభల కంటే బస్సు యాత్రలకే ప్రాధాన్యమని భావించిన ఆయన చేవెళ్ల బహిరంగ సభలో ప్రచారం చేయనున్నారు.

బస్సు యాత్రల ద్వారా కేసీఆర్ ప్రతి నియోజకవర్గంకు వెళ్లే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. బస్సు యాత్రల ద్వారా ప్రజలకు దగ్గర కావచ్చనే నిర్ణయంతోనే ప్రచారానికి సిద్దం అవుతున్నట్లు తెలుస్తుంది. దీంతో, కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో ఏ అంశాలను ప్రధానంగా ప్రస్తావన చేస్తానేది కీలకంగా మారుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మెజార్టీ సీట్ల సాధన పైనే గురి పెట్టటంతో ఇప్పుడు కేసీఆర్ ఎన్నికల ప్రచారం .. సీట్ల గెలువులో ఎలాంటి ఫలితాలు సాధిస్తారనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది.

# దూకుడు పెంచిన కేసీఆర్

● సర్కారుపై ఇక సమరనాదమే ● పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాడి వేడిగా రాజకీయాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్ళీ దూకుడు పెంచారు. ఎన్నికల అనంతర పరిస్థితులను బేరీజు వేసుకున్న కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకాలను ప్రజలలో ఎండ కట్టేందుకు సిద్ధమయ్యారు .ఆ దిశగానే సర్కారుపై దాడికి సన్నద్ధమయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిపోయిన పంటలను పరిశీలించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేయడం ఖాజా గా తరించుకుంది. 2014 కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి దృశ్యాలు కనిపించాయో అవే పరిస్థితులే కనిపిస్తున్నాయని ఆయన ప్రజల దృష్టికి తెస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎండని జిల్లా లేదని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల పరిస్థితి ఇలా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై పదునైన విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కెసిఆర్ కుక్కల కొడుకులంటూ మండిపడ్డారు. రైతుబంధు అడిగితే ఓ మంత్రి చెప్పుతో కొడతానని



చెబుతున్నారని, సిరిసిల్లలో బతుకమ్మ చీరల ఆర్డర్ల గురించి అడిగితే ఒక కాంగ్రెస్ నాయకుడు నిరోధ్ లు అమ్ముకుని బతకాలని చెబుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు నిరోధ్ లు అమ్ముకుని బ్రతకాలా.. కుక్కల కొడుకుల్లారా అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల గడువు ఇచ్చిన కేసీఆర్, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దూకుడును పెంచారు. తనదైన తరహాలో ప్రభుత్వంపై ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తూలనాడుతున్నారు లత్కోరులు, అసమర్థులు అంటూ కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేయడం విశేషం. చేనేత కార్మికుల మనోభావాలు దెబ్బ తీస్తే చూస్తూ ఊరుకోబోమని, చేనేతకార్మికులు తరిమి కొడతారని హెచ్చరించారు. చేనేతకార్మికులకు వెంటనే బతుకమ్మ చీరలు, స్కూల్ బట్టలు ఆర్డర్లు, బకాయిలు ఇవ్వాలని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఫండ్ తో లాయర్ల ఫీజులు ఇచ్చి హైకోర్టుకి ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయసంక్షోభంపై మాట్లాడిన కెసిఆర్ రాష్ట్రంలో నీటినిర్వహణ సామర్థ్యం తెలియని లత్కోరులు, అసమర్థులు, చవట దద్దమ్మలు రాజ్యమేలుతున్నారు అంటూ ఘాటువ్యాఖ్యలు చేశారు. మోసపూరిత హామీలతో గెలిచారని హామీల అమలు చేయకపోతే లోక్సభ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ ను గత గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చిల్లర కుట్రతో వృధాగా 48టీఎంసిల నీటిని వదిలి వేశారని, మండిపడ్డారు కాళేశ్వరం పంప్ హౌస్ నుంచి నీళ్లు వదలాలని కేసీఆర్ ముందే చెప్పవచ్చుగా అంటూ సిగ్గు లేకుండా సీఎం మాట్లాడుతున్నాడని సీఎం నువ్వా నేనా అంటూ ప్రశ్నించారు.

Muthoot Finance

వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **18.04.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 23.04.2024, 04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 6-4-88, 1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా) (1627)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- భద్రాచలం(4223)- MSL- 18691, కొత్తగూడెం - బర్లిపిట్ (4357)- MSL- 15316, 15394, 15778, మణుగూరు - (TE)(4602)- MML- 2436, MSL- 16519,

**2వ వేలం తేదీ : 23.04.2024, 02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162, మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) (4265)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఫాల్ బాల్ - (AP)(3138)- MHL- 3103, MSL- 16443, 17096, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MHL- 3066,

గమనిక:- వేలం వేసే తేదీ (18.04.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టి సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 09.04.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

ముఖ్యంగా భారతదేశంలోని గ్రామాలలో నివసించే సీనియర్ సిటిజన్స్ పరిస్థితి ఇప్పుడు మరీ దయనీయంగా మారింది. అయితే పట్టణాలలోని వృద్ధుల పరిస్థితి ఈ విషయంలో కాస్తంత మెరుగ్గా వున్నా, గ్రామాలలోని వృద్ధుల పరిస్థితి మాత్రం ఎలా తయారు అయ్యింది అంటే వారి సొంత కుటుంబాల నుంచే ఈసడింపులకు , వేధింపులకు చాలా తీవ్ర స్థాయిలో గురవుతున్నారు. దీనికి ప్రధాన కారణం వారికి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం, వారు వయస్సు రీత్యా ఎలాంటి పని చేయలేక ఒక జీవచ్ఛవంలా బ్రతుకులు వెల్లదిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో దాదాపు 33 % శాతం మంది వృద్ధ మహిళలకు ఎలాంటి ఆదాయం లేదు, కేవలం 11 శాతం మంది మాత్రమే పెన్షన్ పొందుతున్నారు, ఇక 16.3 శాతం మంది మాత్రం సామాజిక పెన్షన్ పొందుతున్నారు. మిగతా శాతం వృ

## దయనీయ స్థితిలో సీనియర్ సిటిజన్స్!

ద్ధులంతా ఎలాంటి ఆదాయం లేక తిని తిన గానక పస్తులుంటూ, వారికి భరోసా గా, ఆసరాగా నిలిచేవారు కరువై వాళ్ళ జీవితం దిన దిన గండంగా, కడు దుర్భరంగా మారిపోయింది అనే మాట ఎవరు కాదనలేని వాస్తవం. ఇక ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 ప్రకారం 60 ఏళ్ళు అంతకంటే ఎక్కువ వయస్సు గల వారు దాదావు 15 కోట్ల మంది వున్నారు, ఈ సంఖ్య 2050 నాటికీ అయితే మరింత పెరిగే అవకాశం వుంది. కాబట్టి వృద్ధుల గురించి మన ప్రభుత్వాలు ఎంతో బాధ్యతగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది అన్న మాట. అయితే ఇప్పటి వరకు వృద్ధులకు ఓల్డ్ ఏజ్ హోమ్స్ తప్ప మరో మార్గం లేదు, అయితే ఇవి సమకూర్చేవి తినడానికి తిండి, ఉండటానికి కాసింత నీడను ఇస్తాయి తప్ప ఒంటరితనం నుంచి మాత్రం బయటపడే మార్గాన్ని మాత్రం ఇవి చూపించలేవు.అందుకే ఇలాంటి వారికి రీ మ్యారేజ్ ద్వారా స్వాంతన పొందేందుకు ఒక మంచి అవకాశం వుంది, లేకపోతే వృద్ధులు ప్రమాదాలకు, దోపిడీలకు గురయ్యే ప్రమాదం పొంచి వుంది. దీనికి మరో పరిష్కార మార్గం నలుగురు వృద్ధులు కలిసి ఒక చోట ఉండవచ్చు,దీనివల్ల ఒంటరితనం పోగొట్టుకొని ఉన్నంతలో వారంతా ఎలాంటి లోటు లేకుండా సుఖంగా జీవించడానికి ఒక సువర్ణ అవకాశం ఏర్పడుతుంది. అంతేకాదు ఇటీవల సీనియర్ కేర్ సంస్కరణలపై ' నీతి అయోగ్ ' సమర్పించిన నివేదిక ప్రకారం వృద్ధుల ఆర్థిక సాధికారతను నిర్ధారించడానికి ప్రభుత్వ నిధుల కవరేజిని పెంచడం, తిరిగి పని నైపుణ్యాల వైపు మళ్ళించడం, తప్పనిసరి పొదుపు ప్రణాళికలు, రివర్స్ మార్టిగేజ్ మెకానిజమ్స్, పన్ను, జీ ఎస్టీ సంస్కరణలు వంటి అనేక చర్యలు చేపట్టడం మూలానా వారి ఆర్థిక స్థితి మెరుగయ్యే అవకాశం వుంది అనే విషయాన్ని అత్యంత క్లుప్తంగా ఆ నివేదిక తెలియజేసిన విధానం ఎంతైనా హర్షణీయం. ఒక విధంగా అవన్నీ కూడా అమలుపరచి ఓ మంచి ఫలితాన్ని రాబట్టే మంత్రదండం అని కూడా నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఏదిఏమైనా 60 ఏళ్ళు పై బడిన వృద్ధులు మన భారతదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ఒక వైపు సొంత ఇంటి వారి నుంచే అవమానాలు, అవహేళనలు, అపహాస్యాలు,మరో వైపు ఈ సమాజంలోని ప్రజలు వారిపై చిన్నచూపు చూడటం, ఇక ప్రభుత్వాలు సైతం యువతపై చూపే శ్రద్ధ, ఆసక్తి, జీవనోపాధి విషయంలో వారికి కలిగించే ఎనలేని భరోసా ఈ వృద్ధులపై చూపకపోవడంతో అది మొదటికే మోసం వచ్చే పరిస్థితికి దాపురించడం తథ్యం. ఏమైనా ఇప్పటికయినా మన రాజకీయ,మేధావి రంగాల వారు, మానవ హక్కుల సంఘాల వారు, మన ప్రభుత్వాలు ప్రత్యేకించి ఎలాంటి ఆర్థిక తోడ్పాటు లేని 60 ఏళ్ళు దాటిన పేద వృద్ధుల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వారిని ఈ సమస్యల సుడిగుండం నుంచి గట్టెకించే మార్గాలను అన్వేషించక పోతే మాత్రం మన భారతదేశంలోని 15 కోట్ల మంది వృద్ధుల పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారి వారికి మరణం తప్ప మరో మార్గం లేక వారంతా ఆత్మహత్యల వైపు సైతం పయనించే ప్రమాదం రానున్న భవిష్యత్ లో పొంచి వుంది.

తద్వారా ఆ దుష్పరిణామం మన భారతదేశం యొక్క కీర్తి, ప్రతిష్టలకు ఒక మాయని మచ్చను చేకూర్చే అవకాశం లేకపోలేదు. తస్మాత్ జాగ్రత్త!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్:
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఒకే దేశం ఒకే ఎన్నిక వెనుక కుట్ర ఉందా?

● రాజకీయ పార్టీల లబ్ధికే తప్ప జాతికి ఉపయోగపడదన్న వాదనలు
● జమిలి ఎన్నికల విధివిధానాలు ఎలా ఉంటాయో తెలియదు
● పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు ఒకే దఫా ఎన్నికలు సాధ్యమా?
● 2019 ఎన్నికల ఖర్చు 60 వేల కోట్లు దాటిందని,జమిలీలో తగ్గుతుందని ప్రచారం
● కానీ బాధ్యతల విభజనపట్ల ప్రజలకు అవగాహన లేదన్నది వాస్తవం



బి.వి. రమణ
94407 40015

అదేవిధిగా ఎన్నికలు జరిగితే అభివృద్ధికి విఘాతం కలుగుతోందన్నారు. నిరంతరాయంగా అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. గతనెల ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రధాని వన్ నేషన్..వన్ ఎలక్షన్ నినాదాన్ని ప్రజల ముందుంచారు. నిజానికి అదేవిధిగా ఎన్నికలు అన్నది కేవలం రాజకీయపార్టీల లబ్ధికే తప్ప జాతికి ఉపయోగపడేది ఏమీ లేదు. వరుస ఎన్నికల వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్న ప్రధాని మోదీ ఆలోచనను సమర్థించాల్సిందే పంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు ఒకే దఫా ఎన్నికల నిర్వహణ అన్నది మంచిదే. దీంట్లో ఉన్న లోటు పాట్లను సరిదిద్ది ముందుకు సాగితే దేశానికి మేలు చేసిన వారం అవుతాం. అయితే జమిలి ఎన్నికల విధివిధానాలను ప్రధాని ఎక్కడా సూచన ప్రాయంగా కూడా వెల్లడిరచడం లేదు. అలాగే దీనిపై చర్చకూడా పెట్టడం లేదు. లేదా పార్లమెంటులో చర్చకు అవకాశం ఇవ్వడం లేదు.

2019 ఎన్నికల ఖర్చు 60 వేల కోట్లు దాటిందని, జమిలి ఎన్నికలతో ఈ వ్యయం గణనీయంగా తగ్గిపోతుందని చేస్తున్న ప్రచారం పూర్తిగా గందరగోళం కలిగించడానికి ఉద్దేశించింది. ఈ ఎన్నికల వ్యయంలో రెండు భాగాలున్నాయి. ఒకటి ప్రభుత్వ ఖజానా నుండి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చేసే ఖర్చు. మరొకటి ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ పార్టీలు, వారి అభ్యర్థులు పెట్టే ఖర్చు. ఈ 60 వేల కోట్ల అంచనా లెక్క ఈ రెండింటినీ కలిపి చెప్పే లెక్క. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ ఖజానా నుండి చేస్తున్న ఖర్చు మాత్రమే పరిగణన లోకి తీసుకోవాలి. ఎన్నికల్లో పార్టీలు, అభ్యర్థులు పెట్టే ఖర్చు ప్రయివేటు ఖర్చు. ఓట్ల కొనుగోళ్ళకీ, మద్యం పంపిణీకి, సభలకు జనాలను తరలించడానికి, రకరకాల ప్రచారాలకి ఇంకా ఓటర్లను ప్రలోభపెట్టే చీరలు, సారెలు వగైరా ఖర్చులను ఎన్నికల వ్యయంగా, దేశం భరించలేని భారంగా ప్రచారం చెయ్యడం వాస్తవాలను మరుగునపరిచే ప్రయత్నం మాత్రమే.

సమాఖ్య వ్యవస్థలో కేంద్రానికి, రాష్ట్రానికి వేర్వేరు బాధ్యతలుంటాయి. దేశ రక్షణ, కరెన్సీ, బ్యాంకుల నియంత్రణ, రైల్వేలు, ఇతర దేశాలతో సంబంధాలు, జాతీయ రహదారులు, ఓడరేవులు, అంతర్జాతీయ వాణిజ్యం, అంతర్రాష్ట్ర జలవివాదాలు వంటి అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వ బాధ్యతలు. రోజువారీ పాలన, శాంతిభద్రతలు, ఆరోగ్యం, పాఠశాల విద్య, న్యాయస్థానాలు, జైళ్లు, వ్యవసాయం, భూ పరిపాలన, జలవనరులు, విద్యుత్తు, రవాణా, మౌలిక సదుపాయాలు- ఇలా ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన అంతా రాష్ట్రాల బాధ్యత. స్థానిక రోడ్లు, మంచినీరు, వరదనీటి నిర్వహణ, మురుగునీటి పారుదల, పార్కులు, పారిశుద్ధ్యం వంటి రోజువారీ పరిపాలన స్థానిక ప్రభుత్వాల బాధ్యత.

కానీ భారతీయ వ్యవస్థలో ఈ బాధ్యతల విభజనపట్ల ప్రజలకు ఏమాత్రం అవగాహన లేదు. దాంతో ఎన్నికల్లో మునిసిపాలిటీ నుంచి పార్లమెంటు దాకా ఒకేరీతిన అత్యధిక ఓటర్లు ఓటు వేస్తారు. ఏ స్థాయిలో ఎవరి బాధ్యతలేమిటో తెలియకుండా ఓటు వేస్తే, అలాంటి ఎన్నికలవల్ల నిజమైన ఫలితాలు రావు. ప్రజాస్వామ్యం గందరగోళంలో పడుతుంది. అత్యధిక ఓటర్లు, ఓట్లు.. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగానో, వ్యతిరేకంగానో అన్ని స్థాయుల్లో ఒకే విధంగా ఓట్లు వేస్తున్నారు. అలాంటప్పుడు జమిలి ఎన్నికలు మరింత గందరగోళానికి దారితీసి ప్రజాస్వామ్యాన్ని ఇంకా బలహీనపరుస్తాయి. అయితే దేశమంతా ఒకే పార్టీని అధికారంలోకి తీసుకురావడమే జమిలి ఎన్నికల అసలు లక్ష్యం. జమిలి ఎన్నికలకు జై కొట్టడం అంటే రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు. అంతేకాదు ప్రాంతీయ పార్టీలు తమ అస్థిత్వాన్ని కోల్పోవడం ఖాయం. ఇందులో ఎవరికీ రెండో అభిప్రాయం ఉండాల్సిన అవసరం లేదు. జమిలి ఎన్నికలను మనదేశంలో అనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో జమిలిపై ఏకాభిప్రాయం అసాధ్యమన్న విషయం కేంద్రానికి అర్థమైంది. ఈ నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలో ఓ కమిటీ వేసి మమ అనిపించింది నరేంద్ర మోడీ సర్కార్.

బిజెపికి లాభంగా మారనుంది. అందుకు దేశంలో రాష్టాల్ల బలమైన ప్రభుత్వాలు రావాలి. అప్పుడు జమిలికి వెళ్లినా మళ్లీ మోడీ సర్కార్కు ఢోకా ఉండదని కూడా భావిస్తున్నారు. జమిలితో దేశంలో ఒకేదఫా ఎన్నికలు జరగాలన్న బిజెపి ఆలోచనను ఇప్పటికే ప్రతిపక్షాలు అంగీకరించడం లేదు. ఎందుకంటే ఇది అసాధ్యమన్న భావనలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఉన్నాయి. దీనికి రాజ్యాంగం అనుమతించదని సాకు చూపుతున్నారు. మోడీ ఆలోచన బలంగా ఉంది కాబట్టే ఆయన పదేపదే సమయం వచ్చినప్పుడు దీనిని ప్రస్తావిస్తున్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక. వినడానికి ఈ నివాదం చాలా బాగుంటుంది. కొంతవరకు ఆకట్టుకుంటుంది కూడా. అయితే వాస్తవానికి ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది కుట్రపూరిత నినాదం. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనపై కేంద్రప్రభుత్వం చేసిన కసరత్తును పరిశీలిస్తే, జమిలి ఎన్నికల విషయమై ప్రధాని ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేయడం అనేది నామ్కే వాస్తే అన్నట్లుగానే కనిపిస్తోంది. లోక్సభతో పాటు వివిధ రాష్ట్రాల్లో ఒకేసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సంబంధించి రామ్నాథ్ కోవింద్ కమిటీకి 21 వేలకు పైగా సలహాలు, సూచనలు అందినట్లు సమాచారం. అంతేకాదు, వీటిలో 80 శాతం సలహాలు ఏకకాలం ఎన్నికలను సమర్థించినట్లు సదరు కమిటీ అందచేసిన నివేదిక వెల్లడిస్తోంది. అసలు రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలో కమిటీ ఏర్పాటు చేయడంపైనే అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. జమిలిపై రాజకీయపార్టీల, మేధావుల, ప్రజాసంఘాల అభిప్రాయాలను సేకరించామని ప్రజలను మభ్యపెట్టడానికే రామ్నాథ్ కోవింద్ కమిటీ ఏర్పాటు అనే విషయం అర్థం అవుతోంది. కాగా జమిలి ఎన్నికల ప్రతిపాదనకు మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలోని కమిటీ జై కొట్టింది. ఇందుకు సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఈ కమిటీ అందచేసింది. దీంతో జమిలి ఎన్నికలపై ముందు కెళ్లాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు స్పష్టమైంది. అయితే ఎప్పటి నుంచి జమిలి ఎన్నికలను నిర్వహించాలనే అంశంపై రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలోని ఉన్నతాధికార కమిటీ ఎటువంటి సిఫార్సు చేయలేదు. జమిలి ఎన్నికల ప్రతిపాదనను మనదేశంలోని అనేక రాష్ట్రాలు మొద ట్నుంచి వ్యతిరేకిస్తున్నాయి. దీంతో జమిలిపై ఏకాభిప్రాయం అసాధ్యమన్న విషయం కేంద్రానికి అర్థ మైంది. ఈ నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నాయకత్వంలో ఓ కమిటీ వేసి మమ అనిపించింది నరేంద్ర మోడీ సర్కార్. అంతిమంగా 2024 లోక్సభ ఎన్నికల తరువాత జరిగే రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి పూర్తికాలం ఉండకపోవచ్చు. ఇప్పటివరకు కేంద్రంలో ఒక పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో వేరే పార్టీలు అధికారంలో ఉండటం మనం చూస్తున్నాం. అయితే జమిలి ఎన్నికల తరువాత కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ పవర్లో ఉంటే రాష్ట్రాల్లోనూ అదే పార్టీ ప్రభుత్వాలు ఉండటానికే ఎక్కువ అవకాశాలున్నాయి. అంటే దేశంలో ప్రతిపక్షాలు అనేవే ఉండవు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రాల్లోనూ ఒకే జాతీయ పార్టీ హల్చల్ చేయడం ఖాయం.

జమిలి ఎన్నికల ప్రతిపాదన అంటే భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే కుట్రే. రాజ్యాంగంలో పొందుపరచిన సమాఖ్య స్ఫూర్తికి ఎసరు పెట్టడమే తప్ప మరొకటి కాదు. అంతేకాదు జమిలి ఎన్నికల నిర్వహణతో ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింటుంది అనే అభిప్రాయం నూటికి నూరుపాళ్లు వాస్తవం. జమిలి ఎన్నికల ప్రతిపాదనను మొదటినుంచి ప్రాంతీయ పార్టీల అధినేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సహజంగా లోక్సభ ఎన్నికలప్పుడు, జాతీయ అంశాలు తెరమీదకు వస్తుంటాయి.అలాగే అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన అంశాలు తెరమీదకు వస్తుంటాయి. ఇప్పటివరకు జరుగుతున్న ఎన్నికల తీరు ఇది. ఇదిలాఉంటే,లోక్సభకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే స్థానిక అంశాలు గాలికి ఎగిరిపోతాయి. వాటిని ఎవరూ పట్టించుకోరు. కేవలం జాతీయ అంశాలే ప్రధానమవుతాయన్నది ప్రాంతీయ పార్టీల అధినేతలు వ్యక్తం చేస్తున్న ప్రధాన అభ్యంతరం. ఇక్కడో విషయం గమనించాలి. అనేక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి గట్టి పోటీ ఇస్తోంది జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ కాదు, అక్కడి ప్రాంతీయ పార్టీలే. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ, తమిళనాడులో స్టాలిన్ నాయకత్వంలోని ద్రవిడ మున్నేట్ర కళగం, తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి.. జాతీయ పార్టీ అయిన కమలం పార్టీని దీటుగా ఎదుర్కొంటున్నాయి. ఇలా రాజకీయంగా కీలకమైన కొన్ని రాష్ట్రాల్లో బలమైన ప్రాంతీయ పార్టీలు, కమలం పార్టీకి చుక్కలు చూపిస్తున్నాయి. ఈనేపథ్యంలో తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసే ప్రాంతీయ పార్టీల ఉనికిని దెబ్బతీసే కుట్రపూరిత ఆలోచనే జమిలి ఎన్నికల ప్రతిపాదన. వాస్తవానికి జమిలి ఎన్నికలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు పనికిరావు. కేవలం అధ్యక్ష తరహా పాలన కొనసాగుతున్న దేశాల్లోనే జమిలి ఎన్నికలు నడుస్తాయి. అంతేకాదు ఒన్ నేషన్ ఒన్ ఎలెక్షన్ అంటే వివిధ రాష్ట్రాలలోని ప్రజలపై బలవంతంగా ఎన్నికలను రుద్దడమే. చివరకు దేశమంతా ఒకే పార్టీ అధికారంలో ఉంటుంది. ఇంకా మొహమాటం లేకుండా చెప్పాలంటే దేశంలో ప్రజాస్వామ్యం అంతమవుతుంది.భిన్నత్వంలో ఏకత్వం అనేది మాయవుతుంది. అంతిమంగా దేశం నియంతృత్వం వైపు పయనిస్తుంది.జమిలి ఎన్నికలు అమలులోకి రావడానికి ముందు- రాష్ట్రాల్లో ప్రభుత్వాధినేత(ముఖ్యమంత్రి)ను నిర్ణీత కాలావధి ప్రాతిపదికన ప్రత్యక్షంగా ఎన్నుకునే ఏర్పాటు చేయాలి. అంటే ఎమ్మెల్యేల ద్వారా కాకుండా ముఖ్యమంత్రి నేరుగా ప్రజల ఓటుతోనే ఎన్నికవ్వాలి. ఆ పదవికి నిర్ణీత కాలవ్యవధి ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం రద్దయి మధ్యంతర ఎన్నికల సమస్య తలెత్తదు. ముఖ్యమంత్రిగా పోటీ చేసేవారు రాష్ట్ర ప్రజలందరి ఓటూ అడగాలి. కాబట్టి, పెద్ద మొత్తంలో ఎన్నికలకోసం వేల కోట్ల రూపాయలు వెచ్చించే అవకాశాలుండవు. ఆ పరిస్థితి వస్తే- విధానాలు, అభ్యర్థి సామర్థ్యం, వ్యక్తిత్వం, నిజాయతీ, గత చరిత్ర, విశ్వసనీయత వంటివి చర్చనీయాంశాలవుతాయి. 1952లో తొలి జమిలి ఎన్నికలకు అయిన ఖర్చు 10 కోట్లు మాత్రమే. ప్రతి ఎన్నికకు పెరుగుతున్న ఓటర్లు, ధరవరలు, ఏర్పాట్లకీ అనుగుణంగా ఈ ఖర్చు పెరుగుతూ వచ్చింది. 1977లో 6వ లోకసభ ఎన్నికల నిర్వహణకు రూ.82 కోట్లు ఖర్చుకాగా 2009లో 15వ లోకసభ ఎన్నికల నిర్వహణకు 1,114 కోట్లు, 2014లో 16వ లోకసభ ఎన్నికలకు ఖర్చు 3,426 కోట్లకు పెరిగింది. ఎన్నికల కమిషన్ రానురాను ఎన్నికల నిర్వహణ సమయాన్ని వివిధ దశల పోలింగ్పేరుతో సాగదియ్యడంవల్ల నిర్వహణఖర్చు మరికొంత పెరుగు తున్నది. ఇది 5ఏళ్లకి ఒకసారి జరిగేఖర్చు. అంటే ఒకే ఏడాదికి ప్రభుత్వ ఖజానా నుండి అయ్యే ఖర్చు కేవలం 700 కోట్లు మాత్రమే. 2019-20 కేంద్ర ప్రభుత్వ మొత్తం వార్షిక బడ్జెట్ 28లక్షల కోట్లు. అందులో ఎన్నికల నిర్వహణకు చేసే 700కోట్లు ఖర్చు సముద్రంలో నీటిబొట్టంతమాత్రమే. ఇకరాష్ట్రాలలో ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహిస్తే 5 ఏళ్లకు ఆ రాష్ట్రంలో ఖర్చు 3 లేదా 4 వందల కోట్లు. అంటే ఏడాదికి 100 కోట్లు కూడా లేదు. అందువల్ల జమిలి ఎన్నికలు జరిగితే ఇబ్బడిముబ్బడిగా ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గిపోతుందన్న వాదన వాస్తవం కాదు. అసలు సమస్య ఎన్నికలను కుబేరుల ఆటగా మార్చిన ఎన్నికల వ్యవస్థను సంస్కరించడాన్ని వదిలేసి జమిలి ఎన్నికలే పరిష్కారంగా చూపడం అర్థరహితం.ప్రభుత్వాన్ని నడిపే పెద్దలు ప్రతి ఎన్నికలలోనూ శాసనసభ లేదా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలోనూ తామే అభ్యర్థులమైనట్టు ఆయా పార్టీల మంత్రులు, ముఖ్యమంత్రులు పాలన పక్కనబెట్టి ప్రచారంలో గల్లీగల్లీకి తిరిగే పద్ధతి వల్ల రోజువారీ పాలనకు ఆటంకం కలుగుతుంది. ప్రతి సంవత్సరం ఏదో ఒక ఎన్నిక జరగడంవల్ల కులతత్వం, మతతత్వం ప్రాంతీయ తత్వాలు రెచ్చగొడు తున్నారనీ ఈ చిచ్చు ఆగాలంటే జమిలి ఎన్నికలు అవసరం అంటున్నారు. నిజానికి ఎన్నికల సమయంలోనే కాదు రాజకీయ పార్టీలు అధికారం కోసం ఏ అడ్డదారినైనా తొక్కడానికి సిద్ధపడుతూ ప్రతినిత్యం కులాన్ని, మతాన్ని రాజకీయానికి వాడుకుంటూనే ఉన్నాయి. ఇది కేవలం ఎన్నికలకే పరిమితమైన అంశంగా ప్రకటించడం రోజువారీ కులమత రాజకీయాలను కప్పివుచ్చడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. మొత్తంమీద జమిలి ఎన్నికలను సమర్థించేవారు చేసే వాదనలలో వాస్తవంతక్కువా, వాగాడంబరంపాలు ఎక్కువగా కనిపిస్తున్నది.

మనదేశం 1950లో రిపబ్లిక్ అయ్యింది. 1952లో తొలి ఎన్నికలు కావడం వల్ల లోకసభకు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపవలసి వచ్చింది. జాతీయోద్యమ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రెండింటా ఆధిపత్యాన్ని పొందింది. ఇలా ప్రారంభం అయిన జమిలి ఎన్నికలు తర్వాత దశలో ఏకపార్టీ ఆధిపత్యంగా, ప్రజల ప్రాంతీయ ఆకాంక్షలను విస్మరించేదిగా తన నిజరూపాన్ని బహిర్గతం చేసింది. దీని పర్యవసానంగా అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు వుట్టుకొచ్చాయి. ఈ పార్టీలన్నీ కడిగిన ముత్యాలు కాకపోయినా, అనేక బలహీనతలు, లోపాలు, నియంత పోకడలూ ఉన్నా అవి ప్రజల ప్రాంతీయ ఆకాంక్షలకు ప్రతినిధులుగా కొనసాగుతున్నాయి. గతంలో జమిలి ఎన్నికల ప్రయోగం జాతీయ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి దారి తీసింది. వివిధ రాష్ట్రాల ప్రజల ప్రాంతాల ఆకాంక్షల వైవిధ్యాన్ని తుడిచిపెట్టింది. అదొక విఫల ప్రయోగంగా మిగిలింది.

ఒక విఫల ప్రయోగంగా చరిత్రలో నిలిచిన జమిలి ఎన్నికలను తిరిగి మోదీ ప్రభుత్వం ఎందుకు తలకెత్తుకున్న దన్నదే అసలు సమస్య. ఎందుకంటే గతంలో జమిలి ఎన్నికలు సాధించిన ఫలితాలు, మోదీ ప్రభుత్వ లక్ష్యాలు ఒక్కటే. ఒక జాతీయ పార్టీ ఏకస్వామ్య పాలన సాధించడం, ప్రాంతీయవైవిధ్యాలను తుడిచిపెట్టడం హిందూత్వ ఎజెండా అమలుచేయడం అని అందరికీ తెలిసిందే. దాని లక్ష్యం హిందూరాష్ట్ర ను అంటే హిందూత్వరాజ్యాన్ని ఏర్పాటు చెయ్యడం. ఇది జరగాలంటే దేశాన్ని ఒక ముద్దగా చెయ్యాలి. అన్ని రకాల వైవిధ్యాలను రూపుమాపాలి. ఈ దిశగా మోదీ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. ఒకే దేశం ఒకే చట్టం పేరుతో ఒకే పన్ను చట్టాన్ని (జి.యస్.టి) తెచ్చింది. రాష్ట్రాలకు ఉన్న పన్నులు వేసే అధికారాన్ని తొలగించింది. ఒకేదేశం ఒకే మార్కెట్ పేరుతో వ్యవసాయ చట్టాలు తెచ్చింది. రాష్ట్ర పరిధిలోని వ్యవసాయాన్ని కబళించింది. కార్మిక చట్టాలను ఏకీకతంచేసింది. ఒకేభాషను అన్నిరాష్ట్రాలమీద రుద్దే ప్రయత్నాలు సాగిస్తున్నది. ప్రస్తుతం జాతీయ రాజకీయ రంగంలో ప్రాంతీయ పార్టీలు, ప్రజల స్థానిక ఆకాంక్షలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. రాజకీయ రంగం నుండి వీటిని తొలగించడం లేదా బలహీనపర్చడం ద్వారానే దేశ రాజకీయం ఒక ముద్దగా మారుతుంది. అప్పుడు దేశ రాజకీయం మెజారిటీ వాదానికి, మత జాతీయ వాదానికి ఆటపట్టు అవుతుంది. హిందూ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం అవుతుంది. ఈ హిందూత్వ ఎజండాలో కీలక పాత్ర పోషించేవే జమిలి ఎన్నికలు.

మనం తెచ్చే మార్పులు ప్రస్తుత సమస్యలకు పరిష్కారాలు ఇవ్వాలి. అంతేకాని సంక్షోభాన్ని మరింత జటిలం చేయకూడదు. పార్లమెంటుకు నిర్ణీత స్థిర కాలవ్యవధి ఉండేలా యునైటెడ్ కింగ్డమ్ 2011లో తెచ్చిన చట్టం తరహాలో మనమూ చట్టాన్ని అమలు చేయవచ్చు. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగ సవరణలు కావాలి. వివిధ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరాలి. ఇంత జరిగినా మన వ్యవస్థలో అడపాదడపా మధ్యంతర ఎన్నికలు వస్తే పరిస్థితి మళ్ళీ మొదటికి వస్తుంది.

# ఎన్నికల వేళ కచ్చతీవు తెరపైకి ఎందుకు...?

● స్వాతంత్ర్యం తర్వాత భారత్, శ్రీలంకల నడుమ వివాదం ● ఈ దీవి తమకే చెందుతుందని ఇరుదేశాలు వాదనలు ● భారత్-శ్రీలంక ఒప్పందం ప్రకారం రెండు దేశాల మత్స్యకారులకు అనుమతి
● కానీ మన మత్సకారులను శ్రీలంక నేవీ అరెస్టు చేసిన ప్రతిసారీ విడిపించాలని వినతులు
● గత కాంగ్రెస్ పాలనలో ఈ దీవులిచ్చేసారంటూ బిజేపి ఆరోపణలు



జాజుల దినేష్.
9666238266

తమిళనాడులోని రామేశ్వరానికి 33 కిలోమీటర్ల దూరంలో, శ్రీలంకలోని జాఫ్నాకు 62 కిలోమీటర్ల దూరంలో హిందూ మహాసముద్రంలో కచ్చతీవు దీవి ఉంది. స్వాతంత్రానికి ముందు ఈ దీవి బ్రిటిష్ పాలకుల పరిధిలోని మద్రాస్ ప్రెసిడెన్సీ ఆధీనంలో ఉండేది. స్వాతంత్ర్యం తర్వాత భారత్, శ్రీలంక ఈ దీవి తమకే చెందుతుందని ప్రకటించుకున్నాయి. అప్పటినుంచి రెండు దేశాల మధ్య కచ్చతీవుపై వివాదం కొనసాగుతుంది.

కచ్చతీవు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే ఉద్దేశంతో 1974లో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ లంకతో రాజీకి సిద్ధపడ్డారు. ఇండో శ్రీలంకన్ మారిటైం అగ్రిమెంట్ పేరుతో కచ్చతీవు దీవిపై హక్కును వదులుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం ప్రకారం భారత జాలర్లు ఈ దీవి పరిధిలోని సముద్ర జలాల్లోనూ చేపల వేట సాగించొచ్చు. కానీ లంక ప్రభుత్వం ఈ నిబంధనను పట్టించుకోలేదు. భారత జాలర్లు కేవలం విశ్రాంతి తీసుకొనేందుకే ఈ దీవికి రావొచ్చని, తమ దీవి పరిధిలో చేపల వేటను అంగీకరించబోమని వాదించింది.

తమిళనాడు, శ్రీలంకకు మధ్యలో ఉన్న కచ్చతీవు దీవులు ఇప్పుడు దేశంలో హాట్ టాపిక్గా మారాయి. ప్రస్తుతం మన దేశంలో ఎన్నికలు జరగనున్న వేళ.. కచ్చతీవు అంశం రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారడంతో, శ్రీలంక స్పందించింది. కచ్చతీవు దీవులు తమవేనని స్పష్టం చేసింది. ఆ కచ్చతీవు దీవులను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి భారత్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని శ్రీలంక మత్స్యశాఖ మంత్రి డగ్లస్ దేవానంద పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ లో ఎన్నికల జరుగుతున్న వేళ.. కచ్చతీవు దీవుల గురించి వస్తున్న వాదనలను తాము ఊహించలేదని డగ్లస్ దేవానంద వెల్లడించారు.

1974 లో జరిగిన భారత్-శ్రీలంక ఒప్పందం ప్రకారం రెండు దేశాలకు చెందిన మత్స్యకారులు ఈ కచ్చతీవు దీవుల ప్రాంతాల్లో చేపలు పట్టుకోవచ్చని. అయితే ఆ ఒప్పందం 1976 లో సవరణకు గురైందని తెలిపారు. ఆ సవరణ ప్రకారం ఇరు దేశాల మత్స్యకారులు పొరుగు జలాల్లో చేపలు పట్టుకోవడాన్ని నిషేధించినట్లు చెప్పారు. 1976 లో జరిగిన ఒప్పందంలో భాగంగా సముద్రంలో సరిహద్దులు విభజించారని పేర్కొన్నాయి. కన్యాకుమారికి దిగువన వెస్ట్బ్యాంక్ పేరుతో పిలిచే ఒక ప్రాంతం ఉందని.. ఎన్నో వనరులు ఉన్న ఆ వెస్ట్ బ్యాంక్ ప్రాంతం కచ్చతీవు దీవుల కంటే 80 రెట్లు పెద్దదని.. 1976 ఒప్పందం ప్రకారం అది భారత్కు దక్కింది. ఇక ఈ ఏడాది ఇప్పటివరకు 23 ఫిషింగ్ బోట్లను, సుమారు 200 మంది భారత మత్స్యకారులను శ్రీలంక ప్రభుత్వం అదుపులోకి తీసుకుంది. తమిళనాడుకు చెందిన మత్స్యకారులను శ్రీలంక నేవీ అరెస్టు చేసిన ప్రతిసారీ.. వారిని విడిపించాలని కేంద్ర ప్రభుత్వానికి తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ లేఖలు రాస్తున్నారు. వారి అరెస్టులను నరేంద్ర మోదీ అడ్డుకోవడంలేదని డీఎంకే నేతలు మండిపడ్డరు. ఈ ఆరోపణలను తిప్పికొట్టడంతో పాటు కాంగ్రెస్, డీఎంకేలకు షాక్ ఇచ్చేందుకే కచ్చతీవు దీవుల అంశాన్ని ప్రధాని మోదీ, బీజేపీ నేతలు తెరపైకి తెచ్చారని డీఎంకే నేతలు ఆరోపిస్తున్నారు.

అంతకముందు పెద్దగా పట్టించుకోని శ్రీలంక.. 2009 నుంచి కచ్చతీవు దగ్గర బలగాలను మోహరించి.. దీవి దగ్గరకు వెళ్లే భారత జాలర్లను అరెస్టు చేస్తూ వస్తోంది. అప్పటి నుంచి ఈ దీవిని భారత్ తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న డిమాండ్లు తమిళనాడు ప్రజల నుంచి వస్తున్నాయి. 2011లో నాటి తమిళనాడు సీఎం జయలలిత ఈ అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయడంతోపాటు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా ఈ దీవిని లంకకు అప్పగించడం చెల్లదని వాదించారు. అంతకముందు 2006లో నాటి డీఎంకే అధినేత కరుణానిధి ఈ అంశంపై నాటి ప్రధాని మన్మోహన్కు లేఖ రాశారు. 2023లో తమిళనాడు ప్రస్తుత సీఎం, కరుణానిధి కుమారుడు స్టాలిన్ సైతం ప్రధాని మోదీకి లేఖ రాశారు.

భాజపాకు తమిళనాడులో అంతపట్టు లేనందున ఈ కచ్చతీవు వివాదం తెరపైకి తెచ్చి తమిళులను ఆకర్షించుటకు చేసిన ఎత్తుగానే కనిపిస్తుంది. 2014 నుండి రెండు పరియయలు అధికారంలో ఉన్న ఎప్పుడు లేనిది ఇంతాలా ఎన్నికల సమయంలో దీనిపై దృష్టి కేంద్రీకరించడంలో అర్థం ఏంటి...? గత ప్రభుత్వము ఒప్పందంపై నిప్పులు చిమ్ముతూన్న, వెనుక దాగి ఉన్న కథనం ఏమిటి..? అంటే తమిళనాడులో అధికారంలో ఉన్నా డీఎంకే, కాంగ్రెస్ ఇండియా కూటమిలో పొత్తులో భాగస్వామ్యం కావడంతో రాజకీయంగా దెబ్బతీయడం అకస్మాత్తుగా తెరపైకి తీసుకొచ్చిన వివాదం...

## గ్లాండ్ ఫార్మా - ఎరిబ్యులిన్ మెసిలేట్ ఇంజెక్షన్‌కు అనుమతి

హైదరాబాద్: జనరిక్ ఇంజెక్టబుల్స్ తయారీ సంస్థ గ్లాండ్ ఫార్మా లిమిటెడ్కు చెందిన ఎరిబ్యులిన్ మెసిలేట్ ఇంజెక్షన్, 0.5 ఎంజి సింగిల్ డోస్ వయాల్కి అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ యూఎస్ఎఫ్డీఏ నుంచి అనుమతులు లభించాయి. ఈ ఔషధానికి సంబంధించి మార్కెట్లో తొలిసారిగా జనరిక్ అనుమతి లభించిన ఉత్పత్తి ఇదే కాగలదని అంచనా. తమ మార్కెటింగ్ భాగస్వామితో కలిసి సమీప భవిష్యత్తులో దీన్ని ప్రవేశపెట్టాలని కంపెనీ భావిస్తోంది.

ఐక్యూవీఐఏ ప్రకారం 2024 ఫిబ్రవరితో ముగిసిన 12 నెలల వ్యవధిలో అమెరికాలో ఈ ఉత్పత్తి అమ్మకాలు సుమారు 92 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్బిక్యులర్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి కంపెనీ ఈ ఉత్పత్తితో పాటు ఇతరత్రా పలు సంక్లిష్టమైన ఇంజెక్టబుల్స్ను కూడా అభివృద్ధి చేస్తోంది.







## దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు

**400 లక్షల కోట్లు దాటిన మదుపర్ల సంపద**

డిల్లీ: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం దూసుకెళ్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఆశావహ సంకేతాలు, విదేశీ మదుపర్ల పెట్టుబడుల దన్నుతో మార్కెట్లు రాణిస్తున్నాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు ఇంట్రాడేలో జీవనకాల గరిష్ఠాలను తాకాయి. సెన్సెక్స్-30 సూచీ దాదావు 500 పాయింట్లు వుంజుకొని 74,751 పాయింట్ల వద్ద రికార్డు గరిష్ఠానికి చేరింది. నిఫ్టీ సైతం 22,658 దగ్గర తాజా రికార్డును నమోదు చేసింది. మధ్యాహ్నం 12:18 గంటల సమయంలో సెన్సెక్స్ 486 పాయింట్లు వుంజుకొని 74,739 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 143 పాయింట్లు లాభపడి 22,657 దగ్గర కొనసాగుతోంది. సెన్సెక్స్-30 సూచీలో మారుతీ, ఎం అండ్ ఎం, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఎల్ అండ్ టీ, ఇండస్ఇండ్ బ్యాంక్, పవర్గ్రిడ్, బజాజ్ ఫిన్సర్వ్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. నెస్లే ఇండియా, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, విప్రో, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, ఎస్బీఐ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. సూచీల ర్యాలీ నేపథ్యంలో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ తొలిసారి రూ. 400 లక్షల కోట్ల మార్కును దాటింది. గత జులైలో బీఎస్ఈ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 300 లక్షల కోట్లు తాకింది. అమెరికా మార్కెట్లు గతవారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలు వెలువడనున్న తరుణంలో మార్కెట్లు రాణిస్తుండడం గమనార్హం.

**బంధన్ బ్యాంక్ షేర్లు డీలా..**

ప్రైవేట్రంగ బంధన్ బ్యాంక్ షేర్లు సోమవారం ఆరంభంలో 9 శాతానికి పైగా కుంగి రూ. 179 దగ్గర ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకాయి. ఎండీ, సీఈఓ చంద్రశేఖర్ ఘోష్ పదవీకాలం జులై 9తో ముగియనుందని.. ఆ తర్వాత ఆయన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారని బ్యాంక్ తెలిపింది. తొమ్మిదేళ్ల పాటు ఆ పదవిలో ఉన్న ఆయన సంస్థలో మరింత వ్యూహాత్మక పాత్రను పోషించనున్నట్లు పేర్కొంది.

## 17న శామ్‌సంగ్ సరికొత్త ఏఐ టీవీల ఆవిష్కరణ

**Samsung AI TV**



గురుగ్రామ్ : శామ్ఏఎసంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన తాజా శ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-పవర్డ్ టెలివిజన్లను ఏప్రిల్ 17, 2024న ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఏఐ టెలివిజన్ల రాబోయే ఆవిష్కరణ ఈ సంవత్సరం ప్రారంభంలో శామ్ఏఎసంగ్ యొక్క ముఖ్యమైన ఏఐ- సంబంధిత ప్రకటనలను అనుసరించింది. జనవరిలో, శామ్ఏఎసంగ్ గాలక్సీ ఎస్24 సిరీస్తో తన స్మార్ట్ఫోన్ల కోసం గాలక్సీ ఏఐని పరిచయం చేసింది మరియు ఇటీవలే, ఇది తన గృఎహోపకరణాల కోసం బెస్పోక్ ఏఐని ఆవిష్కరించింది.

శామ్ఏఎసంగ్ భారతదేశంలో తన కొత్త లైనప్ ఏఐ టివిలను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వినియోగదారుల కోసం ముందస్తు ఆర్డర్లను ప్రారంభించింది. వినియోగదారులు సాంసంగ్ . కామ్ మరియు శామ్ఏఎసంగ్ షాప్ యాప్లో రూ 5000 చెల్లించి శామ్ఏఎసంగ్ కొత్త ఏఐ టివిలను ప్రీ-ఆర్డర్ చేయవచ్చు. శామ్ఏఎసంగ్ యొక్క కొత్త ఏఐఆధారిత టీవీలను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్లు వారి కొనుగోలుపై ముందస్తు యాక్సెస్ ప్రత్యేక ఆఫర్లకు అర్హత పొందుతారు.

## రష్మిక మందన్నతో సువర్ణ అవకాశం

# టాటా టీ చక్ర గోల్డ్ టీ గ్రాండ్ ఫైనల్



హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద టీ బ్రాండ్, టాటా టీ చక్ర గోల్డ్, ప్రతి సిప్లోనూ దాని మహోన్నత రుచిని వేడుక జరుపుకుంటుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలో గత 90 రోజులుగా ఎంతో ఆసక్తిగా నిర్వహిస్తున్న సువర్ణ అవకాశం పోటీని ఈ రోజు బ్రాండ్ అంబాసిడర్ ర్ష్మిక మందన్న సమక్షంలో ముగించింది. ఈ సువర్ణ అవకాశం కార్యక్రమం , ఇంగ్లీషులో గోల్డెన్ ఆపర్చునిటీ గా అనువదించే ఈ పోటీ , కేవలం టీ వేడుక మాత్రమే కాదు; ఇది అద్వితీయమైన క్షణాలు, ఆహ్లాదకరమైన రుచులు మరియు ఊహించని రివార్డ యొక్క సంపూర్ణ సమ్మేళనంగా ఆనందాన్ని అందిస్తుంది. వినియోగదారులు టాటా టీ చక్ర గోల్డ్ యొక్క ఏదైనా ఆఫర్ ప్యాక్ని కొనుగోలు చేయడం ద్వారా మరియు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ప్యాక్లో ఉన్న ప్రత్యేకమైన కోడ్ను చెప్పటం లేదా ప్యాక్లోని కోడ్ను స్కాన్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చు, ఇది సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. సువర్ణ అవకాశం పోటీ యొక్క ముగింపు లో భాగంగా 25 మంది ఉత్సాహభరితమైన విజేతలను ఒకచోట చేర్చింది, వారు అతిథులతో కలిసి, చక్కటి నటన, అందం గురించి తరచుగా గుర్తుచేసుకునే నటిని కలుసుకున్నారు. టాటా టీ చక్ర గోల్డ్ నిర్వహించిన ఈ కార్యక్రమం, విజేతలకు ర్ష్మిక మందన్నను వ్యక్తిగతంగా కలుసుకునే చిరస్మరణీయమైన అవకాశాన్ని అందించింది, వారి విశేషమైన అనుభవానికి అదనపు గ్లామర్ను జోడించింది. ర్ష్మికతో నిర్వహించిన ఆకర్షణీయమైన మీట్ మరియు గ్రీట్ సెషన్తో పాటు, టాటా టీ చక్ర గోల్డ్ 500 మంది అదృాఎష్టవంతులైన విజేతలకు అద్భుతమైన బంగారు నాణెములను కూడా అందించింది. ఈ చిరస్మరణీయ కార్యక్రమం లో అత్యంత కీలకంగా టాటా టీ చక్ర గోల్డ్ స్ఫూర్తి ఉంది, ఇది ర్ష్మిక మందన్నతో మీట్ అండ్ గ్రీట్ సెషన్ను సాధ్యం చేయడంలో కీలకంగా పనిచేసింది. వివేకవంతులైన టీ ప్రేమికులకు ఎంపిక చేసుకునే పానీయంగా, టాటా టీ చక్ర గోల్డ్ ఈ సమావేశానికి ఆత్మీయత మరియు సంబంధం ను జోడించింది. టీ కప్పుల ద్వారా నిజమైన సంభాషణలను మరియు ప్రతిష్టాత్మకమైన క్షణాలను ప్రోత్సహిస్తుంది.- ప్యాకేజ్డ్ బెవరేజెస్, ఇండియా సౌత్ ఏషియా, టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స ప్రెసిడెంట్ వు నీత్ దాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబిస్తూ,, వినియోగదారుల అభివృాఎద్ధి చెందుతున్న అవసరాలను ఆవిష్కరణల ద్వారా తీర్చటం కోసం నిరంతరంగా టాటా టీ చక్ర గోల్డ్ ప్రయత్నిస్తోంది. ఈరోజు మాతో ర్ష్మిక మందన్న చేరడం చాలా ఆనందంగా ఉంది.

సాధారణ ప్రారంభం నుండి వినోద పరిశ్రమలో సుప్రసిద్ధ నటిగా మారడం వరకు ర్ష్మిక ప్రయాణం, టాటా టీ చక్ర గోల్డ్ యొక్క మూర్తీభవించిన పట్టుదల, ప్రామాణికత మరియు నాణ్యత యొక్క విలువలను సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది. సువర్ణ అవకాశం కార్యక్రమం కోసం ర్ష్మికతో కలిసి పని చేయడం వినియోగదారులతో మా బ్రాండ్ అనుబంధాన్ని పెంపొందించింది. ఈ భాగస్వామ్యం వినియోగదారులతో మా అనుబంధాన్ని మరింతగా పెంచుతుందని, సంతృాఎప్తికరమైన జీవితానికి దారితీసే ఎంపికలను చేయడానికి వారిని ప్రేరేపిస్తుందని, మరీ ముఖ్యంగా ర్ష్మిక మరియు మా సువర్ణ అవకాశం పోటీ విజేతలు చేసిన విధంగానే చేస్తుందని మేము నమ్ముతున్నాము అని అన్నారు. టాటా టీ చక్ర గోల్డ్ బ్రాండ్ అంబాసిడర్ ర్ష్మిక మందన్న ఈ భాగస్వామ్యం గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నేను పెద్ద టీ ఫ్యాన్ని. టాటా టీ చక్ర గోల్డ్ని ఆస్వాదించే వరకు నా రోజు ప్రారంభం కాలేదనే భావిస్తాను. నా అభిమానులతో కలిసి ఓ కప్పు టి పంచుకోవడం కంటే సంతోషకరమైనది ఏముంటుంది. టాటా టీ చక్ర గోల్డ్ ద్వారా ఉదహరించిన విలువలకు అద్దం పట్టే సువర్ణ అవకాశం పోటీలో అద్భుతమైన విజేతల మాదిరిగానే, ప్రామాణికత, కృాఎషి మరియు శ్రేష్ఠతను సాధించాలనే తపన విజయానికి మార్గంగా దోహదపడుతుందని నేను నమ్ముతున్నాను.

ఈ రోజు నా అభిమానులను కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. వారి ఉత్సాహం మరియు అచంచలమైన మద్దతు తనకు తానుగా ఉండవలసిన ప్రాముఖ్యతను వునరుద్ఘాటిస్తుంది. ఈ చిరస్మరణీయ అనుభవాన్ని సాధ్యం చేసినందుకు టాటా టీ చక్రా గోల్డ్కి నా హృాఎదయపూర్వక ధన్యవాదాలు. నేను ఎంచుకున్న అవకాశాలే నా విజయానికి తోడ్పడ్డాయి , అవి మీ ప్రయాణంలో కూడా మీకు స్ఫూర్తినిస్తాయి మరియు మార్గనిర్దేశం చేస్తాయని నేను ఆశిస్తున్నాను... అని అన్నారు.



## దుబాయ్‌లో మరపురాని అనుభవాలతో ఈద్

రంజాన్ ముగింపును సూచించే పండుగ, ఈద్ అల్-ఫితర్. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు సంతోషకరమైన వేడుక. దుబాయ్లో, ఈ పండుగను , సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేసి నిజంగా మరవురాని అనుభూతిని సృాఎష్టించే రీతిలో జరువుకోవచ్చు. గ్లోబల్ ఫ్లేవర్లను ఆస్వాదించడం నుండి ఆశ్చర్యపరిచే నిర్మాణ అద్భుతాలను వీక్షించటం వరకు, దుబాయ్లో ఈద్ వేడుకలను నిజంగా ప్రత్యేకంగా చేయడానికి అనేక అంశాలు ఉన్నాయి. ఫ్యూజన్ రుచులు వునర్నిర్వచించే రీతిలో డిస్ట్రిక్ట్లో వంటల అద్భుతాలను ఆస్వాదించండి. జుమేరా యొక్క వాస్ట్ 51, ఈద్ వేడుకల యొక్క నిజమైన సారాన్ని ఆస్వాదించడానికి అత్యుత్తమ గమ్యస్థానంగా మారుతుంది. అలాగే కేఫ్ బటీల్లోని సాంప్రదాయ బక్లావా యొక్క అద్భుతమైన రుచులకు ఆస్వాదించండి ఇక సాంప్రదాయ ఆచారాలు ఆధునిక లగ్జరీని కలిసే అంజన స్పాలో వునరుజ్జీవింపజేసే హమామ్ అనుభవంతో మిమ్మల్ని మీరు వునరుత్తేజ పరుచుకోవచ్చు. రివర్ల్యాండ్ దుబాయ్లోని ఇండోర్ అడ్వెంచర్ ప్లేవరల్డ్ అయిన నియాన్ గెలాక్సీలో ఉత్సవాలు కొనసాగనివ్వండి. నింజా కోర్సులు మరియు అంతరిక్ష నేపథ్య సాహసాలతో సహా పిల్లలు మరియు యుక్తవయస్కుల కోసం థ్రిల్లింగ్ కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు . అలాగే ఫెస్టివల్ వీల్ వద్ద మిరుమిట్లు గొలిపే బాణాసంచా ప్రదర్శనతో మీ ఈద్ వేడుకలను ముగించండి. దుబాయ్లో ఈద్ అల్-ఫితర్ ఆనందకరమైన ముగింపును సూచిస్తూ, చేసే ఈ ప్రదర్శన మరింత ఆకర్షణీయంగా ఉంటుంది

## పేదరికాన్ని అంతం చేసేలా అంతర్జాతీయ పరిశోధన సహకారం



భారతదేశం మరియు న్యూజిలాండ్ వునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకోవ డానికి మరియు శక్తి పేదరికాన్ని అంతం చేయడంలో సహకార శక్తి సహాయపడ ుతంుది. కాంటర్బరీ విశ్వ విద్యాలయ పరిశోధకుల న్యూజిలాండ్ ప్రతినిధి బృాఎందం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటి-ఢిల్లీ)ని ఇటీవల సందర్శించిన సందర్భంగా గ్రీన్ హైడ్రోజన్పై దృాఎష్టి సారించిన వరాప్ల శ్రేణిలో వునరుత్పాదక ఇంధన పరిశోధన అభివృాఎద్ధి మరియు భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం గురించి అన్వేషించారు. ఐఐటి-ఢిల్లీ డీన్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రొఫెసర్ నరేష్ భట్నాగర్ మాట్లాడుతూ, వునరుత్పాదక ఇంధన పరిష్కారాలను అభివృాఎద్ధి చేయడానికి అంతర్జాతీయ నిబద్ధతకు ఉత్సాహవంతులైన మరియు ప్రతిభావంతులైన అంతర్జాతీయ భాగస్వాములు అవసరమని చెప్పారు.

అంతర్జాతీయ భాగస్వాములుగా కలిసిపోవడానికి మేము సినర్జీలు మరియు మార్గాలను కనుగొంటే, మొత్తం భాగాల కంటే ఎక్కువగా ఉంటుంది. మా అంతర్జాతీయ సహకారాలలో మేము దీనిని చూస్తాము - పేపర్లు ఎక్కువగా ఉదహరించబడ్డాయి, దృాఎక్కోణాలు భిన్నంగా ఉంటాయి మరియు క్యాంపస్ మరియు పరిశోధన యొక్క చైతన్యం పెరుగుతుంది. ఇటీవల ప్రచురించిన ఐఐటి-ఢిల్లీ పరిశోధన, 'అందరికీ న్యాయమైన మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం మిషన్ ఎనర్జీ యాక్సెస్', 2030 నాటికి ఇంధన పేదరికాన్ని అంతం చేయాలనే ప్రపంచ లక్ష్యానికి మద్దతు ఇస్తుంది.

ఇంధన పేదరికాన్ని అంతం చేయడంలో ప్రపంచ నిబద్ధతకు ఇది ద్రోహం అని రచయితలు పేర్కొన్నారు. చాలా మంది ప్రపంచ పౌరులు నమ్మదగిన శక్తిని పొందలేకపోతున్నారు. భారతదేశం 2047 నాటికి ఇంధన స్వతంత్రంగా ఉండాలనే ప్రభుత్వ నిబద్ధతతో సహా ఆకాంక్షాత్మక వాతావరణ లక్ష్యాలకు కట్టుబడి ఉంది. వునరుత్పాదక శక్తి మరియు గ్రీన్ హైడ్రోజన్ ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

## 300 శాఖలకు విస్తరించిన పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్

దేశంలోని ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్, భారతదేశం అంతటా 300 శాఖలకు తన పంపిణీ నెట్వర్కు విజయవంతంగా విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక వృాఎద్ధి వినియోగదారులకు అందుబాటులో ఉండే మరియు వైవిధ్యమైన హౌసింగ్ ఫైనాన్స్ సొల్యూషన్లను అందించే దిశగా దాని ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. దేశంలోని 150+ ప్రత్యేక నగరాల్లో విస్తరించి ఉన్న పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్ ఇప్పుడు మిలియన్ల కొద్దీ వ్యక్తుల ఇంటి యాజమాన్యం కలలను నెరవేర్చగలదు మరియు దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది. ఈ ఆర్థిక ఏడాదిలో గత 4 నెలల్లోనే 100 శాఖలను జోడించింది, మొత్తం సంఖ్యను 300కి తీసుకువెళ్లింది. ఇది ప్రైమ్ హోమ్ లోన్ కస్టమర్లకు సేవలందించడానికి అంకితమైన 90 శాఖల ద్వారా మరియు అవసరాలను తీర్చడానికి 160 బ్రాంచ్ల యొక్క బలమైన నెట్వర్క్ ద్వారా అనుకూల ఆర్థిక పరిష్కారాలను అందిస్తుంది. దాని సరసమైన గృాఎహాల విభాగం రోష్ని. అంతేకాకుండా, ఎంపిక చేసిన భౌగోళిక ప్రాంతాలలో 50 శాఖల ద్వారా అధిక-దిగుబడిని ఇచ్చే కస్టమర్ విభాగంలో అవకాశాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ కొత్త కేటగిరీ 'ఎమర్జింగ్ మార్కెట్స్'గా కూడా విభిన్నంగా మారింది. ఈ విషయంపై పిఎన్బి హౌసింగ్ ఫైనాన్స్, ఎండి సిఈఓ. గిరీష్ కౌస్గి మాట్లాడుతూ, వ్యక్తులు సొంత ఇంటిని కలిగి ఉండాలనే ప్రతిష్టాత్మకమైన ఆకాంక్షను గుర్తించే సంస్థగా, మేము మా ఓమ్ని-ఛానల్ ఉనికిని బలోపేతం చేయడానికి మరియు మా పంపిణీ పాదముద్రను విస్తరించేందుకు వ్యూహాత్మకంగా ఎంచుకున్నాము. మా వినియోగదారులకు ఆర్థిక పరిష్కారాలు. ఇంకా, మా విస్తృాఎత నెట్వర్క్ 300 బ్రాంచ్లు విభిన్న వినియోగదారుల విభాగాలలో మార్కెట్ అవకాశాలను ఉపయోగించుకోవడానికి మరియు సంస్థకు లాభదాయకతను పెంచడానికి మమ్మల్ని అనుమతిస్తుంది. మేము ఈ ప్రయాణంలో ముందుకు సాగడానికి మరియు వృాఎద్ధి యొక్క తదుపరి దశకు దూసుకెళ్లడానికి సంతోషిస్తున్నామన్నారు.

## అదానీ టోటల్ ఎనర్జీస్‌తో

# ఎంజి మోటార్ ఇండియా ఒప్పందం




అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ (ఎటిజిఎల్) యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ మరియు విభిన్నమైన అదానీ పోర్ట్ఫోలియోలో భాగమైన అదానీ టోటల్ ఎనర్జీస్ ఇ-మొబిలిటీ లిమిటెడ్ (ఎటిఇఎల్), ఎంజి మోటార్ ఇండియాతో అవగాహన ఒప్పందం (ఎంఓయు) పై సంతకం చేసింది. భారతదేశంలో ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయండి. దేశవ్యాప్తంగా యొక్క ఈవీ కస్టమర్లకు ఎలక్ట్రిక్ వెహికల్ మరియు విలువ-ఆధారిత సేవల కోసం ఛార్జింగ్ సొల్యూషన్లను అభివృాఎద్ధి చేయడానికి ఉమ్మడి సహకారం మరియు బలమైన మరియు సమర్థవంతమైన ఛార్జింగ్ అవస్థాపనను నిర్మించడంలో సహాయం చేయడం ద్వారా భారతదేశం యొక్క వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న ఈవీ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. అదానీ టోటల్ ఎనర్జీస్ ఇ-మొబిలిటీ లిమిటెడ్ (ఎటిఇఎల్) ఛార్జింగ్ నెట్వర్కు పెంచడానికి మరియు కస్టమర్ యాక్సెసిబిలిటీని పెంచడానికి రాబోయే ఎంజీ డీలర్షిప్లలో సిసి2 60 కిలోవాట్స్ ఛార్జర్లను ఏర్పాటు చేస్తుంది. భాగస్వామ్యం సరఫరా, ఇన్స్టాలేషన్, కమీషనింగ్, ఆపరేషన్స్ మరియు ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్వహణతో కూడిన సమగ్ర పరిష్కారాన్ని కూడా అందిస్తుంది. అదనంగా, ప్రత్యేకమైన మొబైల్ అప్లికేషన్ ద్వారా డిస్కవరీ, యూజర్ ప్రామాణీకరణ, ఛార్జింగ్ మరియు బిల్లింగ్ సెటిల్మెంట్ను కవర్ చేయడం, అతుకులు లేని కస్టమర్ అనుభవాన్ని సులభతరం చేయడానికి డిజిటల్ ప్లాట్ఫారమ్ ప్రారంభించబడుతుంది. ఈ సందర్భంగా ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్, గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, ఎంజీ కార్బన్ న్యూట్రాలిటీ, సస్టైనబిలిటీ మరియు గ్రీన్ మొబిలిటీకి కట్టుబడి ఉంది.

అదానీ టోటల్ఎనర్జీస్ ఇ-మొబిలిటీ లిమిటెడ్తో కలిసి కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నా ము, ఇది భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ఉత్ప్రేరకపరుస్తుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం స్థిరమైన చలనశీలతకు మా నిబద్ధతను మరియు బలమైన ఛార్జింగ్ అవస్థాపనను నిర్మించడం ద్వారా ఈవీ ల్యాండ్స్కేప్లో విప్లవాత్మక మార్పులు చేయాలనే మా దృాఎష్టిని ప్రతిబింబిస్తుంది. మిళిత సినర్జీలు ఎలక్ట్రిక్ మొబిలిటీని స్వీకరించడానికి భారతీయ వినియోగదారులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి, అని అన్నారు. ఎటిజిఎల్ యొక్క ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిఇఓ, సురేష్ పి మంగళాని మాట్లాడుతూ, ప్రపంచం మరింత స్థిరమైన మరియు స్వచ్ఛమైన ఇంధన వనరులను స్వీకరిస్తోంది మరియు ఈ పరివర్తనలో ఎలక్ట్రిక్ వాహనాలు ముందంజలో ఉన్నాయి.

ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను అభివృాఎద్ధి చేయడానికి ఎంజి మోటార్ ఇండియాతో అదానీ టోటల్ ఎనర్జీస్ ఈ-మొబిలిటీ లిమిటెడ్ యొక్క టై-అప్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది మరియు భారతదేశ శక్తి పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రయత్నం కర్బన ఉద్గారాలను తగ్గించడానికి మరియు పరిశుభ్రమైన మరియు పచ్చటి వాతావరణాన్ని ప్రోత్సహించడానికి దోహదం చేస్తుంది, అని అన్నారు.

## ఐక్యూ నాలుగు వార్షికోత్సవం ఆఫర్లు

భారతదేశంలో తన నాలుగు సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా, హై-పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన ఫ్లాగ్షిప్, నియో మరియు జెడ్ సిరీస్ ఉత్పత్తుల పై ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 14 వరకు అద్భుతమైన ఆఫర్లు - డిస్కౌంట్లను ప్రకటించింది.

పవర్ ప్యాక్డ్ ఐక్యూ 11 కొనుగోలుపై వినియోగదారులు రూ. 25,000 వరకు గొప్ప ఆదాను పొందవచ్చు. ఐక్యూ ఓఓ 12 రెడ్ వేరియంట్ , ఐక్యూ ఓఓ9, ఐక్యూ ఓఓ నియో 9 ప్రో, ఐక్యూ ఓఓ జెడ్ 7 ప్రో తో సహా ఐక్యూ స్మార్ట్ ఫోన్ శ్రేణిపై ప్రత్యేక ఆఫర్లను పొందండి మరియు ఐక్యూ ఇ-స్టోర్ మరియు అమెజాన్లో పొందవచ్చు. వైబ్రెంట్ డిజైన్ మరియు ఫ్లాగ్ షిప్-లెవల్ కెమెరాలను మిళితం చేసిన ఐక్యూ స్మార్ట్ ఫోన్లు దాని టెక్-సావీ వినియోగదారులకు పరిశ్రమ లీడింగ్ అనుభవంతో పవర్-ప్యాక్డ్ పనితీరును అందిస్తాయి.




Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిల నుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **18.04.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 19.04.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం, డీ. నెం: 7-30, పద్మావతిపురం, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఆఫీస్ పక్కన, తిరుచానూర్ రోడ్, తిరుపతి-517501, చిత్తూరు (జిల్లా)-ఆంధ్ర ప్రదేశ్, ఫోన్: 0877-2240014 (చిత్తూరు జిల్లా) (1646)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- B . కొత్తకోట (AP)(2144)- MHL- 2536, 2670, 2694, 2736, 2768, 3055, MLM- 367, MSL- 36063, 36245, 37215, B . కొత్తకోట - రంగసముద్రం రోడ్(5075)- MAL- 2316, 2424, MLM- 255, MSL- 4702, చంద్రగిరి - (AP)(3557)- MAL- 2676, MSL- 7299, చిత్తూరు -గ్రీమ్స్ పేట్(1840)- MSL- 42677, 42932, చిత్తూరు(0543)- MSL- 71550, 72536, కుప్పం(AP)(1578)- MAL- 18157, మదనపల్లి(1065)- MSL- 43476, నగరి (AP)(1922)- MLM- 80, నందలూరు - (AP)(5262)- MHL- 121, పలమనేరు(1116)- MSL- 50698, 52731, శ్రీ ఖలస్తి(AP)(1848)- MHL- 630, 631, 652, 653, MLM- 127, శ్రీఖలహస్తి - పనగల్(3420)- MSL- 8731, 8840, 8855, తిరుపతి -ఎయిర్ బైపాస్ రోడ్డు(2070)- MSL- 15726, తిరుపతి1(0717)- MHL- 1258, తిరుపతి - బైరాగి పట్టెడ (4387)- MHL- 2377, MSL- 17222, తిరుపతి - కొర్లగుంట(3192)- MHL- 1585, తిరుపతి - K T దారి(4805)- MHL- 1286, 1287, తిరుపతి - కర్నాంటరి రోడ్(4695)- MSL- 5713,

**2వ వేలం తేదీ : 20.04.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 4/487, నాగరాజు పేట, కోటిరెడ్డి వీధి, పాత బస్ స్టాండ్, కడప - కోటిరెడ్డి వీధి, కడప, -516001 (కడప జిల్లా) (3568)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- గాలివీడు - (AP)(4846)- MSL- 5155, 5404, కడప - కోటిరెడ్డి స్ట్రీట్(3568)- MHL- 1486, కడప (AP)(1572)- MHL- 2864, 3245, MSL- 27548, ముద్దనూరు(AP)(1835)- MSL- 22725, ఓబులవారిపల్లి - (AP)(5069)- MSL- 2320, పోరుమామిళ్ల - (AP)(3188)- MHL- 2272, MSL- 11814, ప్రొద్దుటూరు(AP)(1698)- MAL- 11328, MHL- 3184, 3187, 3310, రాజంపేట (AP)(1663)- MSL- 14601, T. సుండుపల్లి - (AP)(3532)- MBL- 3789,

గమనిక:- వేలం వేసే తేదీ (18.04.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

Place : తిరుపతి
Date : 09.04.2024

# కాంగ్రెస్‌లోకి గొట్టిముక్కల పద్మారావు

● గొట్టిముక్కల పద్మారావును కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ● ఆహ్వానానికి సానుకూలమన్న గొట్టిముక్కల పద్మారావు ● తిరిగి సొంతగూటికి గొట్టిముక్కల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:సీనియర్ నాయకుడు గొట్టిముక్కల పద్మారావు ను మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం గొట్టిముక్కల పద్మారావు నివాసానికి వచ్చి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇరువురు నేతలు చర్చలు జరిపారు. 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన గొట్టిముక్కల పద్మారావు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆశించి బంగపడ్డారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు గొట్టిముక్కల పద్మారావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాలని సూచనతో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి భర్త ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చర్చలు జరిపారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని సమాచారం. ఈ సందర్భంగా గొట్టుముక్కల పద్మారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతగానో అభివృాఎద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 14 సీట్లు గెలుపొందడం ఖాయమని గొట్టిముక్కల పద్మారావు ధీమా వ్యక్తం చేశారు. గొట్టిముక్కల పద్మారావు నివాసంలో కాంగ్రెస్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, మేకల మైఖేల్, రాంబాబు, జగన్, శివ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలో ఈశాన్యం నిర్లక్ష్యం

● గత ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజలకు సవతి తల్లిలా వ్యవహరించాయి ● కానీ ఇప్పుడు ఊపిరులూది అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నవి ● దాదాపు 70 సార్లు ఈశాన్య ప్రాంతాలను సందర్శించి భరోసా ఇచ్చా
● యువశక్తి, వారి ప్రతిభ, వారి నైపుణ్యం, వారి శక్తిపై నాకు నమ్మకం
● అస్సాం ట్రిబ్యూన్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల వెల్లడి
● మా హయాంలో తిరుగుబాటుదారుల సంఖ్య తగ్గింది



స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఈశాన్య ప్రాంతం ఇప్పుడు అభివృాఎద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు వివక్షకు గురై పాడుబడిన ప్రాంతంగా ఉన్న ఈశాన్య ప్రాంతం విస్తారమైన ప్రాంతంగా మారిందని ప్రధాని మోదీ వివరించారు. ప్రధాని మోదీ అస్సాం ట్రిబ్యాన్కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల గురించి మాట్లాడారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఈశాన్య ప్రాంతం ఇప్పుడు అభివృాఎద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు వివక్షకు గురై పాడుబడిన ప్రాంతంగా ఉన్న ఈశాన్య ప్రాంతం విస్తారమైన ప్రాంతంగా మారిందని ప్రధాని మోదీ వివరించారు. ప్రధాని మోదీ అస్సాం ట్రిబ్యాన్కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల గురించి మాట్లాడారు. ఈశాన్య రాష్ట్ర సమగ్ర అభివృాఎద్ధికి అన్ని రంగాలలో ఈ ప్రాంత యువకుల ప్రతిభపై తనకు పూర్తి విశ్వాసం ఉందని మోదీ వునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈశాన్య ప్రాంతంలో వివక్ష నెలకొందని.. తాము అధికారం చేపట్టిన నాటినుంచి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మణివూర్ విధ్వంసం గురించి కూడా మాట్లాడారు.

సంవత్సరాలుగా ఈశాన్య ప్రాంతాలను సందర్శిస్తున్నందున, ఆ ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల గురించి మీకు బాగా తెలుసునని మేము భావిస్తున్నాము. మీరు భారత ప్రధానిగా పదేళ్ల పదవీకాలంలో ఏ సమస్యలను పరిష్కరించగలిగారు? అన్న ప్రశ్నకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బదులిస్తూ.. స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలపాటు ఈశాన్య రాష్ట్రాలు అట్టడుగున ఉండేవంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య ప్రాంత ప్రజలకు సవతి తల్లిలా వ్యవహరించాయి. ఎందుకంటే వారికి ఈ ప్రాంతంలో సంభావ్య ఎన్నికల లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. వారికి, ఈశాన్య చాలా దూరం.. దాని అభివృాఎద్ధికి కృాఎషి చేయడం కూడా కష్టంగా భావించాయన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, ఈశాన్య రాష్ట్రాల స్థితిని మార్చాలనేది తన దృాఎఢ నిబద్ధత.. ఒంటరితనం, అజ్ఞానం, విధానాన్ని ఏకీకరణ విధానంతో భర్తీ చేసామంటూ తెలిపారు. గత 10 సంవత్సరాలలో ఈశాన్య ప్రాంతాల ఒంటరితనాన్ని ఎలా అంతం చేసామో.. తూర్పున భారతదేశం గేట్వేగా ఎలా అభివృాఎద్ధి చేశామో గమనించవచ్చు.. అంటూ తెలిపారు. తాను దాదావు 70 సార్లు ఈశాన్య ప్రాంతాలను సందర్శించానని.. ఇది బహుశా తనకు ముందు ఉన్న ప్రధానమంత్రులందరూ చేసిన మొత్తం సందర్శనల కంటే ఎక్కువ అన్నారు. 2015 నుంచి కేంద్ర మంత్రులు 680 కంటే ఎక్కువ సార్లు ఉత్తర తూర్పు ప్రాంతాలను సందర్శించారన్నారు.

ప్రజల ఇంటి వద్దకే పాలనను తీసుకెళ్లడం ద్వారా ఈశాన్య ప్రాంతం చాలా దూరంలో ఉందన్న అభిప్రాయాన్ని మార్చుకున్నామన్నారు.. ఆజ్ ఈశాన్య నా ఢిల్లీ సే దూర్ హై.. ఔర్ నా దిల్ సే దూర్ హై! అంటూ మోదీ వివరించారు. గత ఐదేళ్లలో, ఈ ప్రాంత అభివృాఎద్ధికి తాము చేసిన పెట్టుబడులు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదా మరే ఇతర ప్రభుత్వాలు కేటాయించిన నిధుల కంటే దాదావు నాలుగు రెట్లు ఎక్కువ.. అన్నారు. గత దశాబ్దంలో జరిగిన మౌలిక సదుపాయాల అభివృాఎద్ధి ఈ ప్రాంతాన్ని మునుపెన్నడూ లేని విధంగా దేశంలోని ఇతర ప్రాంతాలతో, ప్రపంచంతో అనుసంధానించిందన్నారు. ప్రజల జీవితాలను సులభతరం చేసిన బోగీబీల్ వంతెన, భూపేన్ హజారికా సేతు వంటి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న క్లిష్టమైన కనెక్టివిటీ ప్రాజెక్టను తాము నెరవేర్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇటీవల, 13,000 అడుగుల ఎత్తులో నిర్మించిన సెల టన్నెల్ను ప్రారంభించే అవకాశం తనకు లభించిందన్నారు.

ఈశాన్య యువశక్తి, వారి ప్రతిభ, వారి నైవుణ్యం, వారి శక్తిపై నాకు నమ్మకం ఉందని మోదీ వివరించారు. విద్య, క్రీడలు, వ్యవస్థాపకత, అనేక ఇతర రంగాలలో వారికి తలుపులు తెరిచామన్నారు. 2014 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు రూ.14,000 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. దేశంలోనే తొలి క్రీడా విశ్వవిద్యాలయం మణివూర్లో ప్రారంభమైందన్నారు. మేము 8 రాష్ట్రాలలో 200 కంటే ఎక్కువ ఖేలో ఇండియా కేంద్రాలను నిర్మిస్తున్నామని.. గత దశాబ్దంలో ఈ ప్రాంతం నుండి 4,000 కంటే ఎక్కువ స్టార్టప్లు ఉద్భవించాయన్నారు. పండ్ల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయం, మిషన్ ఆయిల్ పామ్ వంటి వాటిని తీసుకురావడంతో ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృాఎద్ధి చెందుతోందన్నారు. ఇలా నేడు, ఈశాన్య ప్రాంతం అన్ని రంగాలలో ముందు ఉందని తెలిపారు.

తిరుగుబాట్లు, చొరబాట్లు.. సంస్థాగత నిర్లక్ష్యానికి సంబంధించిన సుదీర్ఘ చరిత్ర ఉందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. తిరుగుబాటు దారులను దృాఎఢంగా ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నామని .. అయితే అదే సమయంలో, సామాన్య ప్రజలు చాలా శ్రద్ధతో.. కరుణతో వారికి చేరువయ్యేలా ప్రణాళికలు రచించామన్నారు. ఫలితంగా, తాము తిరుగుబాటును గణనీయంగా నియంత్రించినప్పటికీ, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోగలిగామని.. శాంతిని నిర్ధారించగలిగామని తెలిపారు. గత పదేళ్లలో మొత్తం 11 శాంతి ఒప్పందాలు కుదిరాయంటూ మోదీ పేర్కొన్నారు. ఇది గత ఏ ప్రభుత్వ హయాంలో చూడని అపూర్వమైన అభివృాఎద్ధి అన్నారు. 2014 నుండి 9,500 మందికి పైగా తిరుగుబాటుదారులు లొంగిపోయారని.. 2014తో పోలిస్తే, 2023లో తిరుగుబాటు ఘటనలు 71 శాతం తగ్గాయన్నారు.

చైనా ఆక్రమణల గురించి మాట్లాడుతూ.. అరుణాచల్ ప్రదేశ్లోని కొన్ని భాగాలను చైనా సంవత్సరాలుగా తమ భూభాగాలుగా పేర్కొంటున్న విషయంపై మాట్లాడుతూ.. అరుణాచల్ ప్రదేశ్ భారతదేశం అంతర్భాగంగా ఉంది.. ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు అభివృాఎద్ధి పనులు అరుణాచల్, ఈశాన్య ప్రాంతాలకు సూర్యుని తొలి కిరణాలలా చేరుతున్నాయన్నారు.

మణివూర్ ఘటనపై..

మణివూర్లో పరిస్థితి గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సున్నితంగా ఎదుర్కోవడం తమ సమిష్టి బాధ్యత అని నమ్ముతున్నామన్నారు. ఇప్పటికే పార్లమెంటులో దీని గురించి మాట్లాడానని.. ఘర్షణను పరిష్కరించడానికి పరిపాలనా యంత్రాంగాన్ని మోహరించామన్నారు. శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృాఎషిచేస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం సకాలంలో జోక్యం చేసుకోవడం, మణివూర్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా రాష్ట్ర పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించిందన్నారు. వివాదం తారాస్థాయికి చేరుకున్న సమయంలో హోంమంత్రి అమిత్ షా మణివూర్లో ఉండి, వివాదాన్ని పరిష్కరించడంలో సహాయపడటానికి సమావేశాలు నిర్వహించారన్నారు. ప్రస్తుతం సహాయ, వునరావాస ప్రక్రియ కొనసాగుతోందని మోదీ తెలిపారు.

మయన్మార్ నుంచి చొరబాట్లపై

మిజోరంలో మయన్మార్ నుంచి చొరబాట్లపై మోదీ మాట్లాడుతూ.. మయన్మార్లోని అంతర్గత పరిణామాల కారణంగా భారతదేశంలోకి మయన్మార్ జాతీయుల ప్రవాహం ఎక్కువగా ఉందన్నారు. ఇది నేరుగా భారతదేశంపై, ముఖ్యంగా మన ఈశాన్య రాష్ట్రాలపై ప్రభావం చూవుతుందన్నారు. కాబట్టి మేము ఈ సమస్యను మయన్మార్ అధికారులతో లేవనెత్తామని.. చొరబాట్లను నిరోధించడానికి, మన సరిహద్దులను సురక్షితంగా ఉంచడానికి, ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు.

## ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో వేస్తారు?

● యూట్యూబ్‌లో విమర్శలు చేస్తే అరెస్టులా?
● తమిళనాడు ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం



డిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పై విమర్శలు చేశాడన్న ఆరోపణలతో అరెస్టైన ఓ యూట్యూబర్కు సుప్రీంకోర్టు బెయిల్ను వునరుద్ధరించింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేసే ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం సరికాదని వ్యాఖ్యానించింది.

సీఎం స్టాలిన్పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తమిళనాడుకు చెందిన యూట్యూబర్ దురై మురుగన్ను 2021 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడికి బెయిల్ మంజూరైంది. అయితే, న్యాయస్థానం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడన్న కారణంతో 2022లో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అతడి బెయిల్ను రద్దు చేసింది. దీంతో మురుగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. మధ్యంతర బెయిల్ లభించింది. అప్పటినుంచి అతడు బయటే ఉన్నాడు. ఈ క్రమంలోనే రెగ్యులర్ బెయిల్ రద్దును సవాల్ చేస్తూ యూట్యూబర్ దాఖలు చేసిన పిటిషన్పై అత్యున్నత న్యాయస్థానం తాజాగా విచారణ జరిపింది. ఈసందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసింది. యూట్యూబ్లో విమర్శలు చేసిన ప్రతిఒక్కరినీ అరెస్టు చేసుకుంటూపోతే.. ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో పెడతారు? అని ప్రశ్నించింది. కోర్టు ఇచ్చిన స్వేచ్ఛను అతడు దుర్వినియోగం చేసినట్లు ఎలాంటి సాక్ష్యాలు లేవని తెలిపింది. అందువల్ల అతడి రెగ్యులర్ బెయిల్ను వునరుద్ధరిస్తూ తీర్పు వెలువరించింది.

## భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించండి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: భవిష్యత్ బాగుండాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... పెండింగ్ పనులను అన్నీ పూర్తి చేస్తామన్నారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో ఉంచుతామని తెలిపారు. దేహాలు ముక్కలు అయినా పర్వాలేదని దేశం కోసం పని చేసింది ఇందిరా గాంధీ కుటుంబమని చెప్పుకొచ్చారు. బీజేపీ మతాల గురించి తప్ప పనుల గురించి చెప్పరని విమర్శించారు. మోదీ వచ్చి ఆదిలాబాద్‌కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. మూతపడ్డ సీసీఐ పరిశ్రమ గురించే మాట్లాడలేదన్నారు. విద్య మీద బట్టల మీద 12 శాతం టాక్సీ వేసిందని.. పేదలను మరింత పేదలను చేసిందని విమర్శించారు. ప్రజలు తల్చుకుంటే ఎవ్వరిని ఎక్కడ కూర్చో బెట్టాలో అక్కడ కూర్చోబెడతారన్నారు. బీజేపీకి జంతువుల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు. సచ్చిన శవాలకు బీజేపీ టాక్సీ వసూల్ చూశారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఓట్లతో పక్కన పెట్టిన వారు ఇప్పుడు బీజేపీని పక్కన పెట్టాలని కోరారు. గ్యారంటిలకే గ్యారంటీ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేది కాళేశ్వరం ప్రాజెక్టు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కాళేశ్వరం ప్రాజెక్టు హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చుతుందన్న కేటీఆర్హైదరాబాద్ ప్రజలను కాపాడేది కాళేశ్వరం ప్రాజెక్టేనని వెల్లడి ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారన్న మాజీ మంత్రి

తెలంగాణ భవిష్యత్తు తరాలకు ఇది పెద్ద వరమనేది వాస్తవమని వ్యాఖ్యానించారు.కాళేశ్వరం ప్రాజెక్టు హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమవారం ఆయన ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు. హైదరాబాద్ ప్రజలను కాపాడేది కాళేశ్వరం ప్రాజెక్టే అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నప్పటికీ తెలంగాణ భవిష్యత్తు తరాలకు ఇది పెద్ద వరమనేది వాస్తవం అన్నారు. ఈ మేరకు 'ది న్యూఇండియన్ ఎక్స్ప్రెస్' పత్రికలో వచ్చిన వార్త క్లిప్పింగ్ను కేటీఆర్ జత చేశారు. మల్లన్న సాగర్ 100 ఎంఎల్డీ నీరు త్వరలో హైదరాబాదీయుల దాహార్తిని తీర్చనుందనేది ఆ వార్త సారాంశం. దీనిని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# హార్డ్ డిస్కులు మూసీలో కలిపేశారు

● ఫోన్ ట్యాపింగ్‌లో కీలకమైన పాత డేటా మాయం
● ప్రభుత్వం మారడంతో 17 కంప్యూటర్లకు సంబంధించిన 42 హార్డ్ డిస్కుల డేటా మూసిలో
● డిసెంబర్ 4న హార్డ్ డిస్కులను ధ్వంసం చేసిన ప్రణీత్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వం మారడంతో 17 కంప్యూటర్లకు సంబంధించిన 42 హార్డ్ డిస్క్ల డేటాను మూసీలో కలిపినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్కు సంబంధించి విలువైన సమాచారం వాటిలో ఉందని చెబుతున్నారు. ఎస్ఐబీ సేకరించిన డేటా మొత్తాన్ని ప్రణీత్ రావు గ్యాంగ్ ధ్వంసం చేసినట్లుగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్ఐబీ డీఎస్పీగా ఉన్న ప్రణీత్ రావు చేసిన పనికి ఉన్నతాధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారట. కొన్నేళ్లుగా ఎస్ఐబీ ఎంతో శ్రమించి సేకరించిన పాత డేటా కూడా మిస్ అయినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రణీత్ రావు డిసెంబర్ 4న 17 కంప్యూటర్లకు చెందిన 42 హార్డ్ డిస్క్లను ధ్వంసం చేశాడు. వీటి నుంచి డేటాను తిరిగి పొందే అవకాశం కూడా లేదని టెక్నికల్ నిపుణులు చెబుతున్నారు. మూసీలో కలిపిన హార్డ్ డిస్క్ శకలాల నుంచి కూడా సమాచారం సేకరించలేమని నిపుణులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, ట్యాపింగ్ కోసం కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సమకూర్చిన టూల్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ల్యాబ్ డైరెక్టర్లుగా పాల్ రవికుమార్, బూసీ, శీవల్లి గోడి ఉన్నారు. వీరు మరో ఆరు సంస్థలకు సీఈవోలుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిని కూడా విచారించే అవకాశముంది. తొలుత ఎస్ఐబీలో ఆధారాల ధ్వంసం కేసులో అరెస్టయిన ప్రణీత్ రావును విచారించారు. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగు చూసింది. ఇదంతా నాటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలోనే జరిగినట్లు విచారణలో ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు.

# తెలంగాణలో ఆర్,బీ ట్యాక్స్

బీజేపీ ఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై బీజేపీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వరరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఆర్‌బీ టాక్స్ నడుస్తోందని ఆరోపించారు. ఆర్ .. అంటే రాహుల్, రేవంత్ రెడ్డి టాక్స్..బీ.. అంటే భట్టి విక్రమార్క టాక్స్ అంటూ ఆయన కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఒకరికి ఒకరు మాట్లాడుకునే ఆర్‌బీ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్నారు. టోల్ గేట్‌లో వసూలు చేసినట్లుగా.. కాంట్రాక్టర్ల నుంచి ట్యాక్స్ వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ నుంచి తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, రైతుబంధు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని మహేశ్వరరెడ్డి అన్నారు.13 వారాల్లో వారానికి వెయ్యి కోట్ల చొప్పున..13 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారన్నారు. మరో రూ. 4 వేల కోట్ల బాండ్ల ద్వారా అప్పులు తెచ్చారన్నారు. అడ్డగోలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు చేస్తుందని మహేశ్వరరెడ్డి విమర్శించారు.

# రైతులను రెచ్చగొడుతున్న కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# మెస్ బిల్లుల బకాయిలు విడుదల చేయాలి

● సంవత్సరం నుండి చెల్లించని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ బిల్లులు
● 2 సంవత్సరాలుగా నిలిపివేసిన హాస్టల్ భవనాల అద్దె బిల్లులు
● వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టితో ఎంపీ ఆర్.కృష్ణయ్య చర్చలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగిసింది. కేటాయించిన బడ్జెటు ల్యాప్స్ అవుతుంది. గత 10నెల హాస్టల్ మెస్ బిల్లులు మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. వెంటనే బడ్జెటు విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపి అనంతరం విలేకర్లతో మాట్లాడరు. గత 10నెలలుగా హాస్టల్స్ మెస్ బిల్లులు చెల్లించక పోవడంతో హాస్టళ్ళకు సప్లయ్ చేసే నిత్యవసర వస్తువులు, కూరగాయలు, నూనెలు, పప్పులు, చికెన్, గుడ్డు ఇతర ఆహార దినిసులు వ్యాపారస్తులు ఆపివేస్తున్నారు. దీనితో హాస్టళ్ళ మూసివేసే పరిస్థితి ఏర్పడింది. కానీ రాష్ట్రంలో 700 బీసీ,1500 / హాస్టళ్ళలలో నివసించే 8లక్షల మంది మెస్ చార్జీల బిల్లులు 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి పాస్ కాలేదు. అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్టళ్ళ బకాయిలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే బడ్జెటు విడుదల చేయాలని కోరారు.కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 10 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా బందు చేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ విద్యార్థులు ఆకలి క్కలు మూసే పరిస్థితి ఏర్పడింది. దాదావు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 2సంత్సరాలుగా అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత 10 నెలలుగా పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవని కృష్ణయ్య మంత్రితో తెలిపారు.

మంత్రి ఆదేశాలు : ఒక సంవత్సరం నుంచి బడ్జెటు విడుదల చేయకపోతే హాస్టళ్ళు ఎలా నడుస్తాయని వెంటనే విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

ఫీజుల బకాయిలు మూడు నెలలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చలలో తెలంగాణ బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్, రాజేందర్, రాజ్ కుమార్, రామ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తెలంగాణ బీసీ విద్యార్థి సేన డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల పిల్లలు గత పది నెలలుగా చెల్లించని కారణంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్, మూతపడే దశకు చేరుకున్నాయని బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.గత 10నెలలుగా మెస్ బిల్లు చెల్లించకపోవడంతో హాస్టల్స్ కి సప్లై చేసే నిత్యవసర వస్తువులు కూరగాయలు, నూనె, గుడ్లు, చికెన్ ఇతర ఆహార దినుసులు వ్యాపారస్తులు నిలిపివేస్తున్నారు. కాలేజ్ హాస్టల్స్ భవనాల అద్దె చెల్లించకపోవడంతో ఓనర్లు హాస్టల్స్ ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు... గత 10 నెలలుగా కరెంట్ బిల్లులు పెండింగ్లో ఉన్నవి పరీక్షా సమయంలో హాస్టల్స్ కు కరెంట్ కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు? పరీక్షలు ఎలా రాస్తారు? దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై ఉంటుందని దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని వేముల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకోని హాస్టల్ బకాయిలు చెల్లించాలని కోరారు

# సీఎం జగన్ ఉగాది శుభాకాంక్షలు

అమరావతి: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు, విజయాలు సిద్ధించాలని సీఎం ఆకాంక్షించారు.

ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని అన్నారు.



కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఏపీలో కొందరు ఐఏఎస్‌లకు పోస్టింగులు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

అమరావతి: ఎన్నికల సంఘం వేటుతో ఇటీవల బదిలీ అయిన ఏపీలోని కొందరు ఐఏఎస్లకు పోస్టింగులు ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసీ ఆదేశాల మేరకు ఎన్నికలతో సంబంధం లేని శాఖలను వారికి కేటాయించారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా లక్ష్మీ షాను నియమించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా రాజాబాబు, తితిదే జేఈవోగా గౌతమి, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్గా అంబేద్కర్, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. సీసీఎల్ఏ కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డికి అదనవు బాధ్యతలు అప్పగించారు.



## చంద్రబాబు పాలనపై

# పీకే ఎందుకు మాట్లాడడం లేదు

**● లీడర్‌కు ... ప్రొవైడర్‌కు తేడా తెలియదా? ● చంద్రబాబు కోసమే ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతున్నారు ● పజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారనే విషయం పీకే గుర్తించాలి ● ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ**

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : చంద్రబాబు పాలనపై పీకే ఎందుకు మాట్లాడడం లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రముఖ ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్(పీకే)పై మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు కోసమే ప్రశాంత్ కిషోర్ ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతున్నాడని, లీడర్ అంటే ప్రజల దృష్టిలో వైఎస్ జగన్ అనే విషయాన్ని గుర్తించాలని పీకేకు మంత్రి బొత్స హితవు పలికారు. విశాఖలో సోమవారం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత్ కిషోర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. లీడర్కు, ప్రొవైడర్కు కూడా పీకేకు తేడా తెలియడం లేదా?. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓ లీడర్, చంద్రబాబు నాయుడు ఓ ప్రొవైడర్. చంద్రబాబు చేసేది మేనేజ్ మెంట్.. బ్రోకరిజం. అందుకే చంద్రబాబు నుంచి ప్యాకేజీ తీసుకుని మరి చంద్రబాబు కోసం పీకే మాట్లాడుతున్నాడన్నారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలతో ఏపీలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ నిర్ణయాలతోనే విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చాం. గత ఐదేళ్లలో సీఎం జగన్ నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో కూడా ముందుంది. జీడీపీలో ఏపీ నాలుగో స్థానంలో వుంది.

నీతి అయోగ్ విశ్లేషణలు, పీఎం అడ్వైజరీ కమిటీ నివేదికల్లోనూ ఏపీ ముందుంది. గతంలో 16, 15 స్థానాల్లో ఉన్న ఏపీ ఇప్పుడు నాలుగైదు స్థానాల్లో నిలుస్తోంది. సీఎం జగన్ తీసుకున్న సంస్కరణలతోనే ఈ అభివృద్ధి అంతా సాధ్యమైంది. పీకే ప్యాకేజీ తీసుకుంటారు. ఇచ్చిన వాళ్లు ఇంద్రుడు, చంద్రుడు అని పొడుగుతారు. ఇప్పటివరకు బీహార్లో ఏం చేశావు? (పీకేను ఉద్దేశించి). ఎందుకు అక్కడి ప్రజలు నిన్ను వెనక్కి పంపించారు. అసలు చంద్రబాబు పాలనపై పీకే ఎందుకు మాట్లాడడం లేదు. పీకే ఏది మాట్లాడితే అది మొదటి పేజీలో వేసి ఎల్లో మీడియా ఆనందపడుతోంది. జనం ఇవ్వేం నమ్మరు. ప్రజల దృష్టిలో లీడర్ అంటేనే జగన్. సీఎం జగన్ అంటే ప్రజలకు ఒక ధైర్యం.

ఆయన ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారనే విషయం పీకే గుర్తించాలని మంత్రి బొత్స కౌంటర్ ఇచ్చారు. ఏ ప్రయోజనాల కోసం ఫిర్యాదు చేశారు? : ఎన్నికల వేళ ఐపీఎస్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఏ ఉద్దేశంతో ఐపీఎస్లపై తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఐపీఎస్లకు రాజకీయాలు అంటగట్టడం సరికాదు. అసలు ఎవరి ప్రయోజనాల కోసం ఈ ఫిర్యాదు చేశారని ప్రతిపక్ష కూటమి మంత్రి బొత్స సత్యనారాయణ నిలదీశారు.

## మీరు అడగండి

# మేము నెరవేరుస్తాం

**● ప్రజా మేనిఫెస్టోలో భాగం కావాలని ప్రజలకు కూటమి పిలుపు
● సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సిద్ధమంటున్న ఎన్డిఏ
● 8341130393 నెంబర్‌కు మెసేజ్‌లు పంపాలని సూచన**



అమరావతి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో టీడీపీ – బీజేపీ – జనసేన కూటమిగా పోటీలో నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి సంయుక్తంగా విడుదల చేయనున్న 'ప్రజా మేనిఫెస్టో'లో ప్రజలను సైతం భాగస్వామ్యం చేసేలా చర్యలు చేపట్టింది. మేనిఫెస్టోలో రూపొందించే ప్రధాన అంశాలపై సలహాలు, సూచనలను స్వీకరించేందుకు కూటమి నేతలు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు 'మీరు అడగండి.. మేము నెరవేరుస్తాం' అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. మేనిఫెస్టోపై సూచనలను 8341130393 నెంబర్ కు టెక్ట్స రూపంలో గానీ, వీడియోల రూపంలో, వాయిస్ మెసేజ్ కానీ, పీడీఎఫ్ లోనైనా పంపించొచ్చని కూటమి నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ఎన్డీయే కూటమి ఎజెండా అని స్పష్టం చేశారు. మరోవైపు, అటు, టీడీపీ – బీజేపీ – జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సత్తెనపల్లిలో ఆయన్ను కలిసిన దివ్యాంగులు తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మ గౌరవానికి ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. టీడీపీ హయాంలో ప్రతి ఏటా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించేలా చేశాం. దివ్యాంగుల కోసం టీడీపీ అమలు చేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తాం.' అని చంద్రబాబు ట్వీట్ లో పేర్కొన్నారు.

## హిందూపురం ఎమ్మెల్యేగా

# బాలకృష్ణ హ్యాట్రిక్ ఖాయమా?

**● ఢీకొట్టేందుకు సిద్ధమంటున్న వైసిపి ● ఎన్టీఆర్ టిడిపి స్థాపించిన నాటి నుంచి ఆ పార్టీదే హవా ● బాలయ్యకు పోటీగా దీపికా రెడ్డిని నిలిపిన వైసిపి ● ఓటమి ఎరుగని నందమూరి వంశాన్ని ఓడిస్తామంటున్న ఫ్యాన్ పార్టీ ● సంక్షేమ పథకాలతోనే గెలుపు జెండాను ఎగరవేస్తామని ప్రతిన**



హిందూపురం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఓటమి అనేదే ఎరుగదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే విజయం మాత్రం ఆ పార్టీ వారిదే అనేలా ఆ నియోజకవర్గ ప్రజలు వారికి పట్టం కడుతూ వస్తున్నారు. ఇంతకు ఆ నియోజకవర్గం ఏది అనుకుంటున్నారా.. ప్రస్తుతం బాలకృష్ణ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న హిందూపురం నియోజకవర్గం. హిందూపురం ఈ పేరు వినగానే టక్కున గుర్తుకు వచ్చేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ఇక్కడ ఓటమి అంటే తెలియదు. అందువల్ల రాను రానూ హిందూపురం కాస్త నందమూరి పురం అన్నట్లుగా మారిపోయింది. పార్టీ ఆవిర్భంలో పి రంగనాయకులు అనే చేనేత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. 1984లో ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయపరంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం కారణంగా ఎన్టీ రామారావును అప్పటి గవర్నర్ రామ్లాల్ పదవి చిత్యున్ని చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధంగా జరిగిందనే విషయాన్ని అప్పటి ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున నిరసించాయి. రాష్ట్ర ప్రజలు కూడా పెద్ద ఎత్తున స్పందించి ఎక్కడికక్కడ ప్రజా ఆందోళనలు నిర్వహించారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత ఇందిరాగాంధీ తన నిర్ణయాన్ని మార్చుకొని తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పునరుద్ధింపజేశారు.

రాజకీయ సంక్షోభంలో హిందూపురం నియోజకవర్గంలో జరిగిన హింస అంతా ఇంతా కాదు. ప్రభుత్వ ఆసుల ధ్వంసం అదేవిధంగా అనేక ఆందోళనలు జరిగాయి. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంత ప్రేమ అభిమానాలు చూపించిన హిందూపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఎన్టీ రామారావు అప్పట్లో స్పష్టం చేశారని పార్టీ సీనియర్ నేతలు చెప్పుకొచ్చారు. అప్పటినుంచి ఎన్టీ రామారావు హిందూపురం నుంచి పోటీ చేస్తూ విజయం సాధిస్తూ వచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ అనంతరం ఆయన కుమారులు నందమూరి హరికృష్ణ, నందమూరి బాలకృష్ణ సైతం హిందూపురం నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ వస్తున్నారు. మధ్యలో రెండు దఫాలుగా సిసి వెంకట రాముడు, అబ్దుల్ గని కూడా హిందూపురం నుంచి తెలుగుదేశం పార్టీ తరవున శాసనసభ్యులుగా గెలుపొందారు. ప్రస్తుతం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 2014 నుంచి హిందూపురం నుంచి పోటీ చేస్తూ నెగ్గుతున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి 2024 లో కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు.

**బాలయ్యకు పోటీగా దీపికా రెడ్డి**

హిందూపురం నియోజకవర్గంలో ప్రస్తుతం వైసీపీ పార్టీ తరవున కురుబ సామాజిక వర్గానికి చెందిన కురువ దీపికా రెడ్డి పోటీ చేస్తున్నారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మరోసారి ఎన్నికల బరిలో నిలిచారు. ఓటమి ఎరుగని నందమూరి వంశానికి, తెలుగుదేశం పార్టీకి హిందూపురం నియోజకవర్గ ప్రజలు మరోసారి పట్టం కడతారా.. లేకపోతే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై హిందూపురం నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగరవేస్తారా అని ఉత్కంఠ నెలకొంది. మే 13న ఏపీ అసెంబ్లీకి, లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# హాట్ టాపిక్‌గా తమిళిసై

**● ఎంపీగా హోరాహోరీ ప్రచారం
● విమర్శనాస్త్రాలు సంధిస్తున్న డిఎంకె**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తెలంగాణ గవర్నర్గా పని చేసిన తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారారు. ఈ లోక్సభ ఎన్నికల్లో ఆమె భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తోండటం దుమారం రేవుతోంది. రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగిన తరువాత మళ్లీ రాజకీయాల్లోకి రావడం వివాదాలకు కేంద్ర బిందువు అయింది. తెలంగాణ గవర్నర్గా అయిదు సంవత్సరాల పాటు పని చేశారు.. తమిళిసై సౌందరరాజన్. వుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గా కూడా సేవలను అందించారు. ఇటీవలే ఈ రెండు పదవులకు రాజీనామా చేశారు. రాజ్ భవన్ నుంచి రాజకీయాల్లోకి వునఃప్రవేశించారు. ఆమె స్వరాష్ట్రం తమిళనాడు. గతంలో తమిళనాడు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ తరవున లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు కూడా. 2009 నాటి సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా చెన్నై నార్త్ లోక్సభ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో కూడా తూత్తుకుడి నుంచి లోక్సభ బరిలో నిలిచారు. పరాజయం పాలయ్యారు. ఆ తరువాతే తెలంగాణ గవర్నర్గా నామినేట్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టారు తమిళిసై సౌందరరాజన్. మరోసారి లోక్సభ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు రాజీనామా చేసిన రెండో రోజే తమిళిసై బీజేపీలోకి రీ ఎంట్రీ ఇచ్చారు. చెన్నైలో కిషన్ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొన్నారు. ఈ ఎన్నికల్లో చెన్నై సౌత్ లోక్సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తోన్నారామె. గవర్నర్గా పని చేసిన తమిళిసై రాజకీయాల్లోకి రీఎంట్ర ఇవ్వడం ఇప్పుడు వివాదాస్పదమైంది. ఇదే అంశాన్ని డీఎంకే తన ఎన్నికల ప్రచారాస్త్రంగా మలచుకుంది. డీఎంకే నాయకురాలు, తూత్తుకుడి ఎంపీ అభ్యర్థి కణిమొళి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీకి అసలు అభ్యర్థులే లేరని, అందుకే తమిళిసై సౌందరరాజన్తో రాజీనామా చేయించి మరీ ఇక్కడికి తెచ్చిందని విమర్శించారు. చెన్నై సౌత్ లోక్సభ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ, పార్టీ అభ్యర్థి తమిళాక్షి తంగపాండ్యన్ తరవున కణిమొళి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చెన్నై సౌత్లో పోటీ చేయడానికి ఒక రాష్ట్ర గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందని విమర్శించారు. గతంలో తూత్తుకుడి నుంచి పోటీ చేసి ఓడిపోయిన బీజేపీ అభ్యర్థి ఒక రాష్ట్ర గవర్నర్గా పని చేశారని పేర్కొన్నారు.

## సంక్షేమ పాలనలోకి అడుగుడిన తెలంగాణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది ఆగమనం తో కాలం శిశిర రుతువును వీడి, వసంత రుతువులోకి ప్రవేశించినట్లుగా నే, తెలంగాణ రాష్ట్రం నియంతృత్వ పాలన నుంచి సంక్షేమ పాలనలోకి అడుగిడిందని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి అడు గు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తూ, సంక్షేమరా జ్యాన్ని స్థాపించే దిశగా సాగుతుందని అన్నారు. షడచులతో కూడిన ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ ప్రజలంతా ఉగాది పండుగకు స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సకల సంపదలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.

### రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**మాజీ మంత్రి హరీష్ రావు ఆకాంక్ష**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరువుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడచుల సంగమంగా మారాలని కోరుతూతెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది నా అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు.

# బీసీల పథకాలను జగన్ పీకేసినా నోరు మెదపరా

**● మచిలీపట్నంను నియంతలా పాలిస్తున్న పేర్ని నాని
● వందలకోట్ల అక్రమ సంపాదనపై ఆధారాలతో సహా చర్చకు సిద్ధమా ● సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నియంతలా పాలిస్తున్న పేర్ని నాని మచిలీపట్నంను తనరాజ్యంలా, హిట్లర్లా నియంతలా తండ్రి, కొడుకు తప్ప ఎవరూ పరిపాలించకూడదన్న ధోరణిలో పేర్నినాని ఉన్నారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు విమర్శించారు. దీనిని బడుగు, బలహీన వర్గాల వారు గుర్తించి అతనికి బుద్ధి చెప్పాలని మచిలీపట్నం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నియోజక వర్గంలో ఏమూలకు వెళ్ళినా రోడ్లు అధ్వాన్నంగా ఉండి సామాన్య ప్రజలు రోజూ నరకయాతన అనుభవిస్తున్నా ఏమీ పట్టనట్లు వ్యవహరించడం ఆయనకే చెల్లిందన్నారు. అనుభవంలేని పేర్ని కిట్టు, టిక్టాక్ స్టార్ని, పిల్లవాడిని మచిలీపట్నం ప్రజల మీద రుద్దాలని చూడటం, ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నంకే అవమానమని భావిస్తున్నామన్నారు. బాబర్, షాజహాన్, అక్బర్, ఔరంగజేబులు మొఘల్ సామ్రాజ్యాన్ని పాలించినట్లుగా మచిలీపట్నం ఎప్పటికీ ఆయన కబంద హస్తాల్లో ఉండాలని ఆయన కోరుకుంటున్నారని విమర్శించారు. 27 దళిత పథకాలు పీకేసి ఎస్సీ, ఎస్టీ ల గొంతు కోసినా ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ఒక్కమాట మాట్లాడకపోవటం ఆయనకు ఎస్సీ, ఎస్టీల పట్ల ఉన్న నిబద్ధతను తెలియచేస్తుందన్నారు. బీసీలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం నిర్దేశించిన పథకాలు జగన్ పీకేసినా నోరు మెదపని వ్యక్తి బీసీలకు అవసరమా అని బీసీలు ఆలోచించుకోవాలన్నారు. పోర్టు పూర్తవ్వకపోతే ఓట్లు అడగనని శపథం చేసిన పేర్నినాని, సిగ్గులేకుండా ఏవిధంగా ఓట్లు అడుగుతున్నాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మచిలీపట్నంలో అంబేద్కర్ భవన్ ను పూర్తి చేసి, అధునాతన హంగులతో తీర్చిదిద్దుతానని అని, యస్సి లతో ఓట్లు వేయించుకొని 65వేల యస్సి లను మోసం చేసిన ఘనుడు పేర్నినాని అన్నారు. ఆయన వల్ల బడుగు, బలహీన వర్గానికి చెందిన కలెక్టర్ బలయ్యారని చెప్పారు. మచిలీపట్నంలో ఎంతోమంది సమర్థ నాయకులు ఉన్నా రాజకీయం మా వద్దే ఉండాలి, యస్సి, యస్ టి, బి సిలు మా బానిసలుగానే ఉండాలనే ధోరణిలో పేర్నినాని వ్యవహరిస్తున్నారాణి విమర్శించారు. రాష్ట్రంలో యస్సి కమీషన్ లాంటి క్యాబినెట్ ర్యాంక్ పదవి మారుమూడి విక్టర్ ప్రసాద్ కు వస్తే ఈర్ష్యతో రగిలిపోయి ఆయనను పని చేయకుండా నిరంతరం అడ్డుపడుతూ ఆయనను అవమానించి, కనీసం గన్ మెన్ ను కూడా నియమించకుండా చేసిన ఘనుడు పేర్ని నాని అన్నారు. ఆయనను వేధించిన వ్యక్తులలో ప్రముఖుడైన పేర్నినానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఆయనకు జరిగిన అవమానానికి రాష్ట్రంలో దళితులు అందరూ బుద్ధి చెబుతారని, మచిలీపట్నంలో హత్యా రాజకీయాలకు ఆద్యుడు పేర్ని నాని అని విమర్శించారు. పోలీస్ వ్యవస్థనంతా గుప్పిట్లో పెట్టుకొని, తన అనుచరుడిలాగా పనిచేసిన జాషువాను అడ్డుపెట్టుకొని మచిలీపట్నంలో పోలీసులను ఉపయోగించి అరాచకాలు చేసిన వ్యక్తి పేర్నినాని అన్నారు.

# మందుబాబులకు బిగ్ షాక్

**● నీటి కొరత కన్నా బీర్ల కొరత ఎక్కువ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఈసారి మార్చి నెల నుంచి ఎండలు కాస్తా ఎక్కువగా ఉన్నట్టు అనిపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో 36 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదు అవుతుంది. ఇక ఏప్రిల్, మే నేలలో ఎండలు 50 డిగ్రీలు దాటుతుందని వాతావరణ నివుణులు చెబుతున్నారు. మండుతున్న ఎండలు భరించలేక ప్రజలు ఎక్కడ నీడ ఉంటే అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తప్పనిసరి అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచనలు కూడా చేస్తున్నారంటే ఎండ తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే ఈ వేసవి మందుబాబులకు సైతం గట్టి షాకిస్తోంది. సమ్మర్ వచ్చిందంటే చాలు బీర్లకు ఎంతటి డిమాండ్ ఉంటుందో అందరికి తెలిసిన విషయమే. విస్కీ ,బ్రాండీ ,వొడ్కా తాగేవారు సైతం వేసవి తాపాన్ని తట్టుకోవడానికి బీర్లు తాగడానికి ప్రాధాన్యతను ఇస్తుంటారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో బీర్ల కొరత ఏర్పడింది. డిమాండ్కి తగ్గట్లు బీర్ల సప్లై లేదని విమర్శలు వస్తున్నాయి. వేరే రాష్ట్రాలతో పోలిస్తే సాధారణంగానే తెలంగాణ రాష్ట్రంలో మందుబాబుల సంఖ్య అధికంగా కనిపిస్తోంది. మద్యం ద్వారా ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తుంటుంది. అయితే సమ్మర్లో మందుబాబులు ఎక్కువగా బీర్లను ఇష్టపడుతుంటారు. ప్రతిరోజూ గ్రేటర్ లో 60 వేల నుంచి 80 వేల కేసులకు పైగా బీర్లు అమ్ముడు పోతున్నాయని అంచనా. అయితే ఈ సంఖ్య గణనీయంగా పెరిగినట్టు లెక్కలు చెబుతున్నాయి. మరో 20వేల కేసుల బీర్లు కావాలని డిమాండ్ ఉన్నప్పటికీ సప్లై చేయడంలో ఆయా కంపెనీలు వెనకపడ్డాయి.దీంతో రాష్ట్రంలో,ముఖ్యంగా హైదరాబాద్లో బీర్ల కొరత కనిపిస్తోంది. కొన్ని చోట్ల కొన్ని బ్రాండ్ల బీర్లు దొరకని పరిస్థితి. మరికొన్ని ప్రాంతాల్లో అయితే బీర్ల స్టాక్ లేదని బోర్డులు పెడుతున్నారు. కూలింగ్ లేని బీర్లను సైతం కొనుగోలు చేయడానికి యూత్ ఆసక్తి చూపిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.గత ఏడాది ఏప్రిల్లో గ్రేటర్ లో సుమారు 12 లక్షల కేసులకు పైగా బీర్లు అమ్మకాలు జరిగాయని.. ఈ ఏడాది 15 లక్షల కేసులకు పైగా డిమాండ్ ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. బీర్ల కొరతతో మందుబాబులు అల్లాడిపోతున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో నీటి కొరత కన్నా కూడా బీర్ల కొరత ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది.

## దేహాలు ముక్కలైనా

# దేశం కోసం పని చేసింది గాంధీ కుటుంబం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేహాలు ముక్కలైనా దేశం కోసం పని చేసింది గాంధీ కుటుంబం మాత్రమేనని మంత్రి సీతక్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ను ఆదరించాలన్నారు. అన్ని పెండింగ్ పనులను తాము పూర్తి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో ఉంచుతామని హామీ ఇచ్చారు. బీజేపీ మతాల గురించి మాట్లాడటం తప్ప చేసిన పనులు ఎప్పుడూ చెప్పదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదిలాబాద్కు వచ్చి ఏం ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. మూతపడ్డ సీసీఐ పరిశ్రమ గురించి ఆయన మాట్లాడలేదని విమర్శించారు.

# కర్నూలు పార్లమెంటులో టీడీపీకి భారీ కుదుపు

**● ఎవరూ ఊహించని రీతిలో వైసీపీలో చేరుతున్న కేఈ ప్రభాకర్ ● ఆలూరు అసంతృప్తి నేతలు ఫ్యాన్ పార్టీలోకే ● ఉలిక్కిపడుతున్న తెలుగు తమ్ముళ్లు**

కర్నూలు, సూర్యప్రతినిధి: కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగలబోతోందని భారీ చర్చ సాగుతోంది. మాజీ మంత్రి, పార్టీ కీలక నేత కేఈ ప్రభాకర్ సైకిల్ దిగి ఫ్యాన్ పార్టీలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు రెండు ప్రధాన పార్టీల్లోనూ చర్చ సాగుతోంది. కేఈ ప్రభాకర్‌తోపాటు ఆలూరు నియోజకవర్గంలో టికెట్ ఆశించి భంగపడిన వైకుంఠం కుటుంబంలో పలువురు మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, బళ్లారి నగర ఉప మేయర్‌గా పనిచేసి ఆలూరు టికెట్ ఆశించిన శశికళ తదితరులు నూతన తెలుగు సంవత్సరంలో వైసీపీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సమాచారం. ఈ విషయాన్ని వైసీపీ ప్రముఖ నేత గడ్డం రామక్రిష్ణ కూడా ధృవీకరిస్తున్నారు. ఇదే జరిగితే కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాల్లో శాసనసభకు పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులకు కూడా ఇరకాటంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి మొదటిసారిగా కురువ సామాజిక వర్గానికి కేటాయించామని దాంతో తమ పార్టీ అభ్యర్థి నాగరాజు విజయం ఖాయమని ధీమాతో ఉన్న తెలుగు తమ్ముళ్లు కేఈ ప్రభాకర్ పార్టీ మారనుండటంతో డీలా పడినట్లు అయిందని పలువురు భావిస్తున్నారు.

ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో పార్టీ ఘోరంగా దెబ్బతినే ప్రమాదం లేకపోలేదని అంచనా వేస్తున్నారు. కేఈ ప్రభాకర్ పార్టీలో చేరనున్నారని తెలియడంలో ఏడు శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థులు ఊపిరి పీల్చుకుంటున్నారని రాజకీయ చర్చ సాగుతోంది. కాగా కేఈ ప్రభాకర్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి పోటీకి అవకాశం కల్పిస్తారన్న పార్టీ అధినేతల హామీ అని కొందరు లెక్కలు వేస్తున్నారు. దీంతో ప్రస్తుతం పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన బి.వై.రామయ్య పరిస్థితి మరోసారి ఇరకాటంలో పడినట్లు అయింది. అయితే కేఈ ప్రభాకర్ తమ పార్టీ అభ్యర్థిగా కర్నూలు లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారన్న విషయం స్థానిక నేతలు ఎవరూ ధృవీకరించడం లేదు. ఎవరిని పోటీలో ఉంచాలన్నది పార్టీ పెద్దలు చూసుకుంటారని, తమ వరకు ఆ ప్రస్తావన రాదని వారంటున్నారు. ఒకవేళ పార్టీ కేఈ ప్రభాకర్‌ను అభ్యర్థిగా ప్రకటిస్తే ఆయన విజయానికి





కృషి చేయకతప్పదని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. కేఈ ప్రభాకర్, మసాల పద్మజ వంటి నేతల చేరిక ద్వారా కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో క్లీన్‌స్వీప్ చేస్తామని వైసీపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కేఈ ప్రభాకర్ టీడీపీని వైసీపీలో చేరుతారన్న వార్తలు తాము నమ్మడం లేదని టీడీపీ నేతలు అంటున్నారు. కేఈ ప్రభాకర్‌తో ఇప్పటికే తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పలు దఫాలు చర్చించారని, ఆయన రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పించారని, వారంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడబోనని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడిస్తున్నారు. కాగా ప్రస్తుతం కర్నూలు లోక్‌సభతోపాటు నంద్యాల లోక్‌సభ స్థానం పరిధిలో కూడా కేఈ ప్రభాకర్ పార్టీ వీడుతున్నారన్న చర్చ జోరుగా సాగుతోంది.



# షడ్రుచుల సమ్మేళనం

# ఉగాది

## నేటి నుంచి క్రోధి నామ సంవత్సరం

## తెలుగులోగిళ్లలో పండుగ వాతావరణం

**క్రోధి నామ సంవత్సరం అడుగిడుతున్న శుభవేళ ఉగాది ఏప్రిల్ 9న మనిషి తన పనులను నియమబద్ధంగా చేసుకోవడానికి, కాలానికి కొలమానాలుగా రోజులకు, నెలలకు, సంవత్సరాలకు పేర్లు పెట్టుకున్నారు. మానవ సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్నవే ఇవన్నీ ప్రపంచంలో జీవించే ప్రతి మనిషిని కాలం రోజుల ద్వారాను తెరిచి లోనికి ఆహ్వానిస్తుంది. అందులో ప్రవేశించిన మనం కాలాన్ని సద్వినియోగం చేసుకోగలగాలి. అంతేకాని కేవలం పండగ చేసుకోవాలన్న తపనతో ఏదో చేసేద్దాం అన్న మొక్కుబడితో చేసుకుంటే, ఫలితం లేదు. మన భారతీయ పండుగలన్నింటికి ప్రత్యేకతలు ఉన్నాయి.**

**అదే వరుసలో తెలుగు వారు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఉగాదికి ప్రత్యేకత ఉంది. శోభకృతు నామ సంవత్సరం కనుమరుగై క్రోధినామ సంవత్సరం అడుగిడుతున్న శుభవేళ ఇది. సంవత్సర చక్రం పూర్తయి! కొత్త సంవత్సర చక్రం ప్రారంభమవుతున్న శుభ సందర్భం. ఇది కాలం కాలగణన యుగ పరివర్తన. నేటికీ సంబంధించిన సిద్ధాంతాలను గురించి, వాటి వెనుక గల తాత్విక భూమికను గురించీ చరిత్రకారులు తెలిపిన వివరాలను తెలుపదగిన మంగళవేళ ఇది.**

కాల స్వరూపం. కాలం పరమేశ్వర స్వరూపం అది నిత్యం ఆనది. అనం తం, అదృశ్యం, అప్రత్యక్షం మహాభారతం కాల మహిమను ఇలా వర్ణించింది.

**కాలమూలమిదం సర్వం**
**బావాభావే సుఖానుఖీ**
**కాలఃసృజాతి భావాని**
**కాలఃసంహారతే ప్రజాః**
**కాలం సుపేతషు జాగర్తి**
**కోలోసా దురతి క్రమ్య.**

అనగా ఈ ప్రపంచంలో ఉన్న భావాభావాలకు సుఖాసుఖాలకూ మూలం కాలం కాలం ప్రాణులను సృష్టిస్తుంది. సంహరిస్తుంది. మిగతావి అన్ని నిద్రిస్తున్నప్పుడు కాలం మేలుకొని ఉంటుంది. కాలాన్ని అతిక్రమించడం సాధ్యం కాదు. ఈ కాలం ఏమిటి? సచ్చిదానంద స్వరూపం వలెనే స్వరూపం కూడా నిర్వచనానికి అందనిది. "బ్రహ్మదేవుని యొక్క పగటి పరిణామము వేయి యుగములనియు, రాత్రి పరిణామము వేయి యుగములనియు తెలిసిన వారే దిన రాత్రములను ఎరిగిన వారు. ప్రజాత్రయు యొక్క పగటి యందు అవ్యక్తమును పుట్టుచున్నది. రాత్రి యందు తిరిగి ఆ అవ్యక్తము సందేలయమును పొందుచున్నది (8-17-18) సూర్య సిద్ధాంతం కాలాన్ని ఇలా వర్ణిస్తున్నది.

**లోకానమ్ అంతకృత కాలః**
**కలోన్యః కలనాత్మకః**
**సద్విధా స్థూల సుక్ష్మత్వన్**
**మూర్తిశ్చామూర్త ఉబ్యత**
**ప్రాణదిః కథితో మూర్తః**
**తృమ్యాద్యోమూర్త సంజ్ఞకః**

అనగా లోకాలు అన్నింటని అంతం చేసే వాస్తవిక కాలం ఒకటున్నది. అది లెక్కకు అందనిది. అది కాక లెక్కకు అందే కాలమూ ఉన్నది. ఆవ్యావాహారిక కాలం రెండు విధాలు. స్థూలం, సూక్ష్మం, మూర్తం, అమూర్తం ఊపిరి తీసుకోవడానికి పట్టే సమయాన్ని అంతకన్న హెచ్చుసమయాన్ని "మూర్తం" (రూపం ఉన్నది) అంటారు. శ్వాస కాలం కన్న తక్కువ దానిని త్రుటినీ అమూర్తం అంటారు.కాలస్య రూపం ఇది. సౌర మండలం ఆకాశ గంగ నుండి ఉత్పన్నం అయిది. ఆకాశ గంగలో మరి అనేక సౌరమండలాలు ఉన్నాయి. ప్రస్తుత సూర్యుని కన్న పెద్దవైన రెండు మహా సూర్యగోళముల సమీప్యం కారణంగా వాటి గురుత్వాకర్షణల మధ్య సంఘర్షణ ఏర్పడి విడిపోయాయి. అవే ఏడు గ్రహాలు సూర్యుడు, చంద్రడు, అంగారకుడు, బుధుడు, గురుడు ,శుక్రుడు, శని, బ్రహ్మండాన్ని అధ్యయనం చేసే శాస్త్రం జ్యోతిషం. కీ.శ. 15 శతాబ్దం వరకు భారతవర్షం జ్యోతిష శాస్త్రంలో విశ్వగురువుగా ఉంటూ వచ్చింది. ప్రపంచంలో పలువురు శాస్త్రవేత్తలు నేటికీ మన బ్రహ్మండ సిద్ధాంతాలను బలపరచడం కనిపిస్తున్నది.



**నక్షత్ర దినం**

చంద్రుడు తన గమనంలో ఒకే నక్షత్రం సమీపానికి 27 రోజుల తర్వాత వస్తాడు. ఆ గమనాన్ని బటిట నక్షత్ర మండల్లన్ని 27 భాగాలు చేశారు. 27 నక్షత్రాలు ఏర్పడ్డాయి. ఆయా నక్షత్రాల స్వరూపాలను బట్టి వాటికి పేర్లు పెట్టారు.

**కాలమానములు:**

ఒక్కొక్క నక్షత్రాన్ని నాలుగు పాదములుగా విభజించారు. 27 నక్షత్రములను మొత్తం 108 పాదములు 9 పాదములు ఒక రాశిగా, వాటిని 12 రాశులుగా విభజించారు.

**కాలమానములు :** దేశంలో తొమిమది విధములైన కాలమానములు ఉన్నాయి. బ్రహ్మదివ్య, పిల్య, మన, బార్హ, సృత, సౌర, సవన, చంద్ర, నక్షత్ర మాసములు

**వారముల పేర్లు :** సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు గల కాలం సావన దినం దినము ఏడు సావనదానములు ఒక సస్తాహము (వారం) ఒక రాత్రింబవలులో 24 వోరలు (గంగలు) ఉన్నాయి. సౌర మండలానికి అధిపతి కావడం వల్ల సూర్యుడి ని మొదటి హొరకు అధిపతిగా పరిగణించారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతం ప్రకారం ఏకాల ఖండం ఏ గ్రహం ఆధిపత్యం కింద ప్రారంభం అయినాడు. తర్వాత దినములకు వరుసగా సోమ (చంద్ర), మంగల (అంగారక), బుధ, గురు, శుక్ర, శని రగహముల పేర్లు వచ్చాయి. నేడు ప్రపంచం అంతట వారముల పేర్లు, వారముల వరస ఇదే విధంగా ఉన్నది. ఈ పేర్లు సూర్య సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో ఉదయించి ఇతర దేశాలకు పయనించాయి.

### ప్రభవ నుండి ప్రభవ వరకు

ప్రభవ నుండి ప్రభవ వరకు యుగ యుగాలుగా సాగుతూ సంవత్సర చక్రాల పరిభ్రమణం వెనుక ఉన్న శాస్త్రం ఆ శాస్త్రానికి ప్రాతిపదిక అయిన సిద్ధాంతం ఇదంతా ఒక మహా సాగరం దాని స్థూల రూపాన్ని క్లుప్తంగా పరిచయం చేసే ప్రయత్నం శ్రీ శోభాకృత్ నామ సంవత్సరం కనుమరుగై శ్రీక్రోధి నామ సంవత్సరం అడుగిడుతున్న శుభవేళ ఇది సంవత్సర చక్రం పూర్తయి, కొత్త సంవత్సర చక్రం ప్రారంభం అవుతున్న శుభ సందర్భంగా ఇది కాలం కాలగణన యుగ పరివర్తన, వీటికి సంబంధించిన సిద్దాంతాలను గురించి, వాటి వెనుక గల తాత్విక భూమికను గురించి చరిత్రకారులు తెలిపిన వివరాలను తెలుసుకోదగిన మంగళవేళ





**మాసము:**

చంద్రమాసం ప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు సృష్టి ప్రారంభం అయింది. చంద్రుడు సూర్యుని కన్నా వేగంగా ప్రయణిస్తాడు. ఆ విధంగా చంద్ర సూర్యుల మధ్య అంతరం 12 అంశములులకు సమానం అయినప్పుడు ఒక ఆది పూర్తవుతుంది. దానిని చంద్ర దినం అంటారు. ఆ విధంగా శుద్ధ పాడ్యమి నుంచి చతుర్ధశి వరకు తిథులు వస్తాయి. ఆ తర్వాత పౌర్ణమి, కృష్ణ పక్షం వస్తాయి. శుక్ల పక్షం, కృష్ణపక్షం కలిపి చంద్రమాసం. చంద్రుడు ఒక్కొక్క రోజులో ఒక్కొక్క నక్షత్రాన్ని దాటుతాడు. ఆ చంద్ర నక్షత్రం పూర్ణిమ కలిగిన నెల చైత్రం విశఆఖలో ఉన్నపడు వైశాఖ మాసం.

**లోకములూ, మనోభూమికలూ**

'యుధాపిండే తధా బ్రహ్మండే' పిండంలో ఉన్నదే బ్రహ్మండంలోను ఉన్నది. బ్రహ్మండంలో ఉన్నదంత పిండంలో ప్రతిబింబితం అవుతున్నది. బ్రహ్మండంలో ఎన్ని లోకాలు ఉన్నాయో అన్ని భూవికలు మనిషి చిత్తంలో (మనసు) ఉన్నాయని యోగ శాస్త్రం చెపుతున్నది నిజానికి మనిషి చిత్తం యొక్క స్థితి బ్రహ్మండంలోని ఏదో ఒక లోకంలోని ధర్మాలను శకుతలనూ మత్స్యలోకంలోనికి తేవడానికి మనిషి చేయవలసింది. ఇంత మాత్రమే తన చిత్తమును ఆ లోకమునకు అనుగుణమైన భూమిక లోనికి తీసుకు వెళ్ళడమే యోగ సాధన అందుకు మార్గం ఇదంతా ఊహకాదు. కల్పన కాదు. వేధ ఋషులు, మునులు పొందిన సాక్షాత్కారం ఆధారంగా రూపొందించిన శాస్త్రం ఇది. వారు నిర్దేశించిన సాధన్ని అవలంభిస్తే వ్యక్తి అయినా ఈ శాస్త్రంలోని సత్యాన్ని స్వయంగా సాక్షాత్కరింపజేసు కోవచ్చు .కనుకనే ఇది సనాతనా శాస్త్రం రామాయణంలో, మహాభారతంలో, అష్టాదశ పురాణాలలో కానవచ్చే ఇతిహాసమంతా. ఈ శాస్త్రంతో, సిధాంతంతో నిండి ఉన్నది. మానవులు, ఇతర స్మృతికర్తలూ ఈ సిద్దాంతం ఆధారంగా ధర్మశాస్త్రాలు రచించారు. ఈ సిద్ధాంతంలో ఇందుకు అనుగుణమైన సాధనలో నిష్ఠ పుష్కలంగా ఉన్నంత కాలం భారత వర్షం వైభవ సంపన్నుంగా శల సంపన్నంగా, శకిత సంపన్నంగా వెలుగొందింది. భారతీయ మనుషులు ఈ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని దిగంతాలకు వ్యాప్తి చేశాడు శిల్పంలో, సాహిత్యంలో, సంగీతంలో సదాచారంలో భారతదేశం ప్రపంచ దేశాలకు ఒరవనిద్దింది. ఆసియాలో, యూరప్ లో, అమెరికాలో, ఆఫ్రికాలో ఇందుకు ప్రమాణాలు కోకల్లుగా లభిస్తున్నాయి.ల

**- కొలనుపాక కుమారస్వామి, 9963720669**

### కాల విభాగం

ఆ జ్యోతి శాస్త్రం ప్రకారం సూదికమల దశంలో దిగటానికి పట్టే సమయం త్రుటి. త్రుటులు


| | |
|---|---|
| 100 త్రుటులు | = 1లత్సరము |
| 30 లత్సరములు | = 1 నిమేషం |
| 18 నిమేషములు | = 1 కాష్ఠ |
| 30 కాష్ఠలు | = 1 కళ |
| 30 కళలు | = ఘటి |
| 2 ఘటులు | = ముహూర్తం |
| 30 ముహూర్తములు | = 1 అహోరాత్రం (పగలు, రాత్రి) |
| 30 అహోరాత్రములు | = 1 మాసము |
| 2 మాసములు | = 1 రుతువు |
| 3 రుతువులు | = 1 ఆయనము |
| 2 ఆయనములు | =1 ఒక వర్షము (సంవత్సరము) |
| 360 వర్షములు | ా 1 దివ్య వర్షము |
| 1200 దివ్య వర్షములు | =4,32,000 వర్షములు ా 1 కలియుగము |
| 2 కలియుగములు | = 1 ద్వాపర యుగము |
| 3 కలియుగములు | = 1 త్రేతాయుగము |
| 4 కలియుగములు | = 1 కృ యుగము |
| 10 కృతయుగములు | = 1 మహా యుగము |
| 100 మహాయుగములు | = 1 కల్పము = 1 బ్రహ్మదినము (పగలు) |
| 2 కల్పములు | = 1 బ్రహ్మ ఆహోరాత్రము |
| బ్రహ్మ ఆయుషు | = 100 బ్రహ్మ వర్షములు |

**(1తృటి = సెకనులోని 33750వ భాగం)**

### యుగములు-లోకములు

కాల గణనలో పైన ప్రస్తావించిన యుగములకూ బ్రహ్మండంలోని లోకములకు అభినాభావ సంబంధం ఉన్నది. దాని వెనుక ఉన్న సిదాధంతం ఇది. హైందవతత్వ శాస్త్రం ప్రకారం సచ్చిదానంద బ్రహ్మ బ్రహ్మండానికి అతీతుడు బ్రహ్మండ రూపాన్ని ధరించిన వాడు. ఆత్మగోపనం అనే లీల ద్వారా అనగా అతడు బ్రహ్మండంలో తనను తాను మరుగు పరచుకుంటాడు. ఈ మరుగు పరచుకోవడొ యొక్క వివిధ వ్యకీరణలే. స్థాయా బేధములే బ్రహ్మండంలోని ఈ లోకాలకు మధ్యగా ఉన్నవి. ఈ లోకాలలో ప్రవేశించడానికి ఒకే ధ్వారం అది మత్స్య లోకానికి గువన ఉన్న లోకాలలో అవ్యక్తీకరణ యొక్క ప్రమాణం క్రమంగా పెరుగుతూ ఉంటుంది. దిగువ లోకాలకు వెళ్ళిన కొద్దీ ఆ ప్రమాణం తరుగుతూ ఉంటుంది. అంతేకాదు మత్స్యలోకం,ఇతర లోకాలు అన్నింటికి లీలాస్థలి కూడా సత్యలోకం కిందికి దిగి మత్స్యలోకంలో వ్యక్తం అయినప్పుడు మత్స్యలోకంలో సత్యయముగం (కృతయుగం) వస్తుంది. అంధలో కాంష్యం అయినప్పుడు కలియుగం వస్తుంది. ఇలా ఈ చక్రం అనాది నుంచి అనంత కాలం వరకు సాగుతూ ఉంటుంది. ఏ యుగానికి నశింపు ఉండదు. ఆ యుగ ధర్మాలు ఏదో ఒక లోకంలో నడుస్తూ ఉంటాయి. కనుక కలియుగంలోని వ్యక్తికి కఈతయుగ సాక్ష్యాతాకరం, కృతయుగంలోని వ్యక్తికి కలియుగ ప్రవేశం పూర్తిగా సాధ్యపడే విషయాలే.





## ధోనీతో వచ్చే అసలు సమస్య అదే : గంభీర్

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై కోల్కతా నైట్ రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ధోనీ భారత అత్యంత విజయవంతమైన కెప్టెన్ అని గంభీర్ కొనియాడాడు. అలాగే ధోనీకి అసాధారణమైన బ్యాటింగ్, నాయకత్వ నైపుణ్యాలు సొంతమని అన్నాడు. ఆఖరి వరకు ఓటమిని అంగీకరించని ధోనీ వైఖరి ప్రత్యర్థి జట్లకు ప్రధాన సమస్య అని గంభీర్ తెలిపాడు."నేను విజయం కోసం పోరాడతాను. మైండ్లో ఇది చాలా క్లియర్గా ఉంటుంది. స్నేహితులు, గౌరవం ఇవ్వడం.. వంటి విషయాల్లో ఎలాంటి మార్పు ఉండదు. కానీ ఒక్కసారి బరిలోకి దిగిన తర్వాత నేను కేకేఆర్ కెప్టెన్, ధోనీ సీఎస్కే కెప్టెన్ అంతే! విజయమే ప్రధాన లక్ష్యం. ఈ విషయాన్ని ధోనీని అడిగిండి. తను కూడా ఇదే సమాధానం చెప్తాడు. గెలువు వాళ్ల గురి అంటాడు. అయితే భారత్లో ధోనీ అత్యంత విజయవంతమైన కెప్టెన్. అతనిని ఎవరూ అందుకోలేరు. ధోనీ మూడు ఐసీసీ ట్రోఫీలు గెలిచాడు" "విజయానికి ఆఖరి ఓవర్లో 20 పరుగులు అవసరమైన పరిస్థితిలోనూ ధోనీ క్రీజులో ఉంటే జట్టును గెలిపిస్తాడు. అదే సమయంలో సీఎస్కేకు సవాలు విసిరే బౌలింగ్ను ప్రయోగించాలని నేను ఆలోచిస్తాను. ధోనీ కంటే మెరుగైన వ్యూహాలు అమలుచేయడానికి ప్రయత్నిస్తాను. మైదానంలో అతను దూకుడుగా ఉండడు. కానీ అతని గురించి నాకు తెలుసు. ఓటమిని అస్సలు అంగీకరించడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కూడా అలానే ఉంటుంది. సీఎస్కేతో ఆఖరి బంతి ముగిసేవరకు గెలుస్తామనే ధీమాతో ఏ ప్రత్యర్థి జట్టు ఉండదు" అని గంభీర్ పేర్కొన్నాడు. కెప్టెన్గా గంభీర్ కేకేఆర్కు రెండు టైటిళ్లు అందించిన విషయం తెలిసిందే. కాగా, గత సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్కు మెంటార్గా బాధ్యతలు వహించిన గంభీర్ ఈ సీజన్లో కోల్కతా గూటికి చేరాడు.

# చెన్నై జట్టులో చీలిక?

### స్టార్ ఆల్‌రౌండర్‌ను పట్టించుకోని ధోనీ, రుతురాజ్ గైక్వాడ్!



ఐపీఎల్ 2024 సీజన్లో డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్.. గెలుపుతో ఈ టోర్నీని ఆరంభించినా వరుస పరాజయాలతో తీవ్రంగా నిరాశ పరిచింది. ఇప్పటి వరకు జరిగిన నాలుగు మ్యాచ్లో రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. అవి కూడా సొంతగడ్డపై జరిగిన మ్యాచ్లోనే గెలుపొందింది.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ 4 పాయింట్లతో పాయింట్స్ టేబుల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. సొంతగడ్డపై మరికాసేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్లో పటిష్టమైన కోల్కతా నైట్రైడర్స్తో తలపడనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే చెన్నై సూపర్ కింగ్స్ మూడో స్థానానికి చేరనుంది. ఓడితే మాత్రం ఐదో స్థానానికి పడిపోనుంది.

**చెన్నై జట్టులో చీలిక..?**

మరోవైపు హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న కోల్కతా నైట్రైడర్స్ ఓటమెరుగని జట్టుగా రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్ విజయం సాధిస్తే ఆ జట్టు టేబుల్ టాపర్గా నిలవనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో విభేదాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. స్టార్ ఆల్రౌండర్ శార్దూల్ ఠాకూర్కు గత నాలుగు మ్యాచ్లో చోటు దక్కలేదు.

**సూపర్ ఫామ్లో ఉన్నా..**

ప్రస్తుతం శార్దూల్ ఠాకూర్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో అతను ఆల్రౌండ్ ప్రదర్శనతో ముంబై జట్టు ఛాంపియన్గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.బ్యాటింగ్, బౌలింగ్లో సత్తా చాటాడు. అలాంటి ఆటగాడిని చెన్నై సూపర్ కింగ్స్ పట్టించుకోకపోవడం అందర్నీ విస్మయ పరుస్తోంది. కనీసం అతన్ని ఇంపాక్ట్ ప్లేయర్గా కూడా పరిగణలోకి తీసుకోకపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది.

**కెప్టెన్తో గొడవ..**

మరీ ముఖ్యంగా జట్టులోని భారత పేసర్లు అంతా దారుణంగా విఫలమవుతున్నా.. శార్దూల్ ఠాకూర్ను పట్టించుకోకపోవడంపై ఆ జట్టు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీపక్ చాహర్, ముఖేశ్ చౌదరి, తుషార్ దేశ్పాండే దారుణంగా విఫలమవుతున్నా.. వారినే కొనసాగించడాన్ని సీఎస్కే అభిమానులు తప్పుబడుతున్నారు.

కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్తో శార్దూల్ ఠాకూర్కు విభేదాలు ఉన్నాయని, అవే అతనికి అవకాశం ఇవ్వకుండా చేస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా ఆరోపిస్తున్నారు. శార్దూల్ ఠాకూర్తో పాటు చెన్నై బెంచ్లో రాజవర్ధన్ హంగార్గేకర్, నిశాంత్ సిద్ధూ వంటి ఆటగాళ్లను కూడా పట్టించుకోవడం లేదని కామెంట్ చేస్తున్నారు.

**దీపక్ చాహర్ వల్లనే..**

శార్దూల్ ఠాకూర్ను జట్టులోకి తీసుకుంటే జట్టు బౌలింగ్తో పాటు లోయరార్డర్ బ్యాటింగ్ కూడా పటిష్టం అవుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే శార్దూల్ ఠాకూర్ శైలిలోనే బౌలింగ్ చేసే దీపక్ చాహర్ జట్టు ఉండటంతో శార్దూల్కు చోటు లేకుండా చేస్తోంది. శివమ్ దూబేను ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడిస్తుండటంతో శార్దూల్ ఠాకూర్కు ఆ అవకాశం కూడా లేకపోయింది.

### లక్నో బౌలర్ యశ్ ఠాకూర్ పేరిట

## అరుదైన రికార్డు!



హోంగ్రౌండ్లో ఆదివారం గుజరాత్ టైటాన్స్ (జీటీ) తో జరిగిన మ్యాచులో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) 33 పరుగుల తేడాతో బంపర్ విక్టరీ నమోదు చేసిన విషయం తెలిసిందే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాలలో సత్తాచాటి జీటీని ఎల్ఎస్జీ చిత్తు చేసింది. దీంతో లక్నో వరుసగా మూడు విజయాలు సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఇక లక్నో ఈ మ్యాచులో విజయం సాధించడంలో ఆ జట్టు బౌలర్ యశ్ ఠాకూర్దే కీరోల్ అని చెప్పాలి. అతడు 5 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును కుప్పకూల్చాడు. తన 3.5 ఓవర్ల బౌలింగ్ స్పెల్లో కేవలం 30 పరుగులే ఇచ్చి, ఐదు వికెట్లు పడగొట్టాడు.

తద్వారా ఈ యువ బౌలర్ ఈ సీజన్లో ఓ అరుదైన ఘనత సాధించాడు. ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీయడంతో పాటు మెయిడిన్ చేసిన బౌలర్గా రికార్డుకెక్కాడు. గుజరాత్ ఇన్నింగ్స్ 15వ ఓవర్లో యశ్ ఈ ఫీట్ను నమోదు చేశాడు. అలాగే ఈ ఐపీఎల్ సీజన్లో తొలి ఫైఫర్ (ఐదు వికెట్ల మార్క్) సాధించిన బౌలర్గానూ నిలిచాడు. ఇక ఐదు వికెట్లు తీసి ఎల్ఎస్జీ విజయంలో కీలక పాత్ర పోషించిన యశ్ ఠాకూర్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా దక్కింది.

**గిల్ను అవుట్ చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది: యశ్ ఠాకూర్**

మ్యాచ్ అనంతరం యశ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మ్యాచులో ఐదు వికెట్లు తీయడం ఆనందంగా ఉంది. గుజరాత్ కెప్టెన్ శుభ్మన్ గిల్ను ఔట్ చేసేందుకు పక్కా ప్రణాళికతో బరిలోకి దిగా. నా ప్రణాళికకు సారథి కేఎల్ రాహుల్ పూర్తి మద్దతు ఇచ్చాడు. అది విజయవంతమైంది. గిల్ను అవుట్ చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇక మా యువ బౌలర్ మయాంక్ యాదవ్ గాయపడడం దురదృష్టం. ఐపీఎల్లో ఎట్టకేలకు జీటీని ఓడించాం. తొలిసారి ఆ జట్టుపై గెలిచాం అని చెప్పుకొచ్చాడు.

## హ్యారీ బ్రూక్ స్థానంలో కొత్త ప్లేయర్



ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి కొత్త ఆటగాడు వచ్చాడు. సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లిజాద్ విలియమ్స్ను ఢిల్లీ ఫ్రాంచైజీ తీసుకుంది. కనీస ధర రూ.50 లక్షలతో సొంతం చేసుకుంది. వ్యక్తిగత కారణాలతో ఈ సీజన్కు దూరమైన హ్యారీ బ్రూక్ స్థానంలో విలియమ్స్ను తీసుకున్నట్లు ప్రకటించింది. దక్షిణాఫ్రికా తరఫున విలియమ్స్ రెండు టెస్టులు, నాలుగు వన్డేలు, 11 టీ20లు ఆడాడు. 24 వికెట్లు పడగొట్టాడు.

కాగా, ఇటీవల జరిగిన వేలంలో హ్యారీ బ్రూక్ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.4 కోట్లుకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. భారీ హిట్టర్ అయిన బ్రూక్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని భారీ మొత్తాన్ని వెచ్చించింది. కానీ తన నాన్నమ్మ మరణించడంతో బ్రూక్ ఐపీఎల్కు దూరమయ్యాడు. కుటుంబంతో సమయాన్ని గడపాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నాడు.

అంతకుముందు హ్యారీ బ్రూక్ సన్రైజర్స్ హైదరాబాద్కు ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఆశించిన రీతిలో సత్తాచాటలేకపోవడంతో ఎస్ఆర్హెచ్ అతన్ని వదిలిపెట్టింది. కాగా, ఈ సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్ పేలవప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన అయిదు మ్యాచ్లో కేవలం ఒక్క విజయం మాత్రమే సాధించింది. నాలుగు ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. గత సీజన్ను ఢిల్లీ తొమ్మిదో స్థానంతో ముగించింది. అయితే రిషభ్ పంత్ పునరాగమంతో ఈ సీజన్లో సత్తాచాటాలని భావించిన ఢిల్లీ జట్టుకు వరుస ఓటములు ఎదురవుతున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్: రిషభ్ పంత్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, పృూఎథ్వీ షా, అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, జే రిచర్డ్సన్, అన్రిచ్ నోకియా, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్, కుమార్ కుషాగ్రా, యశ్ ధుల్, జేక్ ఫ్రేజర్–మెక్గర్క్, సుమిత్ కుమార్, ప్రవీణ్ దూబే, ముకేష్ కుమార్, కుల్దీప్ యాదవ్, రికీ భుయ్, షై హోప్, విక్కీ, రసిక్ దార్ సలామ్, స్వస్తిక్, మిచెల్ మార్ష్.

## బుమ్రా కంటే మా బౌలర్ బెటర్



జస్ప్రిత్ బుమ్రా.. ప్రస్తుత ప్రపంచ అత్యుత్తమ బౌలర్. తన స్పెల్తో మ్యాచ్ గమనాన్ని మార్చగలడు. ప్రత్యర్థిని ఔట్ చేయాలన్నా, స్కోరును కట్టడి చేయాలన్నా అందరిలోనూ బుమ్రానే దిట్ట. బుల్లెట్ లాంటి యార్కర్లు, స్లో బంతులు, ఊహించని బౌన్సర్లు.. ఇలా వైవిధ్యమైన బంతులతో బ్యాటర్లను బుమ్రా ఇబ్బంది పెడుతుంటాడు.అయితే బుమ్రా కంటే తమ బౌలర్ నషీమ్ షా ఉత్తమమని పాకిస్థాన్ వైట్ బాల్ కెప్టెన్ బాబర్ అజామ్ పేర్కొన్నాడు. ఓ కార్యక్రమంలో అజామ్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. అసలేం జరిగిందంటే.. 'అది టీ20 మ్యాచ్. ఒకే ఓవర్ మిగిలింది. ప్రత్యర్థి 10 పరుగులు చేయకుండా కట్టడి చేస్తే విజయం సాధించగలరు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ బౌలర్ను ఎంచుకుంటారు? నషీమ్ షా లేదా బుమ్రానా?' అని బాబర్ అజామ్ను యాంకర్ ప్రశ్నించాడు. 'నసీమ్ షాను ఎంచుకుంటాను. గాయం నుంచి గొప్పగా కోలుకుని నసీమ్ షా తిరిగి రావడం చాలా సంతోషంగా ఉంది. అతనికి ఎంతో నైపుణ్యం ఉంది. పాకిస్థాన్లో ఇలాంటి ప్రతిభ ఉన్న ప్లేయర్లు ఉండటం చాలా అరుదు. అయితే షాహిన్ అఫ్రిది వంటి మరికొందరు అద్భుత ఆటగాళ్లు కూడా ఉన్నారు. అఫ్రిదికి తనకంటూ ప్రత్యేకమైన క్లాస్ టాలెంట్ ఉంది. షాహిన్ అఫ్రిది బాటలోనే నసీమ్ పయనిస్తున్నాడు" అని బాబర్ అజామ్ అన్నాడు.20 ఏళ్ల నషీమ్షా ఆసియా కప్లో గాయపడ్డాడు. అనంతరం వన్డే వరల్డ్ కప్కు దూరమయ్యాడు. అతడు తన గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి ఆరు నెలల కంటే ఎక్కువ సమయం పట్టింది. అయితే బాబర్ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు ఫైర్ అవుతున్నారు. నసీమ్ షాను కొనియాడటానికి బుమ్రాను తక్కువ చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఐపీఎల్లో బుమ్రా 16 పరుగుల కంటే ఎక్కువ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నాయని? మీ బౌలర్ల పరిస్థితి ఏంటని? కామెంట్లు చేస్తున్నారు.

కాగా, ఇటీవల బాబర్ అజామ్ను పాకిస్థాన్ క్రికెటర్ బోర్డు తిరిగి కెప్టెన్గా నియమించిన సంగతి తెలిసిందే. వన్డే వరల్డ్ కప్–2023లో పాకిస్థాన్ పేలవమైన ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ బాబర్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. వన్డే ఫార్మాట్తో పాటు అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్బై చెప్పాడు. అయితే మరికొన్ని రోజుల్లో జరగనున్న టీ20 వరల్డ్ కప్ను దృష్టిలో పెట్టుకుని బాబర్ను పాక్ బోర్డు తిరిగి కెప్టెన్గా ఎంపికచేసింది.

## వావ్.. రవి బిష్ణోయ్ స్టన్నింగ్ క్యాచ్



గుజరాత్ టైటాన్స్ (జీటీ) తో ఆదివారం జరిగిన మ్యాచులో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) స్పిన్నర్ రవి బిష్ణోయ్ స్టన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు. తన బౌలింగ్లో అద్భుతమైన రిటర్న్ క్యాచ్తో గుజరాత్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ను అవుట్ చేశాడు. గుజరాత్ ఇన్నింగ్స్ 8వ ఓవర్లో ఇలా బిష్ణోయ్ స్టన్నింగ్ క్యాచ్తో మెరిశాడు. ఓవర్ రెండో బంతిని ఈ యువ స్పిన్నర్ ఆఫ్ స్టంప్కు దూరంగా వేశాడు. ఆ బంతిని కేన్ మామ స్ట్రైట్గా ఆడి సింగిల్ తీయాలని చూశాడు. కానీ, బంతి కాస్త గాల్లోకి లేచింది. దాంతో బిష్ణోయ్ తన కుడివైపు గాల్లోకి ఎగిరి ఒకే చేతితో అద్భుతమైన రిటర్న్ క్యాచ్ తీసుకున్నాడు. అంతే.. ఒక్కసారిగా గ్రౌండ్ మొత్తం నిశ్శబ్దంగా మారిపోయింది. బిష్ణోయ్ అందుకున్న ఆ స్టన్నింగ్ క్యాచ్తో విలియమ్సన్ కూడా నిర్ఘాంతపోయాడు. ఇప్పుడు ఈ క్యాచ్కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఇది చూసిన క్రికెట్ అభిమానులు ఐపీఎల్ హిస్టరీలో అత్యుత్తమ క్యాచులలో ఇది ఒకటి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. రవి బిష్ణోయ్ అందుకున్న స్టన్నింగ్ క్యాచ్పై మీరు ఓ లుక్కేయండి.

### ఓటమి అనంతరం


## ఢిల్లీ కోచ్ పవర్‌ఫుల్ స్పీచ్



వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్తో నిన్న జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ 29 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ఈ సీజన్లో అయిదు మ్యాచ్లు ఆడిన ఢిల్లీ ఒక్క విజయంతో పాయింట్స్ టేబుల్లో అట్టడుగన నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 234 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఎనిమిది వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. ట్రిస్టన్ స్టబ్స్ (71★; 25 బంతుల్లో, 34, 76) గొప్పగా పోరాడాడు.


అయితే ఓటమి అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ డ్రెస్సింగ్ రూమ్లో పవర్ఫుల్ స్పీచ్ ఇచ్చాడు. జట్టులో స్ఫూర్తి రగిలించేలా పాంటింగ్ మాట్లాడాడు. ఈ సీజన్లో తమకు ఇంకా అవకాశాలు ఉన్నాయని, ముంబైపై గొప్పగా పోరాడమని అన్నాడు. 14 మ్యాచ్లో ఇంకా తొమ్మిది మ్యాచ్లు ఉన్నాయని, ఓటమిని మరిచి తర్వాత మ్యాచ్పై దృష్టిసారించాలని అన్నాడు.

"ఇప్పుడు మనకు ఐపీఎల్ 9 మ్యాచ్ల టోర్నమెంట్ మాత్రమే. ఈ తొమ్మిదింట్లో మనం ఎనిమిది విజయాలు సాధించాలి. సాధ్యమైనంతగా గొప్పగా ప్రయత్నిద్దాం. కలిసికట్టుగా ఉందాం. ముంబై మ్యాచ్లో తల ఎత్తుకొనే ప్రదర్శనే చేశాం. అవును, మనం 29 పరుగులతో ఓడాం. కానీ దాదాపు 210 పరుగులు చేశాం. అది కూడా ఛేదనలో. వాంఖడేలో సగటు స్కోరు 175 అని మ్యాచ్కు ముందే చెప్పాను. కాబట్టి మనం ఎంతో గొప్పగా ప్రయత్నించాం. ఈ సమయంలోనే పుంజుకుని సత్తాచాటాలి. మ్యాచ్ ముగిసింది, ఫలితం తేలింది. ఇక వచ్చే మ్యాచ్పైనే మన ఫోకస్" అని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు.ఢిల్లీ క్యాపిటల్స్ తమ తదుపరి పోరులో లక్నో సూపర్ జెయింట్స్తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 12న లక్నో వేదికగా జరగనుంది. కాగా, ఈ సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్ తమ హోమ్ గ్రౌండ్గా వైజాగ్లో రెండు మ్యాచ్లు ఆడింది. చెన్నై సూపర్ కింగ్స్పై విజయం సాధించింది. కానీ కోల్కతా నైట్ రైడర్స్ చేతిలో దారుణంగా ఓటమిపాలైంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్కు ఆతిథ్యం ఇచ్చిన ఢిల్లీలోని అరుణ్జైట్లీ స్టేడియం.. ఐపీఎల్ కోసం సిద్ధం చేయడానికి సమయం పట్టనుండటంతో ఢిల్లీ క్యాపిటల్స్ వైజాగ్ను తాత్కాలికంగా సొంతమైదానంగా ఎంచుకుంది.



‘ఉగాది’ పేరు చెప్పగానే ముందుగా గుర్తుకు వచ్చేది అది మన తెలుగు పండుగ అని! ఉగాది నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని ప్రారంభించారని నమ్ముతారు. టాలీవుడ్ ఉగాది పండుగ. తెలుగు వారికి నూతన సంవత్సరం ఉగాది నుంచి ప్రారంభం అవుతుంది. ఉగాది అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఉగాది పచ్చడే. ఈ ఉగాది పచ్చడికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. తీపి, కారం, ఉప్పు, పులుపు, చేదు, వగరు.. ఈ ఆరు రుచులతో తయారు చేసే ఈ పచ్చడి వెనుక సంప్రదాయంతో పాటు అంతకుమించి ఆరోగ్య ప్రయోజనాలు కూడా వున్నాయి. ఉగాది అంటేనే ఆనందం, ఆశ, కొత్త ప్రారంభాల పండుగ, వివిధ ఆచారాలు, సంప్రదాయాలతో జరుపుకుంటారు. ఇక ఈ కొత్త ఆశలతో ఎంతో ఆనందంగా మన తెలుగు స్టార్స్ అందరూ కూడా ఈ పండుగను జరుపుకుంటారు. టాలీవుడ్ స్టార్స్‌కు కాస్త సెంటిమెంట్లు ఎక్కువ కాబట్టి దాంతో కొత్త తమ తమ కొత్త చిత్రాలన్నీ కూడా నూతన సంవత్సరం రోజున ప్రారంభించాలని అదే రోజు క్లాప్..పూజాకార్యక్రమాలు... కెమెరాస్విచ్ఛాన్‌లు పెట్టుకుంటారు. ఇకపోతే ప్రస్తుతం మన టాలీవుడ్ హీరోలు... హీరోయిన్లు ఈ పండుగకి ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారో ఓ సారి చూసేద్దాం...






**అక్కినేని నాగార్జున...** శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా ‘కుబేర’ అనే సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో నాగార్జున ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే కుబేర సినిమా ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేశారు. అందులో ధనుష్ ఓ బిచ్చగాడిలా కనిపించాడు. దీంతో ఈ లుక్ వైరల్ గా మారింది. శేఖర్ కమ్ముల సినిమాలు చాలా వరకు లవ్ స్టోరీలు, మంచి రామ్ కామ్ లు ఉంటాయి. కానీ మొదటిసారి తన జానర్ కి భిన్నంగా ఈ సినిమా తీయబోతున్నట్టు తెలుస్తుంది.







**మెగాస్టార్ చిరంజీవి...** మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో ‘విశ్వంభర’ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సోషియో ఫాంటసీగా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తూ మళ్ళీ తెలుగులోకి రీఎంట్రీ ఇస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే భారీ సెట్స్ వేసి షూటింగ్స్ చేస్తున్నారని సమాచారం వచ్చింది. మరో పక్క మ్యూజిక్ వర్క్స్ కూడా జరుగుతున్నాయి. తాజాగా విశ్వంభర షూట్ అప్‌డేట్ వచ్చింది. విశ్వంభర మూవీ షూట్ఏప్రిల్2 నుంచి 19 వరకు హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో జరగనుంది. ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేయబోతున్నారని సమాచారం.



**నందమూరి బాలకృష్ణ.....** దర్శకుడు బాబీతో నందమూరి బాలకృష్ణ తన 109వ సినిమాని చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని పక్కా మాస్ ఎంటర్టైనర్ గా బాబీ డైరెక్ట్ చేస్తున్నారు. ఇప్పటివరకు బాలయ్యని చూపించినంత వైలెంట్ గా ఈ సినిమాలో చూపిస్తానంటూ బాబీ చెప్పకొచ్చారు. ఆ మాటలకు తగట్టలే ఇటీవల రిలీజ్ చేసిన గ్లింప్స్ లో యాక్షన్ తో అదుర్స్ అనిపించారు. దీంతో నందమూరి అభిమానుల్లో ఈ మూవీ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా ఈ మూవీ టైటిల్ ని ఇప్పటివరకు అనౌన్స్ చేయలేదు. ప్రస్తుతం ఎన్‌బికె109 వర్కింగ్ టైటిల్ తో ఈ సినిమా షూటింగ్ ని ముందుకు తీసుకు వెళ్తున్నారు.




# సినిమాల్లో కొందరు.. ఎన్నికల ప్రచారంలో మరికొందరు

## క్రోధి నామ ప్రారంభంలో ఎవరు ఎక్కడంటే..?





**జూనియర్ ఎన్టీఆర్...**ఎన్టీఆర్ దేవర సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. దేవర పార్ట్ 1 అక్టోబర్ 10న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. . ఇక దేవర సినిమాలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్హీరోయిన్ గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్ గా చేస్తున్నారు. శ్రీకాంత్, షైన్ చామ్ టాకో.. పలువురు ముఖ్యపాత్రలు చేస్తున్నారు. దేవర సినిమా సముద్రం ఒడ్డున ఉండే ఊళ్లు, సముద్రపు దొంగల కథాంశంతో ఉండబోతుందని సమాచారం. ఇప్పటికే దేవర షూటింగ్ పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్నాయి. గోవా, గోకర్ణ, రామోజీ ఫిలిం సిటీ.. వంటి ప్లేస్ లలో షూటింగ్ చేశాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.


**రామ్‌చరణ్...**రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దిల్ రాజు నిర్మాణంలో శంకర దర్శకత్వంలో మూడేళ్ల క్రితం అనౌన్స్ చేసిన ఈ సినిమా నుంచి ఒక్క టైటిల్ తప్ప ఎలాంటి అప్డేట్ లేదు. దీంతో చరణ్ అభిమానులు శంకర్ పై, దిల్ రాజు పై కోపంగా ఉన్నారు. ఇప్పటికి ఇంకా ఈ సినిమా షూటింగ్ జరుగుతూనే ఉంది. ఎప్పుడు రిలీజ్ అవుతుందో కూడా గేమ్ ఛేంజర్ యూనిట్ కే క్లారిటీ లేదు. ఈ సినిమా పనుల్లో ఉంటూ కాస్త విరామ సమయం దొరకడంతో చరణ్ ఫ్యామిలీతో కలిసి థాయ్‌లాండ్ వెళ్ళి రిలాక్స్ అయి ఇటీవలె తిరిగి వచ్చారు.

**రవితేజ...**ఫిబ్రవరి 9న మాస్ మహారాజా రవితేజ నటించిన ఈగల్ మూవీ వరల్డ్ వైడ్‌గా విడుదలైంది. సినిమాకు మంచి టాక్‌తో పాటు బాక్సాఫీస్ కలెక్షన్స్ కూడా బాగానే కలెక్ట్ అయ్యాయి. 'మిస్టర్ బచ్చన్' డిఫరెంట్ సినిమా ప్రస్తుతం ఆయన ఆ చిత్ర షూటింగ్ బిజీలో ఉన్నారు.

**విక్టరీ వెంకటేష్...** ప్రస్తుతం ఆయన ఖాళీగానే ఉన్నారు. అనిల్‌రావిపూడితో మరో సినిమా చేయాలనే ప్లాన్‌లో ఉన్నారు. అది సెట్స్ మీదకు వెళ్ళడానికి కాస్త సమయం పడుతుంది. ఆ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

**పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్...** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం వకీల్ సాబ్ సినిమా షూటింగ్ ను పూర్తి చేసి ‘అయ్యప్పనుమ్ కోషియం’ రీమేక్ ను పట్టాలెల్లించే పనిలో ఉన్నాడు. ఈ సినిమాలో మరో హీరోగా రానా నటిస్తున్నాడు. ఈ సినిమా తో పాటు క్రిష్ , హరీష్ శంకర్, సురేందర్ రెడ్డిలతో సినిమాలు కమిట్ అయ్యాయి ఉన్నాడు పవన్. దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్ లో చేస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ ఆగిపోయింది. ఆంధ్రాలో ఎన్నికలు అయ్యాక ఆ సినిమా షూటింగ్ చేద్దామని చెప్పడంతో ఇప్పుడు హరీష్ శంకర్ వేరే సినిమా చేస్తున్నాడు. పవన్ ఇటు సినిమాలు అటు రాజకీయాలు రెండూ బ్యాలెన్సింగ్‌గా మ్యానేజ్ చేసుకుంటూ వస్తున్నారు.





**ప్రభాస్...** ప్రభాస్ చేస్తోన్న ప్రతి సినిమా ఒక అడుగు ముందుకు.. మూడు అడుగులు వెనక్కి అన్నట్టుగా ఏళ్లకు ఏళ్లు సాగుతున్నాయి. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తోన్న 'కల్కి 2898 ఎడి' మూవీ కూడా ముందుగా సంక్రాంతి రిలీజ్ అనుకున్నారు. ఆ తర్వాత మే 9 రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక ప్రభాస్ ఇటు కల్కి సినిమా రిలీజ్ హడావిడిలో ఉంటూనే మరో పక్క దర్శకుడు హనురావిపూడితో మరో సినిమాకి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



# అక్టోబర్‌లో రజినీకాంత్ ‘వేట్టయాన్’

సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో జై భీమ్ ఫేమ్ టీ.జే. జ్ఞానవేల్ దర్శకత్వంలో ‘వేట్టయాన్’ అనే సినిమా రాబోతోంది. ప్యాన్ ఇండియన్ రేంజ్‌లో ఎన్నో ప్రముఖ చిత్రాలను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. వేట్టయాన్ మూవీని ఈ ఏడాది అక్టోబర్‌లో విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ అభిమానుల్ని ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌లో రజినీ స్టైల్, ఆ నవ్వు, ఆ గన్ను పట్టిన విధానం, ఆ హెయిర్ స్టైల్ అన్నీ కూడా అభిమానులను మెప్పించేలా ఉన్నాయి.

# పూనకాలు తెప్పిస్తోన్న ‘పుష్ప 2 టీజర్’



ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం ‘పుష్ప:2 ది రూల్’. ‘పుష్ప ది రైజ్’తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న పుష్ప-2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. ఏప్రిల్ 8, ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్ అందరికీ పూనకాలు తెప్పిస్తోంది. ఈ టీజర్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గంగమ్మ జాతర గెటప్‌లో వీర మాస్ అవతార్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకు ముందు టాలీవుడ్‌లో ఏ హీరో కనిపించని విధంగా ఊర మాస్ అవతార్‌లో కనిపించి.. సినిమాపై అమాంతం అంచనాలను పెంచేశారు. గంగమ్మ జాతరలో వచ్చే సన్నివేశంతో టీజర్ కట్ చేసిన విధానం.. అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.